ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 224 పేజీలు: 10+4 వెల: 6.50

## మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస

## సుప్రీం ఉత్తర్వులను ధిక్కరించిన వైద్యులు

5లో



విజయవాడ- హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపై ఐతవరం వద్ద మున్నేరు వరద దృశ్యం(ఫైల్)

### విజయవాడ- హైదరాబాద్

# 65వ ఎన్‌హెచ్ ఎత్తుపెంపు

### వరదబారిన పడకుండా చర్యలు

### హైదరాబాద్ వైపు స్తంభిస్తున్న రాకపోకలు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ- హైదరాబాద్ 65వ జాతీయ రహదారి ఎత్తు పెంపునకు జాతీయ రహదారుల ప్రాధి కార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయించుకుంది. మున్నేరు వరద వచ్చిన ప్రతిసారీ నందిగామ శివారు అయితవరం వద్ద విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి ముంపుకు గురవుతుంది. 2003లో జాతీయరహదారిని నాలు గులైన్లుగా విస్తరించినప్పుడు డిజైనింగ్‌లోపం కారణంగా అయితవరం వద్ద తరుచు రోడ్డు ముంపునకు గురవుతుందనే విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో వరద ముంపునకు >>2

# చెరువులను మింగితే ఖబడ్దార్


### వాగులు, కాల్వల స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

### అక్రమ కట్టడాలను వదిలిపెట్టం

### గత ప్రభుత్వ తప్పిదాలే విజయవాడకు శాపం

### వరద బాధలు తగ్గాయి, ఇక రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చెరువులు,వాగులు,కాల్వల స్థలాలను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలుంటాయని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.కబ్జాచేసిన భూముల్లో కట్టవాలపై విచారణ చేయిస్తామని,వాటి కూల్చి వేయడానికి వెనుకంజ వేయమని స్పష్టం చేసారు. విజయవాడ నగరానికి తీవ్ర నష్టం కలిగించేందుకు చేసిన కుట్రదారులు తప్పించుకోలేరన్నారు. గత ప్రభుత్వం బుడమేరుపై అనుసరించిన విధానాలతో లక్షలాది మంది ప్రజలు బాధలు పడ్డారన్నారు.గత ప్రభుత్వాదినేత పాపాలు శాపాలుగా మారాయని పునరుద్ఘాటించారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందన్నారు. నేటి సాయంత్రానికి ముగిస్తే,ఇక రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టిపెడతామన్నారు.10రోజుల్లో విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు.సింగ్‌నగర్‌లో వరద వచ్చిన మొదటి రోజు తాను పర్యటించినప్పటికి, ఇప్పటి పరిస్థితుల్లో చాలా పురోగతికి కల్పించిందన్నారు. మొదటి రోజున ప్రజలు చాలా బాధగా ఉండటం తాను చూసానన్నారు.ఇప్పుడు ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న పూర్తి నమ్మకం తాను చూస్తున్నానన్నారు.ప్రజలు సర్వస్వం కొల్పోయారు. వారిని ఆదుకుంటామన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలా గృహాలు దెబ్బ తిన్నాయన్నారు. దగ్గరదగ్గర 1.50లక్షల ఇళ్ళు కొంత మేరకు దెబ్బతిన్నట్లు తెలిపారు.ఇళ్ళలో చెడిపోయిన వస్తువులు రిపేర్ చేసేందుకు అవసరమైన ప్లంబర్, ఎలక్ట్రీషియన్,కార్పెంటర్ తదితరులు కావాలంటే ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్ వినియోగించడం నేర్చుకోవాలన్నారు. అర్బన్ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతామన్నారు. తద్వారా ఇంటి వద్దే అన్ని సేవలు అందుతాయన్నారు.వరదల వల్ల కట్టు బట్టలు తప్ప అన్ని పోగొట్టుకోవడం శోచనీయ మన్నారు.ఆప్కో, ఇతర రత్రా సంస్థల దగ్గర ఎన్ని దుస్తులు ఉంటే అన్ని తెప్పించి ఇస్తామన్నారు.ఇంట్లో ఉండే వారికి తలా ఒక జత దుస్తులు అందజేస్తామన్నారు.ఎప్పుడు లేని విధంగా ఇళ్ళలో ఫైర్ ఇంజిన్లతో బురద తొలిగిస్తున్నామన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. ఎవ్వరు అధైర్యపడవద్దన్నారు. విజయవాడను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు హెలికాప్టర్లు,డ్రోన్లు ద్వారా ఆహారం సరఫరా చేసామని తెలిపారు. సకాలంలో నిత్యావసర వస్తువులు డ్రైఫుడ్ అందించామన్నారు. కూరగాయలు రూ.2,రూ.5, రూ.10కే కిలో ఒక్కంటికి అందిస్తున్నామన్నారు. ప్రజలు కష్టాలో ఉన్నప్పుడు వారికి శక్తిని, భరోసాను ఇస్తామన్నారు.విపత్తు సమయంలో డబ్బులు గురించి కాదు, మానవత్వం గురించి,మనిషి గురించి ఆలోచిస్తామన్నారు. చివరికి ప్రతి వ్యక్తి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు ప్రజల స్పందించాలని కోరారు. ప్రజలు అభిప్రాయం తెలిపితేనే తమకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. తద్వారా నాణ్యమైన సేవలు అందించేందుకు ఐఏఎస్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది రేయింబవళ్ళు సేవలందిస్తున్నారన్నారు. వారం >>2



# కరెంటు వస్తువులకు రిపేర్లు చేయిస్తాం

### వరదలతో కలిగిన నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేస్తుంది..

### సరకుల పంపిణి కూడా త్వరగా పూర్తి

### 10వ రోజు వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదలకు విద్యుత్తు వినియోగ వస్తువులను కొల్పోయిన వారికి వాటిని మరమ్మత్తులను ప్రభుత్వమే రాయితీపై చేయిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.వీటితో పాటు ఇతరంశాల్లోను ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందన్నారు. వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.వరదలతో ప్రజల ఇళ్ళలోని ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేసేందుకు ముందుకు రావాలన్నారు.స్పేర్ పార్ట్స్ రాయితీపై అందించాలన్నారు.ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మీరు స్పందించే సేవలతో కష్టమర్ల >>2



మంగళవారం బుడమేరు ప్రాంతంలో పనులు పరిశీలిస్తున్న చంద్రబాబు



## ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

### బలహీనపడిన వాయుగుండం

**విజయవాడ, సెప్టెంబరు10 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బలహీన పడింది. రాబోయే 12 గంటల్లో మరింత బలహీనపడి అల్పపీడనంగా మారనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా చత్తీస్ గఢ్ వైపు వాయుగుండం ప్రయాణిస్తుంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది. మంగళవారం ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడనున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం,విశాఖపట్టణం, అల్లూరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశంఉందని వాతావరణశాఖ అధికా >>2

## ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించిన వారిని వదలం

### రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబర్10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించిన వారిని వదిలిపెట్టేది లేదని ఏపీ హోంశాఖ,విపత్తుల నియంత్రణశాఖల మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ కేసులో కొందరు నిందితులను అరెస్ట్ చేసామన్నారు. ఒకొక్కక్కటి నిజాలు బయట పడుతున్నాయన్నారు.ఈ ఘటన సూత్రదారులు లేవ్వరైనా వదిలేది లేదన్నారు.ఇంత పెద్దకుట్రకు తెరలేపిన వారిపై దేశద్రోహం నేరం కేసు నమోదు చేయాలన్నారు.ఈ ఘటనలో మాజీ ఎంపీ నందిగం సురేష్,మాజీ సీఎం జగన్ సన్నిహితుడు ఎంఎల్‌సీ తలశిల రఘురామ్‌ల అనుచరుల ప్రత్యక్షప్రమేయం ఉందన్నారు.విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో క్షుద్ర రాజకీయాలు చేయడం దారుణమన్నారు. ప్రజల్లోకి వచ్చి వారికి భరోసా నివ్వాలిగాని.బురద జల్లేందుకు ఆనకట్టను దెబ్బతీయాలను కోవడం దుర్మార్గమన్నారు. వరద ముంపు బాధితులకు ఆహారం,మంచినీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. నగరంలో ఇంకా పలు ప్రాంతాల్లో కొంత వరద నీరు ఉందన్నారు. వాటిని తొలిగించే దిశలో యంత్రాంగం పని చేస్తుందన్నారు.ఉదయం అల్పాహారం, మంచినీరు, పాలపాకెట్లు సరఫరా చేస్తున్నా మన్నారు. విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ నేతలపై తీవ్ర విమర్శలు చేసారు.ముంపు కాలనీల్లో తమ ప్రభుత్వం చేస్తున్న సాయంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విజయవాడ ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులతో మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు.ఆ వాహనాలు వందల ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఇప్పటి వరకు 27వేలకు పైగా ఇళ్ళలో బురదను అధికారులు తొలిగించారు. డ్రోన్లతో ఆహారం సరఫరాపాటు క్లోరినేషన్ చేపట్టామన్నారు.సీఎం చంద్రబాబు పండుగ కుడా జరుపుకోకుండా శ్రమిస్తున్నారు. కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. మంత్రి నిమ్మలరామానాయుడు మూడు రోజుల పాటు బుడమేరు వద్దే కూర్చునున్నారు, నిద్రాహరాలు లేకుండా గండ్లను పూడ్చివేయించారు.వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రం పేటీఎం బ్యాచ్‌ను దింపు విష ప్రచారం చేయిస్తున్నారు. జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోరా ప్యాకట్ కుడా ఇవ్వలేదన్నారు.బెంగళూరులో కూర్చుని >>2



### సర్వీసు రికార్డు ఆధారంగా

## డిఆర్ఎం పోస్టులు

### తదుపరి ఆదేశాలిచ్చే దాకా ఎక్కడి డిఆర్ఎంలు అక్కడే

### రైల్వే బోర్డు చరిత్రాత్మక నిర్ణయం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు తాజాగా మరో నూతన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో రైల్వే వ్యవస్థలో అత్యంత కీలకమైన డిఆర్ఎం పోస్టుల కేటాయింపు ఆయా విభాగాలలో పని చేస్తున్న అధజకారుల వార్షిక పనితీరు అయిన నివేదిక, సర్వీసు రికార్డు, విజిలెన్స్ క్లియరెన్స్‌ల ఆధారంగా డిఆర్ఎంలను నియమించాలని ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ఈ నెల 03న రైల్వే బోర్డు రూపొందించినట్లు సమాచారం. దేశ వ్యాప్తంగా 68 డివిజన్లలోని ఐఆర్ఎస్ఇ, ఐఆర్‌టిఎస్, ఐఆర్ఎస్ఎంఇ విభాగాలకు సంబంధించి ఒక్కొ క్యాడర్‌లో 14 మంది చొప్పున మొత్తం 42 మందికి, ఐఆర్ఎస్ఇఇ-10, ఐఆర్ఎస్ఎస్ఇ-06, ఐఆర్ఏఎస్, ఐఆర్ఎస్ఎస్ క్యాడర్‌లలో ఒక్కొ క్యాడర్‌కు నాలుగేసి చొప్పున, ఐఆర్‌పిఎస్ క్యాడర్‌కు ఇద్దరు చొప్పున మరో 26 మందితో కలిపి వెరసి మొత్తం 68 డిఆర్ఎం పోస్టులను భర్తీ చేయనున్నారు. వీరిలో రైల్వేలో 15 సంవత్సరాల సర్వీసు కలిగి, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ హోదాలో పని చేస్తూ, ప్రతి ఏడాది డిసెంబర్ 31 నాటికి విజిలెన్స్ క్లియరెన్స్‌తోపాటు, అరవై శాతం వార్షిక పనితీరు అంచనా నివేదిక ఆధారంగా ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు కాన్ఫిడెన్షియల్ ప్రతిపాదనలను ప్రతియేటా జనవరి ఒకటి నాటికి రైల్వే బోర్డుకు సమర్పించాల్సి ఉంటుంది. వీటి ఆధారంగా రైల్వే బోర్డు చైర్మన్ /సిఇఒ, రైల్వే మంత్రి సంబంధిత రైల్వే బోర్డు సభ్యులు, కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం అదనపు కార్యదర్శిలతో కూడిన నియామకాల కమిటీ డిఆర్ ఎం పోస్టుకు అర్హులైన అభ్యర్థుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదం నిమిత్తం సిఫార్సు చేసినాంతరం రాష్ట్రపతి ఆమోద ముద్రతో అర్హులైన అభ్యర్థులకు డిఆర్ఎంలుగా నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేస్తోంది. ఈ విధానం ఈ ఏడాది నుంచే అమల్లోకి వచ్చినందున ఈ ప్రక్రియ అమల్లోకి వచ్చిన నాటి నుంచి దాదాపు మరో ఏడాది పెట్టవచ్చునని రైల్వే బోర్డు అధికార వర్గాల అభిప్రాయ పడుతున్నాయి. దీంతో భారతీయ రైల్వేలో ప్రస్తుతం డిఆర్ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్న వారు రైల్వే బోర్డు తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా డివిజన్‌లలోనే డిఆర్ఎంలుగా కొనసాగాల్సి ఉంటుంది.

### గ్రామాలను ముంచెత్తుతున్న

# గోదావరి-శబరి నదులు

### పునరావాస కేంద్రాలకు తరలుతున్న బాధితులు

### జాతీయ రహదారులతో పాటు రోడ్లన్నీ వరదనీటిలోనే

### బాహ్య ప్రపంచంతో ఆ గ్రామాలకు సంబంధాలు కట్

### నాలుగు రాష్ట్రాల మధ్య నిలిచిన రాకపోకలు

**చింతూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం వందల గ్రామాలను ముంచెత్తింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 48 అడుగులు దాటటంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారిచేశారు.ఈ రాత్రికి భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయి 53 అడుగులు దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 45 అడుగులు దాటింది.శబరి నది వరద ఉధృతితో చింతూరు,కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం మండలాలతో పాటు తెలంగాణ నుంచి ఛత్తీస్‌ఘడ్‌ను కలిపే జాతీయ రహదారి యన్. హెచ్.30,ఎపి నుంచి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 >>2



కాలువలను తలపిస్తున్న రహదారులు

## ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

### గణేశ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ హెచ్చరికల గోదావరికి వరద హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు, ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగానికి పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఈ మేరకు ఒక వీడియో సందేశం ఇవ్వడం జరిగింది. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమై పునరావాస కేంద్రాలకు తరలింపు, వరద నీరు చేరే మార్గాలలో హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చెయ్యడం >>2



బుడమేరు కట్ట ఎత్తు పెంపుపనులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

## బుడమేరు గట్టు ఎత్తును పెంచుతున్నాం

### మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ సెప్టెంబరు10, ప్రభాతవార్త ప్రతినిధి:** బుడమేర గండ్లు పూడ్చిన గండ్ల దగ్గర గట్టు ఎత్తును పెంచుతున్నట్లు ఏపీ ఇరిగేషన్ శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. గట్టు నుంచి వెళ్తున్న కొద్దిపాటి సీపేజ్‌ను కుడా నియంత్రించేలా మెటల్,జియోటెక్స్ టైల్ టెక్నాలాజీని వాడుతున్నట్లు తెలిపారు.రెండు గండ్ల మధ్యన నల్లరేగడి మట్టితో గట్టును బలోపేతం చేస్తున్నామన్నారు.భవిష్యత్తులో వరద పెరిగినా పట్టిసీమకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.బుడమేరు గట్టు పెంచే పనులను దగ్గరుండి చేయిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ విజయవాడ వరద ముంపుకు కారణమైన బుడమేరు గట్టుకు పడిన మూడు గండ్ల పూడిక పనులు పూర్తవ్వగా ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గట్టును మరింత పటిష్టం చేస్తున్నామన్నారు.బుడమేరు ఎడుగట్టు ఎక్కడెక్కడ బలహీనంగా >>2



మంగళవారం ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో సీఎం చంద్రబాబు

# కరెంటు వస్తువులకు రిపేర్లు చేయిస్తాం

>> లో మీ బ్రాండ్ స్థిరపడుతుందన్నారు. వారం రోజులు టార్గెట్ పెట్టుకుని పని పూర్తి చేయాలన్నారు. ఇక వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజున సీఎం చంద్రబాబు నాయుడు సంబంధిత విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల ప్రజలకు సహాయక చర్యలు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన అధి కారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్‌కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి భారీవర్షాలు ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులకు కీలక సూచనలు చేశారు సీఎం చంద్రబాబు. వరద ముంపుపై ఎన్యుమరేషన్ రేపు సాయంత్రానికి పూర్తి చేయాలి. ఏ ఒక్కరూ మిస్ అవ్వకుండా ఎమ్యునరేషన్ జాగ్రత్తగా చేయాలన్నారు చంద్రబాబు ఈ రోజు సాయంత్రానికి వీధుల్లో నీళ్లన్నీ క్లియర్ అయిపోయినట్లు. పారిశుధ్యం పనులు నిరంతరం కొనసాగాలన్న ఆయన నిత్యవసర సరుకులు పంపిణీ బాగా జరుగుతోంది. నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ కూడా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సరుకుల పంపిణీ సందర్భంలోగాని బాధితులకు సేవలు అందించేటప్పుడు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఏ ఒక్క బాధితుడు తనకు సాయం అందలేదనే ప్రశ్న రాకూడదన్నారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించగలు గుతాం. మనది తుఫాన్లు అధికంగా ఉండే ప్రాంతం దానికి అనుగుణంగా సమర్థవంతంగా ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలన్నారు. ఇక వర్ష సూచన ఉన్నజిల్లాల అధికారులను ముందుగానే అలెర్ట్‌చేయడం వల్ల ప్రాణనష్టం తప్పిందని సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఆయా జిల్లాల అధికారులు. ఉత్తరాంధ్ర జిల్లాలు, ఈస్ట్, అంబేద్కర్ కోనసీమ, అల్లూరిసీతారామరాజు, కాకినాడ జిల్లాల్లో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయనా ఆయా జిల్లాల కలెక్టర్లు వెల్లడించారు. అయితే జిల్లా కలెక్టర్లు అప్రమత్తత కొనసాగాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లోవర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**బుడమేరు గట్టు ప్రాంతంలో కాలినడకన పర్యటించిన సీఎం చంద్రబాబు**

ఏపీ సీఎం చంద్రబాబు బుడమేరు గట్టు ప్రాంతంలో కాలినడకన పర్యటించారు. గట్టుపై జరుగుతున్న గండ్లు సీపేజ్ నియంత్రణ, కట్ట ఎత్తు పెంపు కార్యక్రమాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బుడమేరు వరదకు శాశ్వత పరిష్కారం చేపడతామన్నారు. బుడమేరు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగానే విజయవాడ ప్రజలకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విజయవాడలో 6.5లక్షల మంది ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. వరద విపత్తుల నుంచి విజయవాడ ప్రజలు, అధికారుల సహకారంతో బయటపడ్డామన్నారు. అధికార యంత్రాంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు తెలిపారు.

# చెరువులు మింగితే ఖబడ్దార్

>> దరికి ధన్యవాదాలు తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో బోట్ల ద్వార ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించే కుట్రకు కొందరు ప్రయత్నించారు. వారికి చట్టం, కాలం గట్టి సమాధానం చెబుతుందన్నారు. ఇటువంటి సమయంలో ఆ కుట్రదారులు తమపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత అయిదేళ్ళలో ఎలాంటి పాలన జరిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. నేరస్తులను నమ్మితే నాశనమే ఎదురవుతుంది. ప్రజలంతా తిరిగి కోలుకోనేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏ ఒక్కరికి అన్యాయం జరుగకూడదని తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. టెక్నాలజీతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాబోయే మన జీవితంలో టెక్నాలజీ వలన మార్పులు వస్తాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ వాడకం ద్వారా తమ పనులన్ని అయ్యే విధంగా శ్రీకారం చూడతామన్నారు. ఇంట్లో ఉంటూనే ప్రపంచంతో మమేకం అవ్వొచ్చునన్నారు. తక్కువ సమయం పనిచేసి ఎక్కువ ఉపాధి సృష్టించుకోవచ్చునన్నారు. కష్టపడి సంపాదించడం ద్వారా రోజు చేసేదే కాని తెలివితేటలతో సంపాదించవచ్చని సూచించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు మంచి సేవలు అందించాలన్నదే మా తపన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# 65వ ఎన్‌హెచ్ ఎత్తుపెంపు

>> తరచు ఐతవరం వద్దనే రోడ్డు భారీ కోతకు గురవుతూ వచ్చేది., ఈ దీనికి శాశ్వత పరిష్కారం ఈ ప్రాంతంలో వంతెన నిర్మించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. అనంతర క్రమంలో రోడ్డు ఎత్తు పెంచి తూములు వేసినా ఫలితం ఉండటం లేదు. దాదాపు ప్రతి ఏటా ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం సమీపంలో మున్నేరు పొంగి ప్రవహించినప్పుడల్లా వరద నీరు 65వ జాతీయ రహదారిపైకి చేరుతుంది. దీంతో విజయవాడ- హైదారాబాద్ మధ్య వాహనాలు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల వరదలకు ఇదే పరిస్థితి. జాతీయరహదారిపై నాలుగు అడుగులపైన రహదారి వరద ప్రవహించింది. త్వరలో హైవేను ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనకు కేంద్రం ప్రతిపాదనలు కోరింది. ఈ ప్రతిపాదనలతో పాటుగా ఐతవరం వద్ద హైవే ఎత్తు పెంచేలా ప్రతిపాదన రూపొందించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిర్ణయించినట్లు కీలక సమాచారం. ఆ దిశలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసారు. ఇదే సందర్భంలో కరకట్టలేక పోవడంతో వరద నీరు పక్కన జాతీయ రహదారిపైకి వస్తుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు గుర్తించారు. గరిష్టంగామూడు నుంచి నాలుగు అడుగులు ఎత్తు వరకు నీరు ప్రవహిస్తుండటంతో, సమస్యాత్మక ప్రాంతాల్లో 5 నుంచి 6 అడుగుల వరకు హైవే ఎత్తు పెంచాలని అధికారులు భావిస్తున్నారు. డీపీఆర్‌ను రూపొందించేటప్పుడు ఐతవరం వద్ద హైవే ఎత్తు పెంచే ప్రతిపాదన చేయనున్నారు.

## ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించిన వారిని వదలం

>> పులిహోర కబుర్లు మాత్రం చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి కొట్టుకొచ్చిన బోట్లపై అనుమానాలు ఉన్నాయి, సోషల్ మీడియాలో జరుగుతున్నట్లు మండపాలకు డబ్బులు వసూలు చేయొద్దన్నారు. ఇప్పటికై విపక్ష విషప్రచారం మానుకోవాలన్నారు. విపక్షనేత జగన్ వరద సహాయక చర్యలపై చేతగాని తనంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.



కూనవరం వద్ద వంతెనను తాకి ప్రవహిస్తున్న వరద

## గ్రామాలను ముంచెత్తుతున్న గోదావరి-శబరి నదులు

>> వరదనీటి మునిగిపోయాయి. దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోవటంతో పాటు జోరున వానకురుస్తుండటంతో ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. ఈ ఏడాదిలోనే దాదాపు నాలుగుసార్లు గోదావరి, శబరి నదులకు వరదలు ముంచెత్తాయి అంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సీలేరునదిపై ఎగువన ఉన్న ప్రాజెక్టులన్ని నిండుకుండలను తలపిస్తున్నాయి. తుఫాను ప్రభావం కాస్త తగ్గటంతో డొంకరాయి డ్యాం గెట్లను మూసి వేశారు. అయినా శబరి నదిలోకి ఛత్తీస్‌ఘడ్- ఒరిస్సా ప్రాంతాల నుంచి వరద తాకిడి పెరిగింది. చింతూరు డివిజన్ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలన్ని నీటము నిగాయి. ఈ రాత్రికి ఏదైనా విపత్తు జరిగితే భారీ ప్రమాదమని భావిస్తున్న అధికారులు పోలీసులను రంగంలోకి దింపి లోతట్టు ప్రాంతాల ప్రజలను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు. 2006లో సెప్టెంబర్ నెలలోనే శబరి నదికి భారీగ వరదలు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లింది. అదే పరిస్థితి ఈ ఏడాది కూడా పునరావృతం అయ్యింది. ఇండ్లు అన్ని నీటము నగటంతో ప్రజలు పిల్లాపాపలతో తట్టబుట్ట సర్దుకోని పునరావాస కేంద్రాలకు తరలిపో తున్నారు. చింతూరు నుంచి ఒక్క రాజమండ్రి ఘాట్ రోడ్డు రహదారి తప్ప మిగత రహదా రులన్ని వరదనీటిలో మునిగిపోయాయి. భద్రా చలం నుంచి కూనవరం-వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి పోచవరం, రాయనపేట వద్ద నీటమునిగిపోయింది. చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే రహదారి మొత్తం మునిగిపోయింది. దాంతో వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అత్యవసర పరిస్థితులు ఎదురైతె పడవలపై ప్రయాణం తప్ప మరో ప్రత్యన్మయం లేదు. అయితే శబరి నది ఉధృతి కారణంగా పడవలపై దాటే పరిస్థితి కూడా లేదు. గోదావరి-శబరి నదుల ఉగ్రరూపంతో వేలాది కుటుంబాలు కంటిమీద కునుకు లేకుండా బిక్కు బిక్కు మంటున్నాయి. ఏక్షణా ఏం జరుగుతుందోనన్న భయంమాత్రం అందరి ముఖాల్లో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది.

# ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

>> రులు తెలిపారు. తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్రను వణికించింది. ఇవాళ కూడా వర్షాలు పడుతుండటంతో అల్లూరి జిల్లాల్లో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలు కారణంగా జిల్లాల్లో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులువంకటు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాల్లోకి రాకపోకలు నిలిచిపోయాయి. ఘాట్ రోడ్ లో వాహనాలరాకపోకల నిషేదం కొనసాగుతోంది. రిజర్వాయర్లకు వరద తాకిడితో రైవాడ మినహా అన్ని జలాశయాల గేట్లను ఎత్తారు. నదులు, వాగులు వరదతో పోటె త్తాయి. దీంతో అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో సుమారు 3500 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది.

# ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

>> జరుగుతోందని తెలిపారు. భద్రాచలం వద్ద 47.50 అడుగులు రెండవ ప్రమాద స్థాయిలో వరద నీరు చేరడంతో దిగువ ప్రాంతానికి గోదావరి జిల్లాలను విడుదల చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ప్రస్తుతం 8.36 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. మంగళవారం సాయంత్రానికి 10లక్షలు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రేపు ఉదయానికి 12 నుంచి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరే అవకాశం ఉన్న దృష్ట్యా రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మత్స్యకారులు ఎవరు గోదావరిలోకి వెళ్లవద్దని, వరద ప్రవాహాన్ని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు ఎవరు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గోదావరి చాలా ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఎవ్వరూ గోదావరిలోకి వెళ్లవద్దని, ముఖ్యంగా పిల్లలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారు అధికారులు సూచనలు పాటించి పునరావాస కేంద్రాలకు తరలిరావాలన్నారు.

**గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి..**

గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో గణేష్ నిమజ్జనం సాధారణ పౌరులను అనుమతించమని, ఆయా ప్రదేశాల్లో ఘాట్ల వద్ద ఉన్న జిల్లా యంత్రాంగంకు విగ్రహాలు అందజెయ్యాలన్నారు. రాజమహేంద్రవరం కొవ్వూరు తాడిపూడి సీతానగరం తదితర ప్రాంతాల్లో గుర్తించిన ఘాట్లో వద్ద విగ్రహాల నిమజ్జనం చేపట్టనున్నట్లు తెలిపారు. గోదావరి వరద ఉధృతి స్థాయిలో ప్రవహిస్తు_న్న దృష్ట్యా జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలన్నారు. మొదటి ప్రమాద హెచ్చరికను అనుసరించి బోట్లను గోదావరిలోకి అనుమతించమని మత్స్యకారులు సహకరించాలన్నారు. దయచేసి చేపల వేటకు కానీ నదిలో పూజలు చేయడానికి చూడటానికి కానీ రావద్దని విజ్ఞప్తి చేయడం జరుగుతోందన్నారు. విపత్తు నిర్వహణ శాఖ, జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలని గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో సందర్శించడంస్నానాలు చేయరాదని కోరుతున్నామన్నారు.

# బుడమేరు గట్టు ఎత్తును పెంచుతున్నాం

>> ఉందో పరిశీలించామన్నారు. ఈలప్రోలు దగ్గర గద్దె కాలువ లాకులకు ఇరువైపులా కోతకు గురైన గట్టును పరిశీలించామన్నారు. కట్టను బలోపేతం చేసేందుకు అధికారులను దేశించినట్లు తెలిపారు. పూడ్చిన రెండు, మూడు గండ్ల గట్టునుంచి వస్తున్న సీపేజ్ నీటిని నియం త్రించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లును పడవలతో ఢీకొట్టించిన వ్యక్తులకు రాజకీయ నేపథ్యం ఉందన్నారు. ఇందులో కుట్ర కోణం ఉందన్నారు. ఇప్పటికే ఈ కేసులో కొందరిని అరెస్ట్ చేసి పోలీసులు విచారిస్తున్నారు. మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్, ఇరిగేషన్ ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావులు మంత్రితో ఉన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 10/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 607353
2nd Prize Rs.7000/- 95675
3rd Prize Rs.3500/-
02464 11103 21105 26900 45254
49173 82502 92821 96542 97387
4th Prize Rs.200/-
0437 3696 4694 5536 5663
5740 5753 8599 8696 9419
5th Prize Rs.100/-
0382 2061 3025 3400 3752
3827 4147 5281 8451 9881
6th Prize Rs.50/-
0093 2084 3183 5532 7139 9127
0109 2373 3224 5581 7156 9164
0292 2517 3341 5614 7196 9219
0326 2530 3498 5704 7277 9271
0499 2579 3661 5810 7334 9290
0642 2587 3774 5862 7538 9375
0656 2731 4123 5894 7750 9384
0796 2746 4144 6082 8008 9572
1004 2758 4526 6099 8032 9657
1200 2806 4531 6117 8065 9704
1308 2902 4594 6307 8390 9765
1371 3065 4641 6525 8486 9793
1453 3093 4784 6635 8632 9797
1649 3114 5084 6683 8764 9811
1796 3121 5097 6819 8909 9837
1897 3133 5249 6869 9032
1923 3181 5325 6987 9056

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 569210
2nd Prize Rs.7000/- 92651
3rd Prize Rs.3500/-
18074 22523 30251 35228 43239
47122 64104 72555 81527 97486
4th Prize Rs.200/-
0608 1403 3079 3198 3600
4431 5374 6839 7577 9052
5th Prize Rs.100/-
0014 1516 1646 4852 5070
6158 6316 7896 9031 9321
6th Prize Rs.50/-
0001 2049 3328 5653 7089 8279
0034 2099 3380 5660 7136 8287
0114 2171 3420 5704 7172 8486
0174 2187 3612 5807 7535 8574
0534 2208 3685 6184 7554 8764
0629 2370 3838 6371 7762 8884
0693 2590 3889 6439 7763 8887
0918 2660 3990 6592 7778 9053
0993 2671 4089 6638 7820 9239
1114 2687 4247 6645 7826 9403
1337 2728 4586 6738 7835 9424
1405 2754 4631 6754 7875 9755
1698 2804 5006 6784 7957 9814
1887 2924 5112 6791 8038 9954
1983 3022 5133 6803 8104 9988
2014 3111 5336 6931 8116
2039 3179 5571 7013 8271

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 693873
2nd Prize Rs.7000/- 09507
3rd Prize Rs.3500/-
21519 29446 33154 54934 67809
75559 78423 91425 99321 99780
4th Prize Rs.200/-
2010 2190 3194 3317 4739
6461 7446 8767 9143 9168
5th Prize Rs.100/-
0310 1635 3188 5052 5751
6972 7058 7125 9229 9795
6th Prize Rs.50/-
0476 1770 3128 5235 7330 8743
0501 1837 3314 5309 7378 8819
0802 1989 3340 5323 7428 8834
0953 2089 3719 5331 7467 9093
0957 2107 3741 5410 7584 9182
1060 2155 3902 5453 7669 9290
1156 2223 3994 5915 7952 9478
1179 2250 4082 6047 7954 9519
1187 2328 4084 6101 7989 9574
1342 2339 4230 6186 8168 9744
1388 2543 4529 6189 8199 9816
1432 2684 4564 6259 8219 9871
1485 2766 4655 6283 8276 9926
1489 2964 4692 6388 8497 9966
1528 2986 4765 6442 8499 9983
1695 3010 4782 7097 8542
1745 3058 5067 7290 8623

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 778843
2nd Prize Rs.7000/- 74059
3rd Prize Rs.3500/-
02715 17509 48540 49317 60936
60956 69702 72495 86475 91666
4th Prize Rs.200/-
1472 2352 2431 2529 3600
4608 5822 6113 6161 9913
5th Prize Rs.100/-
0658 1740 2169 2287 3864
5279 5298 8738 9295 9446
6th Prize Rs.50/-
0063 1169 2788 4377 6220 8318
0071 1190 2847 4561 6287 8362
0209 1196 2880 4602 6655 8370
0217 1252 3143 4663 6690 8381
0323 1452 3145 5006 6931 8396
0435 1569 3170 5024 7043 8627
0638 1793 3324 5104 7145 9298
0693 1895 3467 5129 7152 9328
0789 1930 3544 5259 7153 9365
0862 1986 3560 5314 7159 9403
0889 2219 3726 5500 7185 9498
0921 2339 3804 5504 7294 9543
0926 2372 3977 5661 7568 9562
0971 2386 4050 5697 7688 9674
1003 2459 4124 5923 7815 9912
1108 2631 4180 6156 7978
1126 2706 4189 6206 8082

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 128196
2nd Prize Rs.7000/- 17592
3rd Prize Rs.3500/-
01375 05244 12588 13450 13503
33643 34068 47794 92509 97172
4th Prize Rs.200/-
1359 1970 2044 2572 2978
4850 5404 5446 9395 9733
5th Prize Rs.100/-
0397 2096 3070 3512 4275
4672 5580 5656 8022 8687
6th Prize Rs.50/-
0000 1779 3910 5304 6436 8724
0007 1907 3973 5330 6624 8747
0062 2005 4118 5388 6626 8755
0083 2088 4173 5477 6916 8814
0086 2176 4243 5512 7093 9038
0156 2243 4305 5549 7237 9087
0183 2252 4350 5672 7248 9211
0572 2364 4409 5718 7390 9299
0746 2855 4548 5808 7434 9304
0764 2909 4834 5811 7734 9442
0835 3067 4853 5815 7849 9452
1049 3261 5115 5886 7858 9564
1172 3546 5136 5933 7935 9726
1254 3617 5143 5993 7956 9913
1272 3642 5164 5994 8161 9921
1399 3654 5232 6105 8173
1728 3657 5302 6248 8711

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 861728
2nd Prize Rs.7000/- 47728
3rd Prize Rs.3500/-
15610 24218 32280 44097 44328
45399 72773 79008 81850 99817
4th Prize Rs.200/-
0490 1118 1888 6017 7026
7481 7922 8117 9030 9746
5th Prize Rs.100/-
0912 1074 3618 4071 4670
4897 5269 6586 8925 9383
6th Prize Rs.50/-
0003 1468 2755 4712 7564 9206
0008 1504 2976 4785 7674 9274
0327 1527 3176 5017 7719 9345
0372 1532 3235 5054 7789 9471
0429 1542 3699 5107 7798 9531
0489 1767 3712 5136 7866 9630
0549 1842 3825 5153 8113 9631
0597 1887 3880 5295 8118 9645
0682 1893 3911 5550 8314 9720
0704 2034 4091 5593 8458 9740
0852 2097 4250 5608 8679 9781
0875 2451 4345 5779 8690 9807
0892 2486 4350 6002 8757 9825
0919 2506 4365 6438 8867 9904
1218 2572 4452 6653 8934 9942
1388 2584 4589 7113 9074
1452 2685 4615 7293 9188

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 518921
2nd Prize Rs.7000/- 41457
3rd Prize Rs.3500/-
01351 17375 26904 32899 42713
56851 67991 80560 96509 96932
4th Prize Rs.200/-
0590 0652 0923 3105 4053
4131 4298 6331 6527 8128
5th Prize Rs.100/-
0116 0525 1291 1577 1791
2864 3493 3667 7797 8460
6th Prize Rs.50/-
0136 1606 3496 5793 7263 8479
0359 1620 3589 5909 7329 8509
0401 1767 3725 6084 7394 8526
0439 1783 3811 6216 7577 8612
0678 1808 3818 6238 7688 8641
0741 1886 3828 6507 7715 8829
0760 1954 4025 6689 7814 8984
0786 2076 4047 6705 7842 9125
0827 2220 4146 6783 7910 9197
0948 2366 4519 6911 7926 9411
0972 2471 4696 7153 8121 9420
1091 2675 4735 7169 8138 9602
1111 2769 4824 7179 8158 9765
1134 2884 4888 7180 8198 9772
1368 3059 5123 7222 8223 9840
1419 3193 5436 7225 8247
1485 3204 5747 7257 8284

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 826299
2nd Prize Rs.7000/- 96513
3rd Prize Rs.3500/-
28101 43687 45390 47747 50236
52469 96266 96709 98186 99398
4th Prize Rs.200/-
0498 2685 3219 3635 3780
4206 5093 6638 8365 9362
5th Prize Rs.100/-
0576 1027 3617 3648 4033
4284 5876 6408 8111 9773
6th Prize Rs.50/-
0054 1822 3339 4685 5920 7916
0072 1843 3365 4902 6202 8026
0234 1945 3389 5035 6407 8231
0438 2095 3453 5126 6508 8406
0840 2110 3497 5150 6532 8832
0892 2176 3600 5216 6748 8890
0964 2230 3649 5258 6751 9199
0997 2391 3660 5269 6899 9271
1070 2412 3717 5296 6925 9609
1161 2494 3794 5308 6926 9693
1316 2542 4283 5373 6976 9697
1324 2806 4349 5376 7198 9827
1431 2928 4353 5531 7369 9837
1457 2929 4384 5605 7425 9842
1485 2987 4417 5657 7477 9971
1507 3033 4557 5742 7545
1688 3113 4573 5896 7549

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 778252
2nd Prize Rs.7000/- 81999
3rd Prize Rs.3500/-
20901 22542 27675 36270 36464
42063 45891 51808 60727 83803
4th Prize Rs.200/-
0555 0891 2197 2384 3374
4931 5488 5507 5849 8816
5th Prize Rs.100/-
1316 2855 3620 4068 4149
5366 6930 7139 8547 9218
6th Prize Rs.50/-
0059 1966 3619 4772 6899 8504
0211 2024 3820 4778 6909 8573
0231 2142 3874 4932 7060 8827
0248 2144 3879 4955 7080 8877
0432 2192 4046 5128 7422 8933
0700 2247 4062 5150 7490 8939
0728 2441 4095 5197 7645 9116
0730 2452 4124 5314 7706 9158
0807 2605 4272 5865 7766 9172
0880 2937 4291 5883 7895 9236
0961 3094 4301 5949 7926 9305
1167 3106 4323 6066 7978 9472
1192 3125 4365 6090 7990 9587
1195 3163 4410 6462 8055 9602
1644 3395 4451 6642 8281 9627
1673 3471 4662 6788 8351
1889 3531 4731 6798 8410

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742889
2nd Prize Rs.7000/- 97159
3rd Prize Rs.3500/-
18378 18762 29225 31235 42223
53748 64356 75209 75405 86516
4th Prize Rs.200/-
0189 1603 1979 2258 4285
6727 7177 9329 9385 9890
5th Prize Rs.100/-
1293 2722 5295 5497 6046
6846 7206 8544 8884 9197
6th Prize Rs.50/-
0058 1746 3366 4827 6384 8255
0233 1974 3409 4896 6414 8421
0247 2099 3462 5142 6430 8626
0328 2122 3546 5312 6591 8788
0365 2198 3600 5436 6854 8936
0417 2260 3626 5488 6929 9026
0493 2266 3634 5640 7014 9073
0496 2423 3654 5755 7100 9170
0532 2707 3930 5797 7236 9351
0612 2743 3936 5808 7302 9371
0805 2764 3978 5813 7468 9490
0858 2769 4035 5880 7545 9525
1081 2866 4125 5962 7832 9742
1269 2874 4222 6016 7886 9858
1467 2929 4333 6104 8084 9933
1497 3021 4368 6187 8103
1547 3279 4456 6270 8143

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 952616
2nd Prize Rs.7000/- 74626
3rd Prize Rs.3500/-
17443 28317 28908 39697 41527
52184 63110 74314 85190 96476
4th Prize Rs.200/-
0567 2353 4593 5107 6003
6488 7284 7286 9190 9296
5th Prize Rs.100/-
0924 4647 4710 5186 5243
6755 6908 7016 7226 8819
6th Prize Rs.50/-
0025 2216 3491 4516 6169 8585
0081 2258 3496 4575 6210 8719
0131 2275 3578 4605 7058 8777
0185 2327 3597 4656 7062 8783
0305 2484 3654 4742 7124 8876
0465 2487 3830 4981 7182 8923
0643 2639 3911 5059 7428 8955
0670 2642 3945 5193 7554 8965
0870 2654 3977 5268 7761 9110
0874 2668 4033 5385 7897 9350
1068 2670 4059 5450 8054 9417
1340 2694 4177 5668 8115 9491
1364 2766 4197 5790 8134 9807
1615 2929 4409 5869 8233 9845
1651 2972 4456 6031 8445 9856
1857 3112 4474 6091 8508
1897 3346 4488 6110 8572

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 269908
2nd Prize Rs.7000/- 26403
3rd Prize Rs.3500/-
07405 09433 14464 23166 23305
34394 60772 81141 83387 96500
4th Prize Rs.200/-
0655 1523 4234 4255 4263
4363 5596 6380 7083 9361
5th Prize Rs.100/-
1297 1588 1596 1933 2131
4034 5942 6401 6432 9416
6th Prize Rs.50/-
0104 1998 4613 6076 7679 8771
0270 2287 4632 6097 7706 8850
0342 2373 4635 6143 7797 9145
0507 2402 4643 6209 7895 9414
0540 2857 4660 6299 7927 9446
0553 3081 4741 6364 7958 9451
0607 3168 4766 6425 7969 9515
0620 3597 5126 6452 7990 9575
0673 3866 5237 6475 8081 9617
1093 3949 5294 6538 8230 9716
1187 3951 5559 6630 8243 9752
1532 4003 5663 6679 8246 9873
1538 4059 5702 6697 8255 9878
1666 4139 5785 6823 8260 9885
1767 4261 5838 6973 8368 9914
1819 4281 5954 7105 8536
1825 4292 6063 7530 8749


# అంచనాలకు మించి వరద నష్టం

## 48కి చేరిన మృతులు, 4.90 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు, 4,300 కిలో మీటర్ల రోడ్లకు నష్టం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు వరదలు అపార నష్టాన్ని మిగిల్చాయి. ముఖ్యంగా విజయవాడను అతలాకుతలం చేశాయి. అయితే ఏపీలో అంతకంతకు పెరుగుతోంది వరద నష్టం. ప్రాథమిక అంచనా ప్రకారమే రూ.6882 కోట్ల మేర నష్టం వాటిలినట్టు కేంద్రానికి ఏపీ సర్కార్ ఇప్పటికే నివేదిక పంపింది. మరోవైపు వ్యవసాయం, ఉద్యాన పంటలు సహా రోడ్లు, ఇతర ఆస్తి నష్టాలపై పూర్తిస్థాయి నివేదిక కోసం ఎన్యూమరేషన్ కొనసాగుతోంది. ఇప్పటికే 48 మంది మృతి చెందినట్టు అధికారికంగా ప్రకటించారు. వీరిలో ఇద్దరు గల్లంతయ్యారు. అంతకంతకు వ్యవసాయ, ఆస్తి నష్టం అంచనాలు పెరిగిపోతున్నట్టుఅధికారులు చెబుతున్నారు. ప్రతిఇంటికీక జరిగిన డ్యామేజ్ లెక్కిస్తే భారీగా వరద నష్టం ఉంటుందని అధికారులకు అం చనాలు ఉన్నాయట. రాష్ట్రంలో జరిగిన వరద నష్టం విషయానికి వస్తే 4.90 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలకు, 49 వేల హెకార్టుల్లో ఉద్యాన పంటలకు, 200 ఎకరాల్లో సెరీకల్చర్‌కు నష్టం జరిగిందట. ఏపీలో మొత్తంగా 5921 కిలో మీటర్ల మేర రహ దారులు దెబ్బతిన్నాయి. 4203 కిలో మీటర్ల మేర స్టేట్ హైవేస్ దెబ్బతింటే పంచాయతీల పరిధిలో 1160 కిలో మీటర్లు, పట్టణాల పరిధిలో 558 కిలో మీటర్ల మేర రోడ్డులు డ్యామేజ్ అయ్యాయట ఇక 540 పశువులు మృత్యువాత పడగా కిలో మీటర్ల మేర 11 కేవీ లైన్లు, ఎల్టీ లైన్లు దెబ్బతిన్నాయి. 76 సబ్ స్టేషన్లు ముంపు బారిన పడిపోయాయి. వరదలకు 1283 ఎల్టీ ఎలక్ట్రిక్ పోల్స్, 1668 11 కేవీ ఎలక్ట్రిక్ పోల్స్ దెబ్బతిన్నాయి.

బుడమేరు సహా వివిధ ప్రాంతాల్లో భారీ గండ్లు పడి అపార నష్టాన్ని మిగిల్చాయి. మొత్తంగా 405 చోట్ల కాల్వలకు చెరువులకు గండ్లు పడి నట్టు అధికారులు చెబుతున్నారు. ఇలా అంతా లెక్కిస్తూ పోతుంటే వరద నష్టం భారీగా పెరు గుతుందని అధికారులు. అంచనా వేస్తున్నారు.



చింతూరులో జలదీక్ష చేస్తున్న వరద బాధితులు

## ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలంటూ జలదీక్షకు దిగిన వరద బాధితులు

**చింతూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్లే మాబ్రతుకులు వరదలపాలు అయ్యాయి. ప్రతి ఏటా వరదలు రావటం. మేము నిండామునగటం. అధికారులు వచ్చి తులమో ఫలమో ఇవ్వటం తప్ప తమకు ఒరిగింది ఏమిలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి తమను ఈ ప్రాంతం నుండి పంపించి వేసి ఈ నరకం నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ పీకలలోతు వరద నీటిలో సంతపాకలకు చెందిన కుటుంబాలు ఆడమగ తేడా లేకుండా జలదీక్షకు దిగారు. ముఖ్యమంత్రి రావాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాంతో స్పందించి పివో అపూర్వభరత్ జలదీక్ష జరుగుతున్న ప్రాంతానికి నడుములలోతు వరదనీటిలో వెళ్ళి ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఆర్ అండ్ ఆర్ అందించటానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలిస్తామని, పరిస్థితి యొక్క తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోతామని పివో హామి ఇవ్వటంతో జలదీక్షను విరమించారు. పివో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసు అధికారులు సంతపాకలు, శబరి ఒడ్డు వాసులను బలవంతంగా ఖాళీ చేయించి ట్రాక్టర్ల సహాయంతో వరదనీటిలోనే సామాన్లను వరద భాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. 1986 నుంచి ఐదారు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వరద పోలవరం కాఫర్ డ్యాం వల్ల వర్షకాలం మొత్తం నరకం చూడాల్సి వస్తుందని, మీ బియ్యం, ఉప్పు, పప్పులు మాకొద్దు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజే ముద్దు అన్నట్టు రంపచోడవరం సబ్‌కలెక్టర్ కల్పశ్రీను సంతపాక వాసులు విన్నవించారు. కన్నీటి పెటు్టకుంటూ తాము చూస్తున్న నరకాన్ని ప్రత్యక్షంగా చూడాలని, చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతాన్ని సందర్శించి తమకు ఆర్ అండ్ ఆర్ ఇచ్చి న్యాయం చేయాలని వందలమంది మహిళలు డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 11-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా.11.47
జ్యేష్ఠ రా.9.21
వర్జ్యం : లేదు
దు.ఉ.11.48-12.37
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** వత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధనలాభం.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనివారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంతానంనకు నూతన అవకాశాలు.

**సింహం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహనయోగం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. వస్తు, వస్త్రా సేకరణ.

**తుల :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**ధనుస్సు:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** ఉద్యోగాలలో ఉన్నత హెూదాలు పొందుతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం:** రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహనాలు, గృహాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర: మంత్రి నారా లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ వైకాంగ్రెస్ పార్టీవిష ప్రచారం చేస్తోందని మంత్రి నారాలోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా కుట్రలు బయటపడకుండా ఆ పార్టీనేతలు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. లక్షలాది మంది జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. అధికారం అండతో సైకో జగన్ ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపారు. 5 ఊళ్లను నామరూపాలు లేకుండా చేశారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీకొని కూల్చేయాలని కుట్ర చేశారు. విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాల నామరూపాలు లేకుండా చేసి లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలైంది. దీన్ని ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే అమలు చేసింది. వైకాపా ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేశ్ అని లోకేశ్ పేర్కొన్నారు.

## వివాహిత దారుణ హత్య

### - క్షణికావేశంతో భార్యను గొంతు కోసిన భర్త

**సైదాపురం,(నెల్లూరు) సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహితను కట్టుకున్న భర్తే దారుణంగా గొంతు కోసి హత్య చేసి నేరుగా పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. రాపూరు సీఐ విజయ్‌కృష్ణ వివరాల మేరకు.. మండల పరిధిలోని గంగదేవిపల్లి గ్రామంలోని హరిజనవాడకు చెందిన చింతలపూడి మహేంద్రకు అదే గ్రామానికి చెందిన లావణ్య(30)తో పదేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు వరుణ్(10), జయవర్ధన్(8) వయస్సు ఉన్న ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే ఏడాది నుండి భార్య భర్తల మధ్య తరచుగా కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదాలు జరుగుతున్నాయి. దీంతో పలు మార్లు స్థానిక పెద్దలు, బంధువులు సర్దిచెప్తూ కాపురం చేసుకోమని చెప్తూ వచ్చారు. అయితే సోమవారం రాత్రి వారి మధ్య మళ్లీ వివాదం చోటు చేసుకుంది. దీంతో లావణ్య మంగళవారం తెల్లవారుజామున 1.30 ప్రాంతంలో బట్టలు సర్దుకుని అలిగి ఇంటి నుంచి వెళ్తుండగా భర్త ఆమెను అడ్డుకుని సర్దిచెప్పే క్రమంలో క్షణికావేశంతో అందుబాటులో ఉన్న సూరికత్తి తీసుకుని తలమీద కొట్టి అనంతరం ఆమె గొంతు కోసి హత్య చేసి వెంటనే పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. దీంతో సీఐ విజయ్‌కృష్ణ, ఎస్సై కాంతికుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. మృతి చెందిన లావణ్యను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్‌కృష్ణ తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన యువకుడు అరెస్టు

**ఉలవపాడు,(నెల్లూరు) సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్రంలో బాలికలపై అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయి. ప్రమోన్మాదుల దాడులు ఒక వైపు, అత్యాచారాలు మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వణికిస్తున్నాయి. ఏపీలో మహిళల, బాలికల రక్షణ కరువు అవుతుందని ఏపీ సర్కార్ మహిళల రక్షణపై దృష్టి సారించడం లేదని పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. రోజుకో చోట బాలికలపై అత్యాచారాలు చోటు చేసుకోవడం ప్రజలను ఆందోళనలకు గురి చేస్తోంది. బాలికలు, మహిళలు రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికి బాలికలు, మహిళల రక్షణ ప్రశ్నార్థకంగానే మారుతుంది. తాజాగా నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మన్నేటికోట శంకర్ నగర్ కాలనీలో అభంశుభం తెలియని చిన్నారిపై ఓ కామాంధుడి కన్ను పడింది. 9 ఏళ్ల బాలికపై ఓ మానవమృగం చెడుకు పాల్పడింది. వరుసకు బాబాయి అయ్యే వ్యక్తి సమాజం ఛీ కొట్టే పనికి ఒడిగట్టాడు. తుమ్మల కార్తీక్(22) అనే మానవ మృగం సోమవారం పసి బిడ్డను నమ్మబలికి తిను బండారాలు కొనిస్తానని చెప్పి తర్వాత వాడి విషపు బుద్ధిని బయటపెట్టాడు. గాయానికి గురై బాలిక బిగ్గరగా ఏడవడంతో అక్కడ నుండి కామాంధుడు పరారయ్యాడు. ఆ మానవ మృగం ఈ మధ్య కాలంలోనే వివాహం చేసుకొని హైదరాబాద్‌లో నివాసం ఉంటు న్నాడు. వినాయక చవితి సందర్భంగా ఆ కీచకుడు ఆ గ్రామానికి వచ్చాడు. ఇటువంటి మానవ మృగాలను సమాజంలో తిరగనియ్యకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మైనర్ బాలిక తల్లిదండ్రులు చుట్టు పక్కల వారు ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

### తెలుగు రాష్ట్రాలు సహా రైల్వేలో

## కార్మిక సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిశోర్‌బాబు, జిఆర్ఎస్ రావు, మురళీధర్..

### - పోలింగ్ ఓపెన్ లైన్ సిబ్బందికి డిసెంబర్ 04, 05 తేదీల్లో.. - రన్నింగ్ సిబ్బందికి 06న పోలింగ్.. - కౌంటింగ్, ఫలితాలు డిసెంబర్ 12న

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** :తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వేలో కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల నోటిఫికేషన్‌ను రైల్వే జోనల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కిశోర్‌బాబు, విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా రైల్వేలో మూడోసారి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలునిర్వహించేందుకు రైల్వే బోర్డు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం రైల్ నిలయంలోని తమ కార్యాలయంలో సంబంధిత ఉన్నతాధికారులు జీఆర్ఎస్ రావు, యం.బాలమురళీధర్‌లతో కలిసి ఆయన నోటిఫికేషన్‌ను ఎన్నికల విధి విధానాలు వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లతోపాటు, లాలాగూడ, మెట్టుగూడ, తిరుపతి, రాయనపాడు వర్క్‌షాపులతో, సికింద్రాబాద్‌లోని ఇరిసెట్‌లలో పని చేస్తున్న రైల్వే సిబ్బంది 2013 ఎన్నికల నిబంధనల మేరకు ఓటు వేసేందుకు, పోటీ చేసేందుకు, గుర్తింపు పొందేందుకు అర్హులు. ఈ నెల 23లోగా ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి ఏమైనా ఆక్షేపణలున్నచో అక్టోబర్ 01న తెలపాలని, 18న ఓటర్ల తుది జాబితాను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల దాఖలుకై అక్టోబర్ 25 చివరి తేది, నవంబర్ 11న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 14న నామినేషన్ల ఉపసంహరణ, పోటీలలో ఉన్న సంఘాల వివరాలు ప్రకటన, ఎన్నికల ప్రక్రియలో తదితర కార్యకలాపాలను నవంబర్ 26 వరకు పూర్తి చేసిన పిదప,జోన్ పరిధిలోని ఓపెన్ లైన్‌లో డిసెంబర్ 04, 05 తేదీల్లో రెండు రోజులపాటు పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తారు. అనంతరం డిసెంబర్ 06న రన్నింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా పోలింగ్‌ను నిర్వహిస్తారు. పోలింగ్ జరిగే రోజుల్లో ప్రతి రోజు ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తార. అవసరం/రిటర్నింగ్ సిఫార్సుల మేరకు డిసెంబర్ 10న రీ-పోలింగ్ అనంతరం డిసెంబర్ 12న ఎన్నికల కౌంటింగ్, ఫలితాలను వెల్లడిస్తామని వారు తెలిపారు.

## ఐటీసర్వ్ సదస్సుకు ముఖ్యఅతిథిగా చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికాకు చెందిన ఐటీ కంపెనీల కన్సార్షియం ఐటీసర్వ్ అలయెన్స్ తమ వార్షిక సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించింది. సదస్సుకు ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆహ్వాన పత్రం అందించింది. సినర్జీ పేరుతో నిర్వహించే ఈ సదస్సు అక్టోబరు 29,30 తేదీల్లో లాస్‌వెగాస్‌లోని సీజర్ ప్యాలెస్‌లో జరగనుంది. ఐటీసర్వ్ అలయెన్స్ గవర్నింగ్ బాడీ ఛైర్మన్ అమరేశ్వరరావు వరద , సభ్యుడు వినోద్‌బాబు ఉప్పు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు సురేష్ మానుకొండ సోమవారంచంద్రబాబు, లోకేశ్‌లను కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సదస్సుకు తాను హాజరవుతానని మంత్రి లోకేశ్ ప్రతినిధులకు హామీనిచ్చారు. ఐటీసర్వ్ అలయెన్స వార్షిక సదస్సులో 2500కు పైగా డేటా, సైన్స్, క్లౌడ్ వంటి కొత్త టెక్నాలజీలకు సంబంధించిన అంశాలపై లోతైన చర్చలు జరుగుతాయని సంస్థ ప్రతినిధులు వారికి వివరించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్య మంత్రికి అందజేశారు. ఐటీసర్వ్ అలయెన్స్ సుమారు 2500 చిన్న, మధ్యతరహా ఐటీ స్టాఫింగ్, సర్వీసెస్ కంపెనీలతో ఏర్పాటైన కన్సార్షియం. ఈ కన్సార్షియంలోని కంపెనీల మొత్తం వార్షిక ఆదాయం 1000కోట్ల అమెరికా డాలర్లు. ఈ సంస్థకు అమెరికాలోని 21 రాష్ట్రాల్లో చాప్టర్లు ఉన్నాయి. అమెరికాతోపాటు, భారత్‌లోనూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. భారత్‌లోని ఐటీసర్వ్ అలయెన్స్‌కు అనుబంధంగా ఉన్న కంపెనీలు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు, నోయిడా వంటి నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యని ఐటీసర్వ్ నేషనల్ ప్రెసిడెంట్ జగదీష్ మొసాలి, ప్రతినిధులు రఘు చిట్టిమళ్ల, సురేష్ పొట్లూరి ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు.

## కోర్టులో లొంగిపోయిన మేయర్ భర్త

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** నెల్లూరు నగర పూర్వ కమిషనర్ సంతకాల ఫోర్జరీ కేసులో ముఖ్య నిందితుడైన జయవర్ధన్ మంగళవారం జిల్లా కోర్టులో లొంగిపోయారు. అనంతరం కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. నెల్లూరు నగర మేయర్ పి. స్రవంతి భర్త అయిన జయవర్ధన్ నెల్లూరు కార్పొరేషన్‌లో అచ్చులను సృష్టించిన అధికారుల ఫోర్జరీ సంతకాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతని కోసం పలు ప్రాంతాల్లో పోలీసులు దర్యాప్తు చర్యలు చేపట్టినప్పటికీ, తృటిలో తప్పించుకున్నాడు. ఉన్నత న్యాయస్థానాలు జయవర్ధన్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడంతో చేసేదేమీ లేక అతను జిల్లా కోర్టులో లొంగిపోయాడు.

## చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణ నష్టం చూడాల్సి వచ్చేది

### - విజయవాడ వరదల్లో ఆయన కృషి బాధితుల కళ్లల్లో కనిపిస్తోంది - బాధితులకు నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీ - ఆధైర్యపడవద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడలో వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణ నష్టాన్ని చూడాల్సి వచ్చేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆమె 61వ డివిజన్ బాధ్యతలు తీసుకున్నారు. మంగళశారం ఉదయం నుంచి ఆమె విజయవాడలోని శాంతినగర్‌లో విస్తృతంగా పర్యటించారు. ఐఏఎస్ అధికారి సూర్యతేజ, పలువురు మున్సిపల్ కమిషనర్లు, కార్పోరేటర్ అభ్యర్థి ఉదయశ్రీ, టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీత వెంట వచ్చారు. సాయంత్రం జరిగిన పర్యటనలో మాజీ మంత్రి పీతల సుజాత, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్‌శర్మ, ఆలపాటి రాజా, ఎమ్మెల్యే, శ్రణ్‌కుమార్‌లు కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిభిరాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏ ఇంట చూసినా క న్నీరే కనిపించింది. ర్పతి ఇంటి ముందు నీటితో తడిచిన, బురద మయమైన వస్తువులే కనిపించాయి. ఇంట్లో ఉన్న ఆధార్‌కార్డు మొదలు మొత్తం సర్వం కోల్పోయామని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి సంపాదించుకున్న డబ్బు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులన్నీ నీళ్ల పాలయ్యాయని కన్నీరు పెట్టుకున్నారు. బాధితుల ఆవేదన చూసి పరిటాల సునీత చలించిపోయారు. ఆ తర్వాత ఉదయం నుంచి రాత్రి వరకు పలు కాలనీల్లో పర్యటిస్తూ బాధ జతులకు నిత్యా వసరాలు, కూర గాయలు ఇతర వస్తువుల్ని పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా సునీత మాట్లాడుతూ.. బాధితుల ఆవేదన చూస్తుంటే.. చాలా బాధగా ఉందన్నారు. వారు సర్వం కోల్పోయి, సాయం కోసం చూస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 10 రోజుల నుంచి చంద్రబాబు రేయింబవళ్లు బాధజతులకు అండగా నిలిచారన్నారు. ఎవరు చూసినా వారి కష్టం చెప్పడంతోపాటు చంద్రబాబు సాయం గురించి మాట్లాడుతున్నా రన్నారు. వందేళ్ల క్రితం కూడా చూడని వరదలు వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో వ్యవహరించకపోయి ఉంటే ఇంకా ఎక్కువ ప్రాణ నష్టం జిగేదన్నారు. ప్రస్తుతం బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. బాధితులు ఎక్కువగా వాహనాలు, టివిలు, ఫ్రిడ్జిలు వంటి వాటిని నష్టపోయారన్నారు. వాటిని రిపేరి చేయించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మరోవైపు కాలనీల్లోనూ, ఇళ్లల్లో బురద చేరిపోయిందని, వాటిని ఫైర్ ఇంజన్ల ద్వారా శుభ్రం చేస్తున్నామని, ఇది ఇవాళ రేపు కొనసాగుతుందన్నారు. రెండు మూడు రోజుల్లో సాధారణ పరిస్థితి వస్తుందని, అప్పుడు నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేస్తామన్నారు. ఎక్కువగా ఇళ్లు, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, ఇతర ఆస్తుల డాక్యుమెంట్లు కోల్పోయారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని సునీత అన్నారు. బాధితులు పూర్తి స్థాయిలో కోలుకొని, పునఃస్థితికి వచ్చే వరకు మేము అండగా ఉంటామని సునీత అన్నారు.



బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## సాధనలో చెమటోడ్చిన ఆటగాళ్లు

### - 12 నుంచి రెండు మైదానాల్లో టోర్నమెంట్ - ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ కోసం ఇండియా ఏ,బి,సి,డి టీమ్ సభ్యులు జోరుగా సాధన కొనసాగించారు.మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఇండియా ఏ జట్టుకు చెందిన మయా ంక్ అగర్వాల్,రియాన్ వ రాగ్, ఎన్.కె.రషీద్, తిలక్ వర్మ,శివందేబేతో పాటు మిగతా సభ్యులు ఇండియా బి జట్టుకు చెందిన అభిమన్యూ ఈశ్వరన్,రింకూ సింగ్,నవతీప్ సైనీ,వాషింట్టన్ సుందర్,ముఖేష్ తదితరులతో పాటుఇండియా సి,డి జట్టుకు చెందిన ఈటగాళ్ళు ప్రాక్టీస్ చేశారు.మైదానంలో కసరత్తు చేసిన తరువాత నెట్స్‌లో బ్యాటింగ్,బౌలింగ్ చేశారు.రెండో రౌండ్ పోటీలు ఈ నెల 12 నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తారు.టీమ్ ఏ,టీమ్ డి జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో బీ గ్రౌండ్‌లో,అదేవిధంగా టీమ్ బి,టీమ్ సీ జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజీలో బీ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.తరువాత మూడో రౌండ్ పోటీలు ఈ నెల 19వ తేది నుంచి 22వ తేతి వరకు కొనసాగుతున్నాయి.రెండో రౌండ్ పోటీలు రెండు మైదానాల్లో నిర్వహించనున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సిబ్బంది తెలయజేశారు.మంగళవారం ఆయన స్టేడియాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ప్రేక్షకులకు ఎలాంటి ఆబ్బందులు రాకుండా చూడాలని అందురు అవసరమైన సహకారం అందించాలని ఆయన పోలీసులకు సూచించారు.మ్యాచ్ ప్రశాంతంగా న్విహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.బీసీసీఐ మేనేజర్ అమిత్‌సిద్ధేశ్వర్,ఏసిఏ మహిళ క్రికెట్ వింగ్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి,ఏసీఏ లాజిస్టిక్ మేనేజర్ గౌరీ శంకర్,ఆడ్మిన్ మేనేజర్ ఆదిత్య వర్మ,రాహుల్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.



## బెంగళూరు, చిక్కబల్లాపూర్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు, చిక్బల్లాపూర్ నందు ఆది యోగి ఇషా ఫౌండేషన్‌ను నంది హిల్స్ లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఆధ్యాత్మిక, ప్రకృతి సౌందర్యాలను ఆరాధించే పర్యాట కులను బెంగళూరులోని చిక్బల్లాపూర్ ఆది యోగి ఇషా ఫౌండేషన్, నంది హిల్స్ లోని పర్యాటక ప్రాంతాలు ఎంతగానో ఆకట్టు కుంటాయి. పర్యాటకులకు ఎంతో భక్తి శ్రద్ధ లతో చిక్కబళ్లాపూర్ జిల్లాలో, ఇషా ఫౌండేషన్ వారి ఈశా యోగా సెంటర్ ఆశ్రమంలో ఆదియోగి శివుని విగ్రహం, ఆశ్రమం జీవన కళ, సాంస్కృతిక సంప్రదాయాలను, ఆధ్యాత్మికతను ప్రోత్స హించడానికి నిలువుటద్ద ంగా నిలుస్తోందని, ఈ పవిత్ర ప్రదేశానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు మహా శివ విగ్రహాన్ని చూసేందుకు మరియు పూజించడానికి సందర్శిస్తారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు నగరానికి చేరువలో ఉన్న చిక్కబళ్ళాపూర్ జిల్లాలో నంది కొండలు ఒక అందమైన పర్వత ప్రాంతం. ఈ కొండలపై నుండి సూర్యోదయాన్ని తిలకించే పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని

# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవ స్థానంకు అనుబంధంగా తిరుచానూరు లోని పద్మావతిఅమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడు రోజులు జరగనున్న అమ్మవారి పవిత్రో త్సవాలు పురస్కరించుకుని మంగళ వారం ఉదయం ఆలయంలో శుద్ధి చేపట్టారు. వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 7గంటల నుండి 9.30గంటల వరకు ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధిచేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణంతో సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కల్యాణతోత్సవం, ఊంజల్‌సేవ రద్దయ్యింది. ఈ కార్యక్రమంలో పద్మావతిఅమ్మవారి ఆలయ ఎఇఒ రమేశ్, సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకుడు బాబుస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేశ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అనంతరం హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలను ఆలయానికి విరాళంగా అందించారు. ప్రతి ఏటా భక్తుడైన దాత ఈ విరాళం అందించడం ఆనవాయితీ. కాగా 16వతేదీ నుండి మొదలయ్యే పవిత్రోత్సవాల్లో తొలిరోజు పవిత్ర ప్రతిష్ట, 17న పవిత్ర సమర్పణ, చివరిరోజు 18న మహాపూర్ణాహుతి చేపడతారు.



## 'హెల్మెట్ ధరించి' కొండెక్కుదాం

### - ఘాట్‌లో ప్రమాదరహిత డ్రైవింగ్ కోసం ప్రమాణం



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుపతినుండి తిరుమలకు వచ్చే ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు తప్పని సరిగా "హెల్మెట్"ధరించి రావాలని తిరుమల పోలీసులు హితవు చేశారు. అంతేగాక ఘాట్‌లో హెల్మెట్ దరించి వాహనాలు నడుపుతామని తిరుమల పోలీసులు వాహనదారులతో ప్రమాణం చేయించారు. తరచూ తిరుమల రెండో, మొదటి ఘాట్‌లో ప్రమాదాలు జరుగుతుండటం, ద్విచక్రవాహనదారులు గాయాలకు గురవడం జరుగుతోంది.


అంతేగాక ఘాట్‌లో అధికవేగంగా ప్రయాణిస్తూ రైలింగ్‌లను, పిట్టగోడలను ఢీ కొంటున్నారు. ఈ ప్రమాదాలపై జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ ఆదేశాలతో ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ మంగళవారం ఉదయం తిరుమల రెండోఘాట్‌లో హరిణి శిబిరం వద్ద ఆకస్మిక తనిఖీలు చేశారు. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ద్విచక్రవాహనదారులు అలిపిరి టోల్‌గేట్‌లో తనిఖీ సమయంలో మాత్రమే హెల్మెట్ దరించి ఆ తరువాత వాహనాలకు తగిలిస్తున్నారు. దీనివల్ల అదుపుతప్పి ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైతే క్షతగాత్రులవు తూన్నారు. దీన్ని నియంత్రించడానికి ఘాట్‌లో మద్యమధ్యన ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి హెల్మెట్ ధారణ అవసరాన్ని తెలియజేశారు.

## అక్టోబర్ 4 నుండి తిరుమలలో శ్రీనివాస వేదవిద్వత్ సదస్సు

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎస్వీ ఉన్నతవేదఅధ్యయన సంస్థ ఆధ్వర్యంలో అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు తిరుమలలో శ్రీనివాస వేదవిద్వత్‌సదస్సు నిర్వహించనున్నారు. నాదనీరాజనం వేదికపై 4వతేదీ నుండి ప్రతిరోజూ ఉదయం 5గంటల నుండి 6.30గంటల వరకు చతుర్వేద పారాయణం, దేశంలోని ప్రముఖ పీఠాధి పతులు, మఠాదిపతులు, వేదపండితులతో వేదవిజ్ఞానంపై సదస్సు నిర్వహిస్తారు. ఇందులో వేదాలలోని ఆదునిక విజ్ఞానం, వేదాల్లోని సనాతన ధర్మం,వేదాల్లోని పురుషార్థాలు, సమాజానికి అవసరమైన వేదభాష్యం, వేదాలలో భగవత్ తత్వం, - వేదాంగాలు, వేదం-ఉపనిషత్తుల సందేశం తదితర అంశాలపై ఉపన్యసించనున్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి, ఏర్పాట్లపై టిటిడి ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒవెంకయ్యచౌదరి అధికారులకు ఆదేశాలివ్వనున్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలి - శ్రీవారి సేవలో ఆధ్యాత్మిక గురువు రవిశంకర్

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవనం సాగించాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ తెలిపారు. మంగళవారం వేకువజామున తిరుమలకు చేరుకున్న ఆయన శ్రీవారి తోమాలసేవలో పాల్గొన్నారు. ఆలయం వద్ద టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. తోమాలసేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ మాఢవీధుల్లో కాలినడకన నడిచారు.



## 18న తిరుమలలో గరుడసేవ

**తిరుమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోశ్రీనివాసుడికి అత్యంత కమనీయమైన, ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ 18వతేదీ బుధవారం జరగనుంది. పౌర్ణమి సందర్భంగా ఆరోజు రాత్రి 7గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ జరుగుతుంది. పౌర్ణమిన గరుడసేవ నిర్వహిస్తున్నారు.

## తిరుమలలో కేంద్రమంత్రి సురేష్‌గోపి

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం కేంద్ర పెట్రోలియం పర్యాటకశాఖల మంత్రి సురేష్‌గోపి మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. నేటి ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు. పద్మావతి విశ్రాంతి గృహాల ప్రాంతంలో మంత్రికి టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, ఓఎస్‌డి సత్రానాయక్, ఎఇఒ శ్రీహరి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.



## సిఎం చంద్రబాబు అనుభవంతోనే వరదబాధితులకు సత్వర సాయం :ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేదస్సు, పరిపాలన అనుభవంతోనే విజయవాడ వరద బాధితులను అన్ని విధాలా ఆదుకోగలిగారని టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఎంతోమంది నిరాశ్రయులకు, బాధితులకు నిత్యావసరాలు అందించడం ఆయన శ్రమకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని యంత్రాంగం పూర్తిగా విజయవాడలోనే ఉండి సేవలు చేయడం అభినందనీయమన్నారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి తీర్థప్రసాదాలు అందజేశారు.

పువ్వు ఎంత అందంగా ఉన్నా పరిమళం లేకపోతే అది వ్యర్థమే. అలాగే క్రియాశూన్యమైన మాటలు వినడానికి ఎంత సొంపుగా ఉన్నా నిష్ప్రయోజనమే.

-మెకాలే

# అన్నదాతలు అతలాకుతలం

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితి నుంచి బయటపడలేకపోతున్నాడు. అల్పపీడనాలు, వాయుగుండాలు, తుఫాన్‌ల రూపంలో వస్తున్న ముప్పు నుంచి బయటపడలేక వరదల తాకిడికి దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కొన్నిసార్లు ప్రకృతి కరుణించడంతో పెనుముప్పులు తప్పిపోతున్నాయి. ప్రకృతి ఏ మాత్రం కన్నెర్ర చేసినా తట్టుకోలేక విలవిల్లాడుతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల విలువైన పంటలు, ఆస్తులతో పాటు అనేక మంది ప్రాణాలు నీటిలో కలిసిపోతున్నాయి. చివరకు బలహీనపడిన తర్వాత కూడా ఈ తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న జోరు వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో ప్రజల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇటు తెలంగాణలోనూ మున్నేరు, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ బుడమేరు పొంగిపొర్లి జనజీవనం మీద పడడంతో ఇప్పటికీ వారు కోలుకోలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో యాభై మంది మరణించినట్లు అనధికార వార్తలు చెబుతున్నాయి. మరెందరో గల్లంతయ్యారు. అనేక ప్రాంతాల్లో చెరువులకు గండ్లు పడ్డాయి. రోడ్లు తటాకాలను తలపిస్తున్నాయి. ఈ అల్పపీడనాలు, కుంభవృష్టిల వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినా ముఖ్యంగా కోలుకోలేని దెబ్బ తగిలేది వ్యవసాయరంగంపైనే. అయితే ఈ రంగంపై పడిన ప్రకృతి విలయ ప్రభావం పరోక్షంగా భారమంతా ప్రజలు మోయకతప్పదు. తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో రైతాంగం అతలాకు తలం అవుతున్నది. ఇప్పటికే కోట్లాది రూపాయల విలువైన వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి లాంటి పంటలు నీటిపాలు కావడంతో రైతుల పరిస్థితి వేదనా భరితంగా ఉన్నది. ఇప్పటికే అన్నదాతలు ఈ వర్షాలకే తట్టుకోలేక అల్లాడుతుంటే మరో రెండు, మూడు రోజులు వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడం వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మరోకపక్క ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో శ్రీరాంసాగర్, శ్రీశైలం నాగార్జున సాగర్ లాంటి భారీ ప్రాజెక్టులతోపాటు మొన్న నిర్మించిన కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు, చిన్న నీటివనరులన్నీ నిండుకుండను తలపిస్తున్నాయి. ఇప్పుడు మళ్లీ భారీ వర్షాలు, తుఫాన్‌లు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన ఇంజినీర్లలో కూడా వ్యక్తమవుతుంది. ఇలాగే కొనసాగితే భారీ నష్టం చవిచూడాల్సి వస్తుందని అంచనాలకు అందకపోవచ్చునని చెబుతున్నారు. తుఫాన్‌ల గూర్చి అధ్యయనం దాదాపు ఆరు, ఏడు దశాబ్దాల క్రితం ప్రారంభమైనా, రాకడా పోకడ గురించి కొంత సమాచా రం అందించగలుగుతున్నా నివారించే చర్యలు తీసుకునే సాంకేతిక పరిజ్ఞానం ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొన లేదు. ఫలితంగా తుఫాన్‌ల గూర్చి అంతో, ఇంతో ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజా జీవనంపై పడకుండా దిశను మార్చేశక్తి ఇంకా శాస్త్రవేత్తలకు అందుబాటులోకి రాలేదు. 1961 నుంచి కృత్రిమగ్రహాలు (శాటిలైట్స్) అందుబాటులోకి వచ్చిన తర్వాత వాతావర ణాన్ని అవగాహన చేసుకొని రాకపోకడల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ శాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో సరాసరి నాలుగు తుఫాన్‌లు వస్తున్నాయి. ఈ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులు సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు. ఎందుకోఏమోకానీ ఆంధ్రప్రదేశ్‌లోనే తీవ్ర పెనుతుఫాన్‌లు అత్యధికంగా తీరాన్ని దాటుతున్నాయి. ఈ తుఫాన్ కాలపరిమితి సాధారణంగా ఐదారు రోజులు మించి ఉండదు. కానీ గత అనుభవాలను పరిశీలిస్తే కొన్ని తుఫాన్‌లు శాస్త్రవేత్తల అంచనాలకు అందని విధంగా ముప్పైఒక రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైఫూన్ ముప్పైఒక్క రోజులు ఉండగా, అంతకు ముందు 1971లో వచ్చిన హరికేన్ జింజర్ తుఫాన్ ఇరవైఎనిమిది రోజులు ఉంది. ఇంకాఈ తుఫాన్‌లు చేస్తున్న గాలులను పరిశీలిస్తే ఎంతటి బీభత్సం సృష్టిస్తాయో తెలుస్తుంది. కొన్నిసార్లు పెను తుఫాన్‌లుగా మారి ధనధాన్యాలతో తులతూగే పల్లె సీమలను మరభూములుగా మార్చుతు న్నాయి. 1977 నవంబర్ 19న సంభవించిన తుఫాన్ ధాన్యాగారమైన దివిసీమను దిక్కులేని శవాల సీమగా మార్చేసింది. ఆనాడు ఆ తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వేలాది మంది ప్రాణాలు నీటిలో కలిసిపోయాయి. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి మరిచి పోలేకపోతున్నారు. రికార్డుస్థాయిలో గంటకు 220 కిలో మీటర్లకు పైగా గాలులు వీచాయి. ఆదిలో తుఫాన్‌లకు పేర్లు ఉండేవి కావు. గుర్తించేందుకు పేర్లు పెడుతున్నారు. ఈ తుఫాన్‌లకు సంబంధించి సమగ్ర వివరాలు సేకరించి సాంకేతిక పరిజ్ఞానం మనకు ఇంకా పూర్తిగా అందుబాటులోకి రాలేదని చెప్పొచ్చు. వ్యవసాయం లాభసాటిగా ఉంటే ఒక యేడాది తుఫాన్ ద్వారా నష్టం వచ్చినా అన్నదాతలు తట్టుకోగలరు. కానీ వ్యవసాయ రంగం రానురాను నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. అందుకే ఇప్పటికైనా కేంద్ర పాలకులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి గిట్టుబాటు ధర ఇప్పించి రైతులను ఈ సంక్షోభాల నుంచి గట్టెక్కించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

# జాట్ ల్యాండ్‌లో విజేత ఎవరు?

**జాట్ సామాజిక వర్గం కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపే అవకాశాలే స్పష్టంగా కనబడుతున్నాయి. పది సంవత్సరాల తర్వాత ఎన్నికలు జరుగుతున్న మరొక రాష్ట్రం కాశ్మీర్‌లో కూడా ఎన్నికలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్‌లో ఎన్నికలు జరగడం బిజెపికి ఎంతవరకు కలిసి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే జార్ఖండ్, మహారాష్ట్ర, బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై కూడా పడుతుంది. కాబట్టి హర్యానా, కాశ్మీర్ శాసనసభ ఎన్నికలలో గెలుపు కోసం బిజెపి, ఇండియా కూటములు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి.**



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలలో అనూహ్య ఫలితాలు వెలువడిన తర్వాత జరగబోతున్నహర్యానా, కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు బిజెపికి, ఇండియా కూటమికి ప్రతిష్టాత్మకంగా మారినాయి. ఈ రెండు రాష్ట్రాలలో గెలుపు కోసం రాజకీయ పార్టీలు వ్యూహాలను రూపొందించుకుంటున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపిని నిరాశపరిస్తే ఇండియా కూటమి బలమైన ప్రతిపక్షంగా ఎదగడానికి దోహదం చేశాయనే చెప్పాలి. మారిన రాజకీయ పరిస్థితులలో జరుగుతున్న హర్యానా, కాశ్మీర్ శాసనసభ ఎన్నికలలో గెలుపుద్వారా బిజెపిపై పైచేయి సాధించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంటే, లోక్‌సభ ఎన్నికలలో ఎదురైనా నిరాశాజనక ఫలితాల నుండి బయటపడి పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న హర్యానాని నిలబెట్టుకోవడంతోపాటు పది సంవత్సరాల తరువాత, 370 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత జరుగుతున్న కాశ్మీర్ ఎన్నికలలో జయకేతనం ఎగరవేసి తన సత్తా చాటాలని బిజెపి భావిస్తుంది. చిన్న రాష్ట్రమైనా ఉత్తరాది రాజకీయాలలో బలమైన రాజకీయ వారసత్వం గల హర్యానాలో గెలుపు కోసం అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు నువ్వా నేనా అనే స్థాయిలో తలపడుతున్నాయి. గత నాలుగు శాసనసభ ఎన్నికలలో రెండు పర్యాయాలు గెలిచినకాంగ్రెస్ పార్టీ మరొక రెండు పర్యాయలు గెలిచిన బిజెపి పార్టీలు ఈ శాసనసభ ఎన్నికలలో గెలిచి పైచేయి సాధించాలనిసర్వశక్తులు వడ్డబోతున్నాయి. 90అసెంబ్లీ స్థానాలు కలహర్యానా అసెంబ్లీకి లోక్‌సభ స్థానాలలో గెలిచి సమ ఉజ్జీలుగా నిలబడిన నేపథ్యంలో శాసనసభ ఎన్నికలలో గెలుపు ఎవరిని వరిస్తుందో అనే అంశంపై రాజకీయవర్గాలలో ఆసక్తి నెలకొన్నది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఆప్ కూటమి 47.6 శాతం ఓట్లను సాధించి 46 శాసనసభ స్థానాలలో ఆధిక్యతను సాధిస్తే బిజెపి మాత్రం 46.1 శాతం ఓట్లతో 44 శాసనసభ స్థానాలలో మాత్రమే ఆధిక్యత సాధించింది. కానీ గత శాసనసభ ఎన్నికల నుండి లోక్‌సభ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌పార్టీ తన ఓట్ల శాతాన్ని 18.7శాతం పెంచుకుంటే బిజెపి మాత్రం 11.9 శాతం ఓట్లను కోల్పోవడంతో హర్యానా శాసనసభ ఎన్నికలలో రెండుపార్టీల మధ్య బలమైన పోటీనెలకొన్నది. 2014శాసనసభ ఎన్నికలలో 33.2 శాతం ఓట్లతో 47శాసనసభ స్థానాలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి 2019 శాసనసభ ఎన్నికల నాటికి తన ఓట్ల శాతాన్ని 36.4 శాతానికి పెంచుకున్నా 540 శాసనసభ స్థానాలలో మాత్రమే విజయం సాధించి ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన 46శాసనసభ స్థానాలను సాధించలేకపోవడం వలన పది శాసనసభ స్థానాలు గెలిచిన దుష్యంత్ చౌతాలా సారథ్యంలోని జన నాయక్ జనతా పార్టీతో పొత్తు పెట్టుకుని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గతదశాబ్ద కాలంగా హర్యానాలో బిజెపికి ఓట్ల శాతం పెరుగుతున్నా శాసనసభ స్థానాలనూ, లోక్‌సభ స్థానాలనూ సాధించడంలో బిజెపి బలహీన పడిందనే చెప్పాలి. మరొకవైపు కాంగ్రెస్ పార్టీ భూపేందర్‌సింగ్ హుడా నేతృత్వంలో 2005,2009 లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారం చేపట్టినా 2014,2019 శాసనసభ ఎన్నికలలో ఓటమి చెందిందికానీ 2019 శాసన సభ ఎన్నికలలోనూ 2024 లోక్‌సభ ఎన్నికలలోనూ తన ఓటు బ్యాంకుని పెంచుకోవటమే కాదు శాసనసభలోనూ లోక్‌సభలోనూ కాంగ్రెస్‌పార్టీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకొని బిజెపికి బలమైన ప్రత్యర్థిగా హర్యానాలో నిలబడిందనే చెప్పాలి. హర్యానా రాజకీయాలలో బిజెపి కాంగ్రెస్ పార్టీలే కాదు మాజీ ఉప ప్రధాని జనతా దళ్ నాయకుడు చౌదరి దేవిలాల్ పరివారానికి చెందిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ, జన నాయక్ జనతాపార్టీలు కూడా ప్రభావాన్నిచూపించేవే. 2019 శాసనసభ ఎన్నికలలో ఏపార్టీకి మెజార్టీ రాని నేపథ్యంలో 10శాసనసభ స్థానాలు గెలిచిన జెజెపి సహకారంతోటే బిజెపి హర్యానాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.



మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాల నేతృత్వంలోని ఐఎన్‌ఎల్డీ అవినీతి ఆరోపణలతో, చీలికలతో తన ప్రభావాన్ని కోల్పోయింది అనే చెప్పాలి. జాట్‌ల బలమైన మద్దతు ఉన్న ఐఎన్‌ఎల్‌డి జేజేపీలు గత లోక్‌సభ ఎన్నికలలో జాట్‌ల మద్దతు కోల్పోవడం వలన ఒక్క లోక్‌సభ స్థానంలో కూడా విజయం సాధించలేకపోయింది. అయితే ఐఎన్‌ఎల్‌డి, బిఎస్‌పితో పొత్తుపెట్టుకుని జేజేపి అజాద్ సమాజ్‌పార్టీ (కాన్షిరాం) తో పొత్తు పెట్టుకుని హర్యానా శాసనసభ ఎన్నికలలో పోటీ చేస్తున్నాయి. కాబట్టి ఈ పార్టీలు చీల్చేఓట్లు కాంగ్రెస్, బిజెపి విజయ అవకాశాలపై ప్రభావం చూపిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. హర్యానాలో అధికార బిజెపి బలంగా కనిపిస్తున్నా రైతు ఉద్యమాలు, అగ్నివీర్, జాతీయ రెజ్లింగ్ అసోసియేషన్ మాజీఅధ్యక్షులు బ్రిజ్‌భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల ఆందోళన(ఒలంపిక్ పథకం విజేతలు వినేష్ ఫొగట్ బజరంగ్ పునీయాలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు)తోపాటు 26 శాతం ఉన్న బలమైన జాట్ సామాజిక వర్గం బిజెపికి దూరం కావడంతో బిజెపి విజయ అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపట్టే అవకాశం లేకపోలేదు. నష్టనివారణ చర్యలలో భాగంగా బిజెపి 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మనోహర్ లాల్ కట్టర్‌నీ తప్పించి అతని స్థానంలో 35శాతం ఉన్న ఓబిసి సామాజిక వర్గానికి చెందిన నాయబ్ సింగ్ షైనీని లోక్‌సభ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రిగా అవకాశంకల్పించినా లోక్‌సభఎన్నికలలో బిజెపి ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండటంతో ప్రభుత్వ ప్రజావ్యతిరేకత కూడా బిజెపిపై స్పష్టంగాకనిపిస్తుంది. మధ్యప్రదేశ్‌లో విజయం సాధించడానికి దోహదపడిన లాడ్లీబెహన్ లాంటి పథకాలు హర్యానాలో కూడా ఆదుకుంటాయనిబిజెపి భావిస్తుంది. మరొకవైపు హర్యానా శాసనసభ ఎన్నికలలో విజయంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి ధీమాని వ్యక్తం చేస్తుంది. లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఐదు లోక్‌సభ స్థానాలలో విజయం సాధించడంతో ఆ పార్టీకి కలిసి వచ్చే అంశాలు ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అంబాల సిర్సాలాంటి ఎస్సీ రిజర్వుడ్ లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీనే గెలుచుకుందనే విషయాన్ని గమనించాలి. కాంగ్రెస్ పార్టీకి గెలుపు అవకాశాలు కనిపిస్తున్నా కాంగ్రెస్‌పార్టీలోని మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, మాజీ కేంద్ర మంత్రి కుమారి షెల్జా, రణదీప్ సింగ్ సూర్జేవాలా గ్రూప్ తగాదాలు పార్టీ విజయ అవకాశాలని దెబ్బతీసే అవకాశం లేకపోలేదు. అలాగే కాంగ్రెస్‌పార్టీ విజయంపై అతివిశ్వాసంతో ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన నాలుగుశాతం ఓటు బ్యాంకు కలిగిన ఆమ్‌ఆద్మీ పార్టీతో పొత్తు పెట్టుకోకపోవడం కూడా కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే అవకాశం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నవీన్ జిందాల్ సావిత్రి జిందాల్ కాంగ్రెస్‌పార్టీని వీడి బిజెపిలోకి వెళ్లడం కూడాకాంగ్రెస్ విజయ అవకాశాలపై ప్రభావం చూపిస్తుంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో కురుక్షేత్ర లోక్‌సభ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన నవీన్ జిందాల్ గెలుపొందారు. గెలుపునకు అవకాశం ఉన్న ఏ చిన్న అవకాశాన్ని బిజెపి వదులుకోదు. కానీ కాంగ్రెస్ పార్టీ గెలుపుకున్న అన్ని అవకాశాలను వదులుకుంటుందనేది వాస్తవం. మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో గెలుపుపై అతి ధీమాతో కాంగ్రెస్ పార్టీ సమాజ్ వాది పార్టీతోనూ, భారత్ ఆదివాసీ పార్టీ పార్టీతోనూ పొత్తుకి నిరాకరించి చతికిలపడిన విధంగానే హర్యానాలో కూడా కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో పొత్తుపెట్టుకోకుండాగెలుపు ముందు చతికల పడుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది హర్యానాలో కాంగ్రెస్ తన విజయ అవకాశాలని మెరుగుపరచుకుంటున్నట్లుగానే కనిపిస్తుంది. హర్యానా రాజకీయాలపై జాట్ సామాజిక వర్గ ప్రభావమే ఎక్కువగా కనిపిస్తుంది. దేవీలాల్, ఓం ప్రకాష్ చౌతాలా, బన్సీలాల్, భూపేందర్‌సింగ్ హుడాలాంటి జాట్ సామాజికవర్గ నాయకులు హర్యానాను 33 సంవత్సరాలు పరిపాలించారు. 36 శాసనసభ నియోజకవర్గాలలో గెలుపు ఓటములను జాట్ సామాజికవర్గం ప్రభావితంచేయగలుగుతుంది. కాబట్టి జాట్ సామాజిక వర్గం ఏపార్టీనిసమర్థిస్తే ఆ పార్టీకి గెలుపు అవకాశాలు హర్యానాలో మెరుగవుతాయని హర్యానా రాజకీయ చరిత్ర చెబుతుంది. బిజెపిపై జాట్ సామాజిక వర్గంలో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో జాట్ నాయకుడు భూపేందర్ సింగ్ హుడాకాంగ్రెస్ పార్టీనుండి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయి. కాబట్టి జాట్ సామాజిక వర్గం కాంగ్రెస్ వైపుకి మొగ్గుచూపే అవకాశాలే స్పష్టంగా కనబడుతున్నాయి. పది సంవత్సరాలతర్వాత ఎన్నికలు జరుగుతున్న మరొకరాష్ట్రం కాశ్మీర్‌లో కూడా ఎన్నికలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్‌లో ఎన్నికలు జరగడం బిజెపికి ఎంతవరకు కలిసి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే జార్ఖండ్ మహారాష్ట్ర బీహార్ అసెంబ్లీ ఎన్నికలపైకూడా పడుతుంది. కాబట్టి హర్యానా, కాశ్మీర్‌శాసనసభ ఎన్నికలలో గెలుపుకోసం బిజెపి ఇండియా కూటములు సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ●

పగతీర్చుకుంటే ఆ రోజు మాత్రమే ఆనందం కలుగుతుంది. ఒక రోజు ఆనందం కోసం చిరకాలం కలిగే ఆనందాన్ని బలిపెట్టకూడదు.



తిరుక్కురళ్

పేరు, ప్రఖ్యాతులు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి కానీ తలకెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

# పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలు దేనికి సంకేతం?

సట్ల మురళీకృష్ణ

దేశంలో ఆర్థిక అసమానతలు దినదినం పెరిగిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. ఏరోజుకారోజు పేదలు నిరుపేదలుగా మారిపోతుంటే వారికండ్ల ముందే సంపన్నులు కుబేరులుగా సంపదను పోగుచేసుకుని ఆర్థిక అసమానతలకు ఆజ్యం పోస్తున్నారు. ఇలా కార్పొరేట్ శక్తులు పట్టపగలు ప్రజల సొమ్మును దోచుకుంటూ, రాత్రికిరాత్రే సంపన్నులుగా మారిపోతున్నారు. దేశంలో పేద, ధనిక వర్గాల మధ్య అసమానతలు దినదినం అధికమవుతున్నాయి. దీనిని నివారించేందుకు కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో దేశ సంపద కొంత మంది చేతుల్లోనే మగ్గాల్సి వస్తోంది. ఈ విధానం ఇలాగే కొనసాగితే, రాబోయే కాలంలో దేశంలో అశాంతి, అసహనం పెరిగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. సంపన్నుల మాట అటు ఉంచితే దేశంలో పేదరికం ఎలాఉందంటే, ఇప్పటికీ 75శాతం భారతదేశం పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో స్పష్టంగా వివరించిందంటే పరిస్థితిని అర్థంచేసుకోవచ్చు. 1980 నుండి దేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతూ వస్తున్నాయి. పేదలు, నిరుపేదలుగా మిగిలిపోతుండగా, ధనికులు అత్యంత ధనవంతులుగా కుబేరులుగా మారిపోతున్నారు. 1980–1990 మధ్యకాలంలో భారతదేశంలో ఇద్దరేఇద్దరు బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం ఆసంఖ్య 334కు పెరిగింది. ఆనాడు ఆ ఇద్దరు బిలియనీర్ల సంపద విలువ 3.2బిలియన్ డాలర్లు మాత్రమేకాగా, నేడు మనదేశంలో కుబేరుల్లో ప్రథమస్థానాన్ని ఆక్రమించిన వారి సందప విలువ 11 లక్షల 61వేల 800 కోట్లుగా ఉందని, 2024 హురుణ్ ఇండియా రిచ్ లిస్టు ఇటీవల వెల్లడించింది. ఈ సంవత్సరం వారి సంపద 95 శాతం పెరిగిందని కూడా ఆ సంస్థ తేల్చిచెప్పింది. ఆ తర్వాత స్థానంలో ఉన్నవారి సంపద 10 లక్షల 14వేల 700 కోట్ల సంపద. ఇంచుమించు ఇద్దరు బిలియనీర్ల సంపద భారతదేశ వార్షిక బడ్జెట్లో సగం కంటే కుబేరుల ఆదాయ ఆర్జనను అర్థంచేసుకోవచ్చు. ఈవిధంగా దేశ సంపద కేవలం కొంతమంది చేతుల్లోకి వెళ్లడం కారణంగా దేశంలో ఆదాయ ఆర్థిక అసమానతలు పెరిగి దేశాభివృద్ధి కుంటుపడేప్రమాదం ఉంది. దేశంలో అవినీతిపరులు, కోటీశ్వరులు, కుబేరులు ఎవరికి వారు అందినంత దోచుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కారణంగా 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఇప్పటికీ, ఎదిగిన దేశంగా కాకుండా ఎదుగుతున్న వర్ధమాన దేశంగా నేల చూపులు చూస్తూ గడపాల్సిరావడం దురదృష్టకరం. దేశ జనాభాలో అత్యధికులు ఇంకా కటిక దారిద్ర్యంలోనే మగ్గుతున్నారు. తినడానికి తిండి లేక, కట్టడానికి బట్ట లేక, ఉండడానికి ఇల్లు లేక సగంమంది భారతీయులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అనేక అంతర్జాతీయ సంస్థలు సర్వేలు ఎప్పటికప్పుడు స్పష్టంచేస్తున్నాయి. పేదరికం వారసత్వపు ఆస్తిగా దేశాన్ని పట్టిపీడిస్తోంది. ఇప్పటికీ 75శాతం భారత దేశ పౌరులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో స్పష్టంగా వివరించింది. 1990 నుంచి ఆదాయ సంపదల అసమానతలు గణనీయంగా పెరుగుతూవస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆర్థిక అసమానతలు తగ్గించే విధంగా తగు చర్యలు చేపట్టకపోతే రాబోయే కాలంలో దేశం అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. ●

# ప్రజావాక్కు



### జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఇప్పటివరకూ జరిగిన అపారనష్టాన్ని భర్తీ చేసి ఆదుకోవడానికికేంద్రప్రభుత్వం చొరవచూపాలి. బుడమేరు వాగు వరద నీటి ప్రవాహం విజయవాడ నగరాన్ని ముంచెత్తి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. వేలాది ఇళ్లు వరద నీటిలో మునగడం వలన లక్షలాది ప్రజలు బాధితులుగా మిగిలారు. చిన్న పిల్లలు, వృద్ధులతోసహా వివిధ రకాల అనారోగ్యాలతో ఉన్న ప్రజలు వరదనీటిలో చాలా కష్టాలు చవిచూశారు. రాష్ట్రవ్యాప్తంగా గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన నదులకు, కాల్వలకు గండ్లు ఏర్పడి లక్షలాది ఎకరాల్లో వ్యవసాయ పంట నీట మునిగింది. రాష్ట్రప్రభుత్వం స్పందించి బాధితులను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలవైపునకు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రణాళికప్రకటించింది. దీన్ని మరింత క్రియాశీలకంగా ఆచరణలో పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న తక్షణకర్తవ్యం. ఇందులో భాగంగా సమయానికి పాఠ్యపుస్తకాలు అందరికీ చేరేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రుతుస్రావం మొదలైన ఆడపిల్లలు స్కూళ్లకు వచ్చేందుకు అయిష్టత చూపుతున్నారు. దీనికి కారణం వారి అవసరాలకు తగిన పరిశుభ్రమైన మరుగుదొడ్లు లేకపోవడం. కనుక ప్రభుత్వం ఈఅంశంపై దృష్టి సారించాలి. ఇలా సవాలక్ష సమస్యల్లో కునారిల్లుతున్న బడులకు ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలను ఎలా పంపిస్తారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పార్కింగ్‌లతో సమస్యలు

హైదరాబాద్ సిటీలో పాదచారులు నడిచే రోడ్లు కనుమరుగైపోయాయి. ఎక్కడ చూసినా చిన్న చిన్న అంగుళ్ల పేవమెంట్స్‌ని కబ్జాచేస్తే పెద్దపెద్ద మాల్స్ షాపింగ్ కాంప్లెక్సులు చక్కగా రోడ్డుమీదే పార్కింగులు పెట్టేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఈయూటర్న్ కల్చర్ ఎక్కువయ్యాక దూరం పోలేక వాహనదారులు రాంగ్‌వేలో వచ్చి పాదచారులకు మరింత సమస్య అవుతోంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆక్సిడెంట్లు తప్పవు.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

### భయం భక్తి ఉండాలి

మనిషికి భయం భక్తి ఉండాలి. లేకుంటే కఠిన చట్టాలకు కూడా భయపడకుండా ప్రవర్తిస్తుంటారు. మహిళలపై పాశవికంగా జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు, నినాదాలు చేస్తుంటే, ఏదో ఒక చోట ఇలాంటివి పునరావృతం కావడం చాలా బాధాకరం. మానవ మృగాలకు ఎన్ని శిక్షలు వేసినా తక్కువే. సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన మనదేశంలో ఇక నుంచి అయినా తగ్గుముఖం పట్టాలి. మానవుడికి భయం భక్తి తోడయితే సుగుణాలు వెతుక్కుంటూ వస్తాయి. సంఘంలో పేరు, ప్రతిష్టలుఅవలీగా సంపాదిస్తారు. అరాచకాలు ఎక్కువ కావడానికి కారణం బాల్యంలో తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోకపోవడమే అని నిపుణులు చెబుతారు. అతి గారాబం కూడా సమాజానికి చేటే. సమస్యలతో విడిపోయినా, కన్నబిడ్డల్ని మాత్రం మంచిగా పెంచి సొసైటీలో ఉత్తమ పౌరుడిగా అందిం చవలసిన బాధ్యత అమ్మానాన్నలది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### బదలీలపై షరతులు తగవు

ఎపి రాష్ట్రంలో సచివాలయం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కార్యదర్శులు తమజిల్లాల్లో తమఅభ్యర్ధన బదలీలను సమర్పించడానికి అనుమతించబడ్డాయి. అయితే చాలాజిల్లాల్లో వాయిదా వేయబడినట్లుగా కాకుండా తక్షణ సహాయ ఏర్పాట్లు అవసరం. అయితే అలాంటి సిబ్బందిలో చాలా మంది తమ స్థానిక జిల్లాలకు దూరంగా తమ ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్రాధాన్య తాక్రమంలో బదలీల కోసం ప్రత్యేక కారణాలతో ఒంటరిగా ఉంటున్నారు. కాబట్టిపరస్పరం లేదాఅనుకూల షరతుల ద్వారా అంతర్‌జిల్లా బదలీలను కూడా అనుమతించినట్లయితే అది వారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ప్రజలకు మరింత ప్రభావవంతంగా ఉత్తమ సేవలను అందిస్తారు.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### శుభ్రత పాటించాలి

క్యాంటీన్లలో భోజనాలకు, టిఫిన్లకు స్టీల్ ప్లేట్స్ వాడుల వలన అనేక ఇబ్బందులున్నాయి. అనేక అంటువ్యాధులుప్రబలు తున్న సందర్భాలు ఉన్నాయి. అన్ని క్యాంటీన్లలో క్యాటరింగ్ ప్లేట్స్ అందుబాటులోనికి తీసుకురావాలి. టోకెన్‌లలో క్యాంటీన్ల వివరాలు ముద్రించాలి. టోకెన్ ఏ క్యాన్టీన్‌లో అయినా ఇచ్చి ప్లేట్ వినియోగదారులు తీసుకోవచ్చు.

-ఎ.వెంకటేష్, నెల్లూరు

# ప్రకృతిని కబళిస్తున్న స్వార్థ శక్తులెవరు?

బండారు రామ్మోహన రావు

భూమి, ఆకాశం, నీరు, నిప్పు, గాలి, ప్రకృతిలోని పంచభూతాలు ప్రకోపిస్తే ఏం జరుగుతుందో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రకృతి వైపరీత్య పరిణామాలను చూస్తే మనకు అర్థమవుతుంది. వివిధ దేశాల్లో వస్తున్న భూకంపాలు, టోరెంటోలు, కొండ చరియలు విరిగిపడడం, సముద్రాలు ఉప్పొంగడం వల్ల వచ్చే ఉప్పెనలు, సునామీలు చూస్తున్నాం. ఇవి పూర్వకాలంలో రాలేదా అంటే వచ్చాయి. కానీ ప్రస్తుతం ఎక్కువగా వస్తున్నాయి. అదే మనం ఆందోళన చెందాల్సిన విషయం. గతంలో ఎక్కువగా ప్రాణనష్టం ఆస్తినష్టం జరిగేది. శాస్త్రవిజ్ఞానం పెరిగిన కొద్దీ వీటిని ముందుగా అంచనావేస్తున్నా కూడా ఒక్కోసారి మన అంచనాలకు మించి ప్రకృతి ప్రకోపిస్తుంది. దానికి కారణం ప్రకృతి శాపం మాత్రమే కాదు మానవ తప్పిదంతోపాటు పాలకుల పాపమే అని నిక్కచ్చిగా చెప్పవచ్చు. ప్రకృతి వనరులను వచ్చే తరాలకు మిగల్చకుండా మనం మన అవసరాల కోసం దోపిడీ చేస్తున్నాం. దాని ఫలితంగానే మనకు ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను విశ్లేషించాలి, వాటికి పరిష్కార మార్గాలను కనుక్కోవాలి. ఇటీవల తెలుగు రాష్ట్రాలలో మున్నేరు ఖమ్మం పట్టణాన్ని ముంచెత్తింది. బుడమేరు విజయవాడ నగర దుఃఖదాయినిగా మరోసారి రుజువు చేసుకుంది. పర్యావరణాన్ని నాశనం చేస్తున్న మన ఆధునిక అవసరాలు 'గ్లోబల్ వార్మింగ్' వల్ల భూగోళం వేడెక్కి ఉత్తర ధ్రువం, దక్షిణ ధ్రువంలోని మంచు కరిగి సముద్రపు మట్టాలు పెరిగి సముద్ర తీరంలోని గ్రామాలు ఉన్న పట్టణాలు నగరాలను మెల్ల మెల్లగా కబళిస్తున్నాయి. సంవత్సరానికి రెండు, మూడు సెంటీమీటర్లు మన భారత ఉపఖండం ఉత్తరం వైపుకి ఒత్తినట్లు జరుగుతుంటే మనకు తెలియకుండానే లక్షల సంవత్సరాలలో ముడత పర్వతాల పేరుమీద హిమాలయాలు ఏర్పడ్డాయి. అలాగే ఒకనాడు ప్రపంచంలో కలిసి ఉన్న అనేక భూభాగాలు ఖండఖండాలుగా విడిపోయాయి. ఇదంతా మన కళ్లముందే జరిగినా కూడా ఎన్నో తరాలు వేల సంవత్సరాలు గడిస్తే కానీ మనకు ప్రస్తుతం ఉన్న భూగోళంలోని మార్పులు కనబడడం లేదు. మనకు తెలియకుండానే మన కాళ్ల కింద భూమి కదిలిపోతుంటుంది. కరిగిపోతుంటుంది కూడా. మనదాకా వచ్చేదాకా మనకే తెలియకుండా ప్రకృతి ప్రకోపానికి మనం బలి అవుతూనే ఉంటాం. చివరికి చేతులు కాలాక ఆకులుపట్టుకున్నా కూడా మనకు ఉపశమనం లభించదు. ఇదంతా మనకు తెలుసు కానీ మనం పట్టించుకోము. మనం మనుషులం కదా! కానీ చరాచర ప్రకృతిలో ఉన్న 84 లక్షల జీవరాశులలో ఉన్న 'ఎరుక' మనకు లేకుండా పోతుంది. అందుకే ప్రకృతి అనుగుణంగా పక్షులు, పశువులు జీవిస్తుంటే ప్రకృతికి వ్యతిరేకంగా మనం ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నాం. ప్రకృతి అనుకూల జీవన విధానం మాని మనదే గొప్ప అని భావిస్తున్నాం. చివరికి 'సబ్ కుచ్ లుటాకే హోష్ మే ఆయేతో క్యాహోగా' అన్నట్లు అంతా అయిపోయాక మనం గతం తలచి వర్తమానాన్ని మరచి భవిష్యత్తులో వచ్చే ప్రమాదాలను అంచనా వేయకుండా ఎప్పటికప్పుడు ఎప్పటికయ్యేది ప్రస్తుతం అన్నట్లుగా మనకు ఏది అవసరమో దాన్నిమాత్రం పాటిస్తూ తరువాత వగస్తే లాభం ఏమిటి అని మనం ఆలోచించాలి. అప్పుడు మాత్రమే నిజమైన పరిష్కారాలు దొరుకుతాయి. వ్యవసాయంలో ఎలుకల నిర్మూలనకు తన పొలంలో మాత్రమే ఒక రైతు పనిచేస్తే ఆ ఎలుకల నిర్మూలన సాధ్యంకాదు. సామూహికంగా అందరి పొలాల్లో ఎలుకల నిర్మూలనకు ప్రయత్నిస్తే తప్ప ఎలుకల నిర్మూలనజరగదు. ఈ ఉదాహరణ ప్రపంచానికి, పర్యావరణానికి కూడా పనికి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా బాగా శాస్త్రసాంకేతిక విజ్ఞానాలను వాడుకుంటున్న అమెరికా, చైనా, రష్యా, జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ లాంటి దేశాలతోపాటు మనదేశం కూడా ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉండి మనం కూడాప్రకృతి వినాశనానికి 'తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు మన వంతు ఆజ్యం పోస్తున్నాం. అందుకే ఎలుకల నిర్మూలనకు రైతులు ఎలా సామూహికంగా ప్రయత్నించాలో పర్యావరణ పరిరక్షణకు చిన్న, పెద్ద దేశాలు అన్నీ కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేసినప్పుడు మాత్రమే పర్యావరణ విధ్వంసం జరగదు ప్రకృతి ప్రకోపించదు. ఇక తెలుగురాష్ట్రాలలో వచ్చిన వరదల విషయంలో ప్రజలు వరదలో బురదలో అల్లాడిపోతూ ఎవరైనా రక్షించేవారున్నారా అంటూ హాహాకారాలు చేస్తుంటే వరద సమయంలో బురద రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీలను కూడా చూస్తున్నాం. మొదటిగా మొదలుపెట్టింది ఎవరు అంటే తమలపాకుతో ఒకరంటే తలుపు చెక్కతో మరొకరు జవాబు ఇస్తున్నారు. మధ్యన రాజకీయ పొట్లగిత్తల పోరాటంలో లేక దూడల లాగా మనం అమాయకంగా బలి అవుతున్నాం. దీనికితోడు మనకు నచ్చిన రాజకీయ పార్టీ సిద్ధాంతాల సంగతి పక్కన పెట్టి కేవలం పార్టీ దుర్మార్గ రాజకీయాల క్రీడలో ప్రజల మధ్య వైష్యమ్యాలు లేపడానికి మీడియాతోపాటు సోషల్ మీడియా అనే భూతంతో కూడా ప్రజలలో భయాందోళనలు సృష్టిస్తున్నాయి. ప్రచారం చేయకూడని అంశాలను ప్రచారం చేస్తున్నాయి. అలాగే ప్రకృతి వనరులను కేవలం రాజకీయ వ్యాపార వర్గాలే కాకుండా సామాన్య ప్రజలు కూడా తమవంతు స్వార్థంతో ఎవరికి అందినంతవారు కబళిస్తున్నారు. ఈ ప్రకృతి వినాశనం అరికట్టబడాలంటే ప్రకృతితో మమేకమై బతకడం నేర్చుకోవాలి. దానికి మన జీవన విధానాన్ని మార్చుకోవాలి. అలాగే పాలకులు తరతమ అనే బేధం లేకుండా ముందస్తుగా ప్రకృతి వినాశనాన్ని అరికట్టే విధంగా ప్రణాళికలు రూపొందించాలి. అప్పుడు మాత్రమే ప్రకృతి ప్రకోపించకుండా ఉంటుంది. దీనికి 'పిల్లి మెడలో ఎవరు గంట కట్టాలి' అంటే ప్రజాస్వామ్యంలో ప్రభువులమైన మనమే పాలకులను శాసించాలి. విధాన నిర్ణయాలలో మనం కూడా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవాలి. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ఒక్కటే సరిపోదు. ప్రజల ఓటువేసే నిర్ణయాధికారంమాత్రమే అంతకంటే సరిపోదు పాలనలో ప్రజల భాగస్వామ్యంతోపాటు చట్టబద్ధ పాలన, స్వయం దిద్దుబాటు ఉన్నప్పుడు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. ●



ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస

## ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలు బంద్

**ఇంఫాల్, సెప్టెంబరు 10:** మణిపూర్‌లో చెలరేగుతున్న హింసతో ప్రభుత్వం కట్టడి చర్యలు ప్రారంభించింది. ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శాంతిభద్రత పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తుండటంతో అల్లర్లను కట్టడి చేసేందుకు కఠిన చర్యలుచేపట్టింది. ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్న మూడుజిల్లాల్లో కర్ఫ్యూ అమలు చేస్తోంది. ఇంఫాల్, మధ్య, తూర్పు, పశ్చిమ జిల్లాల్లో కర్ఫ్యూను ప్రకటించారు. ముందురోజే ఇంఫాల్‌లో కేంద్ర దళాలను వెనక్కి పంపించేయాలంటూ పెద్ద ఎత్తున కాగడాల ర్యాలీని నిర్వహించిన సంగతి తెలిసిందే. హిందూ మైయిటీ తెగ ,క్రైస్తవ ప్రభావితమైన కుకీ తెగల మధ్య జాతుల వైరంగా కుతకుతలాడుతున్న సంగతి తెలిసిందే. విద్వేష ప్రసంగాలు, ఫోటోలు వంటి వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేసే ప్రమాదం ఉందని అందుకే ముందస్తు చర్యలుగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇంటర్నెట్, మొబైల్‌డేటా సేవలు అన్నీ కూడా నిలిచిపోతాయి. లీజ్‌లైన్లు, విశాట్‌లు,



బ్రాడ్‌బాండ్లు, విపిఎన్ సేవలు వంటివి మొత్తం నిలిచిపోతాయి. ఈనెల 15వ తేదీవరకూ ఈ ఉత్త ర్వులు అమలులో ఉంటాయని ప్రభుత్వం ప్రకటించింది. ఏడాదికిపైగా మణిపూర్‌లో ఈ రెండు తెగలమధ్య వైరం నడుస్తున్న సంగతి తెలిసిందే.రాష్ట్రానికిఈ రెండుతెగలమధ్య వైరం విభజించివేసింది. గతవారంలో కనీసం 11 మంది చనిపోయారు. ప్రత్యర్థివర్గంలోని మిలీషియాలు రాష్ట్రంలోని కొన్ని చోట్ల బ్లాకేడ్‌లు ఏర్పాటు చేయడంతో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. రాష్ట్రరాజధాని ఇంపాల్‌లో కూడా ఇదే పరిస్థితిఉంది. మణిపాల్‌లోయ ప్రాంతంలోకూడా విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. నిరసనకారులు మిలిటెంట్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆధునిక ఆయుధాలను ఉపయోగిస్తున్నారని, డ్రోన్లద్వారా దాడులకు పాల్పడుతున్నారని పోలీసులు కూడా అంగీకరించారు. వీటివల్లనే రెండోసారి దాడులు పెరిగినట్లు తేలింది. ఈ ఉద్రిక్తతలను మరింతగా విస్తృత ప్రచారంలోకి రాకుండా కట్టడిచర్యలు అనివార్యం అవుతున్నా యని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిపై షేర్‌చేయకుండా ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మైయిటీ, కుకీ తెగలమధ్య సుదీర్ఘకాలంగా ఈ వైరం నడు స్తోంది. భూమి, ప్రభుత్వ ఉద్యోగాల్లోనే సమాన వాటా ఉండాలన్న డిమాండ్ ఇరుతెగలమధ్య వైరాన్ని రాజేసింది. ఇదిలా ఉండగా కొత్తగా భారీ ఎత్తున రాజ్ భవన్‌వైపు వెళ్లేందుకు నిరసకారులు నిర్వహించిన ర్యాలీని అందరూ అడ్డుకున్నారు. మణిపూర్ వర్సిటీ విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ ఇంపాల్ జిల్లాల్లో కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.

# 21 మందితో బిజెపి రెండో జాబితా

## వినేశ్ ఫొగట్‌పై కెప్టెన్ యోగేష్ బైరాగి పోటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థుల రెండో జాబితాను బిజెపి హైకమాండ్ విడుదలచేసింది. 21 మంది అభ్యర్థులతో జాబితాను విడుదలచేసిన బిజెపి ఇప్పటివరకూ మొత్తం 87 మంది అభ్యర్థులనుప్రకటించింది. 90 సీట్ల అసెంబ్లీకి పూర్తిస్థాయిలో బిజెపి అభ్యర్థులను పోటీకి దించుతోంది. ఇపుడు జులానా స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఒలింపిక్స్ రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌పై బిజెపి కెప్టెన్ యోగేష్ బైరాగిని పోటీకి దించింది. మొదట 67 మందితో తొలిజాబితాను విడుదలచేసింది. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనిని కర్నాల్‌కు బదులుగా లాద్వా స్థానంనుంచి పోటీకి దించుతోంది. సైని ఎంపిగా కురుక్షేత్రస్థానం నుంచి పోటీచేస్తున్నారు. 2019నుంచి 2024 వరకూ ఈస్థానం నుంచే ఎంపిగా పని చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఓంప్రకాష్ ధంకర్ ప్రస్తుతం జాతీయ పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఇపుడు ఆయన్ను బద్లీ నియోజకవర్గంనుంచి పోటీచేయాలని టికెట్ ఇచ్చారు. మరో ప్రముఖుడు హోంమంత్రి అనిల్‌విజ్ కూడా తన సొంత నియోజకవర్గం అంబాలా కంటోన్మెంట్‌నుంచే పోటీచేస్తున్నారు. రాజకీయంగా ప్రముఖులు అనేక మంది పోటీలో దర్శనమిస్తున్నారు. బిజెపి వారికి సైతం టికెట్ ఇచ్చింది. జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీ తోహానానుంచి పోటీచేస్తుంటే హర్యానా మాజీ సీఎం బన్సీలాల్ మనుమరాలు శృతిచౌదరి తోషంనుంచే పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఇందర్‌ఝీత్‌సింగ్‌కుమార్తె ఆర్తిసింగ్ రావ్ ఆతేలి స్థానంనుంచి పోటీలో ఉంటే కేంద్ర మంత్రికి మరికొందరు విధేయులకు కూడా హర్యానాలో టికెట్లు లభించాయి. వచ్చేనెల ఐదో తేదీనుంచి పోలింగ్ జరుగుతున్న సందర్భంగా బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించాలని భావిస్తుంటే అధికారంలోని కాంగ్రెస్ పార్టీకూడా ఇతర ఇండియా కూటమి పార్టీలను కలుపుకుని పోటీలోకి వచ్చింది. ఇదిలా ఉంట ఆమ్ ఆద్మీపార్టీ మొత్తం అన్ని స్థానాలకు పోటీ చేయనున్నట్లు ప్రకటించి 17 మంది అభ్యర్థులతో మొదటి జాబితానుకూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.

# స్వచ్ఛ, పర్యావరణహిత వాహనాలపై దృష్టి పెట్టాలి

## ఆటోమొబైల్ రంగానికి ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** స్వచ్ఛమైన, పర్యావరణ హిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టి సారించాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. భారత్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చర్ సొసైటీ (ఎస్ఐఎఎం) 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని మోడీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మాన్యుఫ్యాక్టరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్‌రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డి కుమారస్వామి



మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

# మహా ఎన్నికలకోసం పార్టీల్లో మొదలైన 'సీట్ల'పట్లు



**ముంబయి, సెప్టెంబరు 10:** మహారాష్ట్రలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల వాటాల పంపకంపై బిజెపి, శివసేన,ఎన్సీపీల మహాయుత కూటమి మేధోమథనంచేస్తున్నట్లు తెలుస్తోంది. 288 మంది సభ్యులున్న సభలో బిజెపి 140 నుంచి 150 స్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని అంచనా. ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని షిండే శివసేన 80స్థానాల్లో పోటీచేయాలనిచూస్తుంటే అజిత్‌పవార్ నాయకత్వంలోని అజిత్ ఎన్సీపీ 55స్థానాల్లో పోటీకి రావచ్చని అంచనాలున్నాయి. చిన్న మిత్రపక్షాలకు మూడు సీట్లు కేటాయి స్తున్నారు. శరద్‌పవార్‌నేతృత్వంలోని కాంగ్రెస్; శివసేన(ఉద్ధవ్‌బాలాసాహెబ్) మరియు ఎన్సీపీతో కూడిన బలమైన ప్రతిపక్ష కూటమి ఎంవిఎను మహాయుతి కూటమి ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నది. నెలరోజులక్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎ రాష్ట్రంలోని 48 స్థానాలకుగాను 30స్థానాలు గెలుచుకుని మంచి పనితీరును చూపించింది. 17 స్థానాలు గెలిచిన మహాయుతి ఈ శీతాకాలంలో రాష్ట్ర ఎన్నికల్లో పునరాగమనంచేయాలనిచూస్తోంది. 2019మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి అవిభక్త శివసేన కూటమి అఖండ విజయం సాధించింది. ముఖ్యమంత్రి పదవిపై దీర్ఘకాలిక మిత్రపక్షాలు విడిపోయాయి. సేన అధినేత ఉద్ధవ్‌థాకరే ప్రభు త్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ఎన్సీపీతో జతకట్టారు. 2022లో సేన అగ్రనేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని తిరుగుబాటు ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వాన్ని కూల్చివేసింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు షిండే బిజెపితో జతకట్టారు. మహావికాస్ అగాఢికి మరో ఎదురు దెబ్బతో ఎన్సీపీ నాయకుడు అజిత్‌పవార్ తన మామ కురువృద్ధుడు రాజకీయ నాయకుడు శరద్‌పవార్‌పై తిరు గుబాటుకు నాయకత్వం వహించాడు. దీనితో ఆ పార్టీలోకూడా చీలిక ఏర్పడింది. అయితే లోక్‌సభ ఫలితాలు, ఉద్ధవ్ ఠాక్రే శరద్‌పవార్ ఇద్దరూ తమ పార్టీపేరు గుర్తును కోల్పోయారు. అయితే మళ్లీ పునరాగమనం చేసారు. నిజమైన శివసేన, ఎన్సీపీ ఏది అనేది ఎన్నికల ఫలితాలు నిరూపించాయని ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన పరాభవంనుంచి పుంజుకునే ప్రయ త్నంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని కూటమికి ఈరాష్ట్ర ఎన్నికలు గట్టి పోటీగా మారే అవకాశం ఉంది. మహావికాస్ అగాఢి తమ సీట్లభాగ స్వామ్యాన్ని ఇంకా ప్రకటించలేదు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్, శివసేన యుబిటి ఎన్సీపీలు తీవ్ర స్థాయిలో బేరసారాలు సాగిస్తున్నాయి.

# జస్టిస్ హేమ కమిటీ నివేదికపై ఏవీ చర్యలు?

## కేరళ హైకోర్టు ఆగ్రహం

**తిరువనంతపురం, సెప్టెంబర్ 10:** హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోన్న విషయం తెలిసిందే. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏంచేస్తున్నారు? అని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా? అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురి చేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపు వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడవద్దని ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యకు పరిష్కారం లభించకపోతే కొత్త చట్టాలు తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళచిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులుపై పలు దిగ్భ్రాంతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదలైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడించారు. ఈ ఆరోపణలు కేరళలో సంచలనం





సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

# ఈ 'డివోర్స్' చాలా స్పెషల్..

## దుబాయ్ యువరాణి పోస్టు వైరల్

**దుబాయ్, సెప్టెంబర్ 10:** విడాకుల ప్రకటనతో అందరి దృష్టిని ఆకర్షించిన దుబాయ్ యువరాణి తాజాగా మరో పోస్టు చేశారు. సొంత బ్రాండ్ కింద పెర్ఫ్యూమ్‌ను ఆవిష్కరించారు. దానికి ఆమె పెట్టిన పేరు నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇంతకీ విషయం ఏమిటంటే? తాను 'డివోర్స్' పేరిట ఒక కొత్త పెర్ఫ్యూమ్‌ను తీసుకొస్తున్నట్లు యువరాణి షేక్ మహ్రా ఇన్‌స్టాగ్రాం వేదికగా ప్రకటించారు. సొంత బ్రాండ్ 'మహ్రా ఎమ్1' కింద దానిని త్వరలో మార్కెట్‌లోకి తీసుకు రానున్నట్లు చెప్పారు. ఆ దృశ్యాలను షేర్ చేశారు. అయితే పెర్ఫ్యూమ్ విలువ ఎంతో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆమె కొన్ని నెలల క్రితమే తన భర్త నుంచి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మొహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కుమార్తె షేక్ మహ్రా. బ్రిటన్‌లో ఉన్నతవిద్యను అభ్యసించిన ఆమె అంతర్జాతీయ





వ్యవహారాల్లో పట్టా పొందారు. మహిళా సాధికారికతకు కృషి చేస్తున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనాబిన్ మొహమ్మద్ అల్ మక్తుమ్‌తో మే 27, 2023న వీరి వివాహం జరిగింది. యేడాది తర్వాత తన జీవితంలో అత్యంత విలువైన జ్ఞాపకమని పేర్కొంటూ భర్త, చిన్నారితో కూడిన ఫొటోలను మహ్రా సోషల్ మీడియాలో షేర్ చేశారు. అనంతరం జులైలో విడాకుల ప్రకటన చేసి ఆశ్చర్యపరిచారు.



# ప్రపంచంలోనే స్విట్జర్లాండ్ ఉత్తమ దేశం

## వరుసగా మూడో యేడాది ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం

**బెర్న్, సెప్టెంబరు 10:** 'స్విట్జర్‌లాండ్.. ఈ పేరు వినగానే అందమైన ఆల్ప్స్ పర్వతాలు, ప్రకృతి సోయగాలు కళ్లముందు కదలాడుతాయి. స్విస్ అనగానే రాజకీయ నాయకుల 'బ్లాక్ మనీ' ఆరోపణలే గుర్తొసాయి. వీటన్నింటికి మించి పర్యాటకులకు స్వర్గధామంగా నిలిచే ఈ చిన్న దేశం తాజాగా అరుదైన ఘనత సాధించింది. ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా నిలిచింది. యుఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ విడుదల చేసిన 'బెస్ట్ కంట్రీస్ ర్యాంకింగ్ 2024'లో స్విట్జర్లాండ్ అగ్రస్థానం దక్కించుకుంది. వరుసగా మూడో యేడాది ఈ దేశం నంబర్ వన్‌గా నిలవడం విశేషం. సాహసం, వారసత్వం, వ్యాపార అవకాశాలు, జీవన నాణ్యత పరిమాణాలు, సంస్కృతి, సంప్రదాయాలు తదితర అంశాల ఆధారంగా చేపట్టి ఈ ర్యాంకింగ్స్ విడుదల చేశారు. మొత్తం 89 దేశాలతో జాబితాను రూపొందించారు. అత్యధిక విభాగాల్లో ఉన్నతంగా ఉన్న స్విట్జర్లాండ్ ఈ జాబితాలో తొలి స్థానం దక్కించుకుంది. ఇప్పటివరకు మొత్తంగా ఏడుసార్లు ఈ దేశం 'బెస్ట్ కంట్రీ'గా నంబర్ వన్ ర్యాంక్‌ను సాధించింది. భారత్ ర్యాంక్ ఎంతంటే..?ఇక, జపాన్ రెండో స్థానంలో నిలవగా.. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 33వ స్థానంలో ఉంది. గతేడాదితో పోలిస్తే మన దేశం మూడు స్థానాల కిందకు పడిపోవడం గమనార్హం. ఆసియా నుంచి జపాన్, సింగపూర్, చైనా, దక్షిణ కొరియా మాత్రమే ఇప్పటివరకు టాప్ 25లో చోటు దక్కించుకోగలిగాయి.



# సుప్రీం ఉత్తర్వులను ధిక్కరించిన వైద్యులు

## గడువు తేదీన కూడా భారీ ఎత్తున నిరసన ప్రదర్శన


**కోల్‌కత్తా, సెప్టెంబరు 10:** విధుల్లో చేరాలని, రోగు లకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొంటూ సుప్రీంకోర్టు ముందురోజు జారీచేసిన ఉత్తర్వులను సైతం బెంగాల్‌లోని జూనియర్ డాక్టర్లు, వైద్యులు, వైద్యసిబ్బంది అతిక్రమించారు. వారు తమ నిరసనను కొనసాగించారు. సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకల్లా అందరూ విధుల్లో చేరాలని, అయితే ప్రభుత్వం కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోదని, డ్యూటీల్లో ఉన్న తర్వాతకూడా వారిని ఎలాంటి వేధింపులకు గురిచేయదని సుప్రీంకోర్టు స్పష్టంచేసినప్పటికీ కూడా వైద్యులు పెడచెవిన పెట్టారు. ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలు కుటుంబానికి న్యాయం జరగాలని, ఆమె మృతికి సంబంధించిన వారిపై సమగ్ర దర్యాప్తుచేయడంతోపాటు కఠిన కార్యాచరణ అమలుచేయాలని తమ డిమాండ్లు నెరవేరేంతవరకూ సమ్మెకొనసాగిస్తామని వైద్యులు ప్రకటించారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం నిరసనల కారణంగా 23 మందిచనిపోయారని, మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో సుప్రీంకోర్టు బెంగాల్ ప్రభుత్వంనుంచి హామీని తీసుకుని మరీ వైద్యులను విధుల్లో చేరాలని ఆదేశించింది. కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌ను తొలగించాలని ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్యసేవల డైరెక్టర్‌ను, వైద్యవిద్య డైరెక్టర్‌నుమంగళవారం ఐదు గంటల్లోపు తొలగించాలని డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. మేంబహిరంగ చర్చకు సిద్ధమేనన్నారు. గతనెల తొమ్మిదవ తేదీనుంచి జూనియర్ డాక్టర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నారు,మహిళా పోస్టుగ్రాడ్యుయేట్ ట్రైనీపై జరిగిన హత్యాచారం సంఘటనతో ఈ ఆందోళన మరింత తీవ్రతరం చేసారు. అయితే తమ ఆందోళనకు గుర్తుగా వైద్యులు అందరూ చీపుళ్లుపట్టి ఆరోగ్యశాఖ కేంద్ర కార్యాలయం వరకూ మార్చ్ నిర్వహించారు. ఆరోగ్యశాఖను పరిశుభ్రం చేస్తున్నామని, వారి ఆలోచనాధృక్పథంలో కూడా మార్పు తెచ్చేందుకే ఈ చర్యలు అని వైద్యులు చెపుతున్నారు. స్వాస్థ్యభవన్‌ప్రవేశ ద్వారం వద్ద ఆందోళనకారులు రాకుండా భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేసి పెద్దసంఖ్యలో పోలీసులను మొహరించారు. తమ ఐదు డిమాండ్లకు మంగళవారం సాయంత్రం ఐదు గంటలవరకూ గడువు ఇస్తున్నట్లు వైద్యులు తెలిపారు.వారు రాజీనామాలు చేయనిపక్షంలో తాము స్వాస్థ్యభవన్ వద్ద నిరసన ప్రదర్శన కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం తామిచ్చిన డిమాండ్ల చార్టర్‌ను పూర్తిచేయలేని పక్షంలో తాము స్వాస్థ్యభవన్‌వద్ద నిరవధిక ఆందోళనకు దిగుతామని వైద్యులు చెపుతున్నారు.

# మహిళా ఫ్లయింగ్ అధికారిపై లైంగిక హింస

## వింగ్ కమాండర్‌పై పోలీసులకు ఫిర్యాదు

**శ్రీనగర్, సెప్టెంబరు 10:** వాయుసేనలో పనిచేస్తున్న మహిళా ఫ్లైయింగ్ అధికారి తనను వింగ్‌కమాండర్ లైంగికంగా వేధించాడని పోలీకులకు ఫిర్యాదు చేసింది. ఆమె చేసిన ఫిర్యాదును అనుసరించి ఎఫ్ఐఆర్‌ను రిజిస్టరు చేసారు. బుద్గామ్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదు అయింది. ఈ ఇద్దరు అధికారులు కూడా శ్రీనగర్ కేంద్రంగా పనిచేస్తున్నవారే. తన ను మానసికంగా వేధిస్తున్నారని, లైంగికదాడి, భౌతిక హింసకు గడచిన రెండేళ్లుగా కొనసాగిస్తున్నారని ఆమె ఆరోపించింది. కొత్త సంవత్సర పార్టీ సందర్భంగా ఆఫీసర్స్ మెస్‌లో తన సీనియర్ అధికారి గిఫ్ట్ తీసుకున్నారా అని అడిగారని తాను లేదని చెపితే వింగ్‌కమాండర్ తన గదిలో ఉన్నాయని వచ్చి తీసుకోండని చెప్పారని వివరించింది. మీ ఫ్యామిలీ ఏదని ప్రశ్నిస్తే వారంతా వేరొకచోట ఉన్నారని చెప్పాడని వివరించింది. తన సీనియర్ తనను ఓరల్ సెక్స్ చేయాలని పట్టుబట్టాడని, ఆ తర్వాత తనను లైంగికంగా నిర్బంధంగా హింసించినట్లు వెల్లడించింది. తాను ఎంత ప్రతిఘటించినా బలవంతంగా లైంగికంగా హింసించాడని ఆరోపించింది. చివరకు తాను బలవంతంగా తోసివేసి పరుగెత్తిపోయానని వెల్లడించింది. మళ్లీ మరో శుక్రవారం తనను కలిసాడని మళ్లీ అదేవిధంగా వేధించాడని చెప్పారు. ఏంచేయాలో పాలుపోని స్థితిలో తాను తన వర్క్ పోస్టుకువెళ్లానని, అక్కడే ఉన్న వింగ్‌కమాండర్ కళ్లల్లో కనీసం పశ్చాత్తాపం కూడా కనిపించడంలేదన్నారు. తన ఫిర్యాదుపై కల్నల్ ర్యాంక్ అధికారి విచారణకు ఆదేశించారని, వింగ్‌కమాండర్ తనతోపాటు రెండుసార్లు విచారణకు వచ్చి తన వాదనలు కూడా ఇచ్చి నట్లు చెప్పింది. పాలనాపరంగా ఉన్న తప్పులను కప్పిపుచ్చి విచారణను నిలిపివేసారని ఆమె ఆరోపించింది.


తర్వాత ఇంటర్నల్ కమిటీకి మరో ఫిరానయదుచేసానని, వైద్యపరీక్షలు కూడా అనుమతించలేదని ఆమె వాపోయింది. ఉపశమనంగా కొద్దిరోజులు శెలవుకావాలన్నా కూడా ఇవ్వలేదని వెల్లడించింది. తనను వేరొక పోస్టు ఇవ్వాలని కూడా అభ్యర్థించినా ఫలితం లేకపోయిందని వెల్లడించింది. తాను ఫిర్యాదు చేసినందుకుగాను తనను సోషల్ బాయ్‌కాట్ చేసారని, అనధికారికంగా తన వ్యక్తిగత సమాచారం మొత్తం కనిపెడుతున్నారని ఆమె వెల్లడించింది. తప్పని పరిస్థితుల్లోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఫ్లయింగ్ అధికారిణి వాపోయింది.



# ఐదేళ్లలో ఐదువేల సైబర్ కమాండోలకు శిక్షణ

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత గురించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభి వృద్ధిలో సైబల్ సెక్యూరిటీ కీలక భూమిక పోషి స్తుం దని మానవత్వానికి ఈ సాంకేతిక ఓ వరం లాంటిదన్నారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సి) తొలి ఆవిర్భావ దినోత్సంలో పాల్గొన్న షా ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరానికి హద్దులు లేవని దాని వల్ల కలిగే ముప్పును కలిసి ఎదుర్కొనేందుకు వాటాదారులంతా ముందుకు రావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. 'సైబర్ సెక్యూరిటీ జాతీయ భద్రతలో అంతర్భాగం. ప్రస్తుతం ఇది అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారింది. ఇది లేకపోతే దేశాభివృద్ధి సాధ్యం కాదు. అందుకోసం మనమంతా కలసికట్టుగా కృషి చేయాలి. ఈ సాంకేతికత మానవత్వానికి ఓ వరం వంటిది. దేశ ఆర్థిక పురోగతికి ఇది ఎంతగానో దోహద పడుతుందనడంలో ఏ సందేహం లేదు' అని అమిత్ షా పేర్కొన్నారు. సైబర్ ప్రపంచం సురక్షితంగా..దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని తెలిపారు. 'సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు రానున్న ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలను శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయి. కాబట్టి, సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది' అని దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలపై పోరాడేందుకు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సి) నేతృత్వంలో నాలుగు ప్లాట్‌ఫామ్‌లను కూడా షా ప్రారంభించారు. కాగా కేంద్ర హోం శాఖ ఆధ్వ ర్యంలో 14సిను 2018లో స్థాపిం చారు. దీని ద్వారా దేశంలోని సైబర్ నేరాలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్క రించేందుకు వీలుగా జాతీయస్థాయిలో సమన్వయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. ఈ చట్టాన్ని అమలుచేసే సంస్థల సామ ర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు వాటాదారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు 14సి దోహదపడుతుంది.



# అయోధ్య నిర్మాణపనులతో రూ.400 కోట్ల జీఎస్టీ చెల్లింపు

## రామమందిర ట్రస్టు కార్యదర్శి చంపత్‌రాయ్

**ఇండోర్, సెప్టెంబరు 10:** అయోధ్యలోని రామ మందిర నిర్మాణ పనులతో కేంద్రానికి జీఎస్టీ రూపంలో 400 కోట్ల రూపంలో రాబడి వస్తుందని రామమందిర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ అన్నారు. మందిర నిర్మాణం పూర్తయ్యేనాటికి ఈ మొత్తం మరింతపెరుగుతుందని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న చంపత్‌రాయ్ మాట్లాడుతూ ఇప్పటివరకూ ప్రభుత్వానికి 400 కోట్ల జీఎస్టీ సమకూరిందని అంచనావేసామని, మొత్తం 18 దేవాలయాలు రామ మందిర ప్రాంగణంలో నిర్మితం అవుతున్నాయని అన్నారు. మొత్తం 70 ఎకరాల విస్తీర్ణంలో మహర్షి వాల్మీకి, శబరి, తులసీదాస్‌ల మందిరాలను కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ట్రస్టు నిర్మాణ పనులద్వారా నూరుశాతంపన్నులు చెల్లింపు జరుగుతున్నదని, ఒక్కరూపాయి కూడా తగ్గించలేదని చంపత్‌రాయ్ అన్నారు. ఆధ్యాత్మిక సమాజం స్థానికప్రభుత్వాల సహకారంతో మందిర నిర్మాణం సాగుతోందని, రెండు లక్షల మంది భక్తులు వచ్చినా కూడా ఎవ్వరికీ అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శిగానే కాకుండా విశ్వహిందూపరిషత్‌కు అంతర్జాతీయ ఉపాధ్యక్షుడుగా కూడా కొనసాగుతున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంకోసం జరిగిన ఉద్యమంలో ఎన్ని కుటుంబాలు బంధువులు ఇబ్బందులు పాలయ్యారో చెప్పలేమని, ఈ యజ్ఞం సుమారు వెయ్యేళ్లుగా కొనసాగుతోందని అయితే ఈ మందిరం ప్రజాశ్రేయస్సు కోసమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని బకావా గ్రామానికి చంపత్‌రాయ్ వచ్చారు. అయోధ్య మందిరంలో శివాలయం కూడా నిర్మిస్తున్నందున శివలింగాల రూపశిల్పులున్న గ్రామం కావడంతో అయోధ్య శివలింగాన్ని ఖరారుచేసేందుకు ఇక్కడకు వచ్చారు. ఒక ఐఎఎస్‌అధికారి సలహాతో తానిక్కడకు వచ్చినట్లు తెలిపారు.

# పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు



వరద సహాయక చర్యల్లో మంత్రి అచ్చెన్నాయుడు

## - వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి అచ్చెన్నాయుడు
## - మార్కెటింగ్ శాఖ, సిసిఐ పరిధిలో 50 పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్తి కొనుగోళ్ళ ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ,కాటన్ కార్పొరేషన్ అధ్వర్యంలో రాష్ట్రంలో మొదటి దశలో 50 కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం గరిష్టంగా రూ.7521 మద్దతు ధరకు కొనుగోళ్ళు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు,కొనుగోలు ప్రక్రియకు నూతన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది 5.79 లక్షల హెక్టార్లలో 6 లక్షల టన్నుల దిగుబడిని అంచనా వేసినట్లు తెలిపారు. సీసీఐ,మార్కెటింగ్ శాఖ గుర్తించిన మార్కెట్ యార్డులు,జిన్నింగ్ మిల్లుల్లోనే కొనుగోళ్ళు జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్వర్యంలో కొను గోళ్ళ ప్రక్రియ జరగడంతో పాటు అసైన్డ్ కొనుగోలు విధానం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు సిసి కెమేరాల ఏర్పాటు,భీమా సదుపాయం కల్గి ఉండాలని అధికారులను ఆదేశించామన్నారు. పత్తి సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజు సాయంత్రం 5 గంటల వరకు అనుమతినిచ్చామని, రైతుల ప్రయోజనం కోసం సాయంత్రం 6 గంటల వరకు అంటే అదనంగా ఒక గంట గ్రేస్ పిరియడ్‌గా కేటాయించామన్నారు.

పత్తి కొనుగోలు కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్, మార్కెటింగ్, వ్యవసాయం అధికారులు,పోలీసు,అగ్నిమాపక అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. విజయవాడలో మంగళవారం అచ్చెన్ననాయుడు వరద సహయక చర్యల్లో పాల్గొన్నారు.



# పెరుగుతున్న వరద ఉధృతి

## - నీట మునిగిపోతున్న పంట పొలాలు
## - పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఏలేరు నుండి దిగువకు విడుదల చేస్తున్న వరద నీటి కారణంగా మండలంలో పలు గ్రామాల్లో పంట పోలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. ముంపు గ్రామంలోని ప్రాంతాల్లో అధికారులు, ప్రజా ప్రతి నిధులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరద ప్రభావం అధికంగా ఉన్న పాత, కొత్త ఇసుకపల్లి, నాగులా పల్లి, రమణక్కపేట గ్రామాల్లో ముందస్తుగా అప్రమత్తం చేశారు. అవసరం అయితే పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికార యంత్రాంగం తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తదితరులు మునిగిన పంటలను పరిశీలించారు. తహసీల్దార్ చిన్నారావు, ఎంపిడీఓ వెంకట నారాయణ, వ్యవసాయశాఖ అధికారి జోగిరాజుతో పాటు పలువురు మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఇప్పటి వరకూ మండల పరిధిలో 100 హెక్టార్లలో వరి పంట వరద నీటిలో మునిగినట్లు వ్యవసాయ అధికారి జోగిరాజు తెలిపారు. కాలువలకు గండ్లు పడే ప్రమాదం ఉన్న ప్రదేశాల్లో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మట్టి బస్తాలను సిద్ధం చేశారు.

# అమరావతిలో హ్యాపీ నెక్స్ట్ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**రాజధాని పరిధిలో నివాస సముదాయాల ప్రాజెక్ట్ హ్యాపీనెస్ట్‌కు సవరించిన అంచనాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.930 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అనుమతిని మంజూరు చేసింది. ఈ మేరకు పనులను ప్రారంభించేందుకు సిఆర్డీయే సిద్ధమైంది. ప్రాజెక్ట్‌పై పడే రూ.216.61 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి ఇచ్చేందుకు గతంలో సిఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సిఆర్డీయే అథారిటీ సమావేశంలో ఆమోదం తెలియచేసింది.

సిఆర్‌డియే అథారిటీ సమావేశంలో ప్రాజెక్ట్ నిర్మాణానికి అయ్యే అదనపు వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో హ్యాపీనెస్ట్ పనులు చేపట్టక పోవడంతో రూ.216 కోట్లకు పైగా ప్రాజెక్ట్ వ్యయం పెరిగింది. ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు వీలుగా టెండర్లను సీఆర్డీయే జ్యుడీషియల్ ప్రీవ్యూకి పంపించింది. ఈ మేరకు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం త్వరలో సిఆర్డీయే టెండర్లను పిలువనుంది. 12 టవర్లుగా జీ ప్లస్ 18 ప్రాతిపదికన నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం 1200 ఫ్లాట్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# వేనాడు దీవిలో ఘనంగా అల్లాతాత గంధోత్సవం

## - భారీగా తరలివచ్చిన జనం - పులికాట్ సరస్సులో వాహనాల బారులు
## - పటిష్టమైన పోలీసు బందోబస్తుతో ఉత్సవం



**తడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** శతాబ్ధాల చరిత్ర కలిగిన తడ మండలం వేనాడు దీవిలో మంగళవారం గంధోత్సవం ఘనంగా ముగిసింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వేనాడు దర్గాకు విశేష ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ షేక్ దావూద్‌షావలి అల్లాతాతగా పూజలందుకుంటున్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ఈ దర్గాకు సాధారణ రోజుల్లోను జనం తండోపతండాలుగా వస్తున్నారు. ఈసారి మంగళవారం 29వ గంధోత్సవం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు వాయువ్య దిశలో, పులికాట్ సరస్సు మధ్యలో వేనాడు దీవి ఉంది. సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గం నుంచి అటకానితిప్ప చీలురోడ్డు ద్వారా వేనాడు దీవికి భక్తులు చేరుకున్నారు. వన్యమృగసంరక్షణ చట్టం వల్ల వేనాడు దీవికి ఇప్పటికీ మంచి రహదారి నిర్మించలేకపోతున్నారు. ఈసారి కూడా గతుకుల రోడ్డు ప్రయాణం తప్పలేదు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, జీపులు ఎక్కువగా వచ్చాయి. వీటికితోడు దూరప్రాంతాల నుంచి ఖరీదైన వాహనాలు కూడా ఈ మార్గం బాట పట్టాయి. వేనాడు దీవి ప్రధాన గ్రామానికి కొంతదూరంలో అటవీ ప్రాంతాన చిన్నచిన్న గుబురు మొక్కలు, ఇసుక మధ్య ఏర్పడిన ఈ అల్లాతాత సమాధిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. 144 అడుగుల పొడవైన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమాధి ఇక్కడ ఉంది. ఎందరో విఐపిలు, సినీ నేపథ్యం కలిగిన వారు ఈ సమాధి, దర్గాల వద్ద మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా మారింది. మంగళవారం అదే రీతిలో అనేకమంది ప్రముఖులు వచ్చి బాబాను దర్శించుకున్నారు. వేనాడు దీవిలోని హిందువులు దగ్గరుండి గంధోత్సవం జరిపించారు. ముజావర్లు, ముస్లిం మతపెద్దలు వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్నారు. దర్గాను విద్యుద్దీపాలంకరణలతో అందంగా అలంకరించగా, గ్రామస్థులు కూడా ఇది తమ పండుగగా భావించి వారికి తోచిన విధంగా తమ ఇళ్లను, వీధులను అలంకరించుకున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వినోదం కోసం ఖవ్వాలి కార్యక్రమాలు, మేళతాళాలు, భజంత్రీలు వంటివి ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దుపోయే దాకా ఇక్కడ పలువురు ప్రముఖులు వస్తున్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పెద్దసంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్యశిబిరాలు, అన్నదాన శిబిరాలు గ్రామస్థుల, దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడంలో పలువురి సహకారం తీసుకున్నారు. ఈసారి హుండీలో మాత్రమే మొక్కులు నగదు చెల్లించాలని, ఎవరికీ నగదు ఇవ్వవద్దని గ్రామపెద్దలు బోర్డుల ద్వారా తెలియజేశారు. ఆ మేరకు ఇక్కడ హుండీలలో చకచకా నగదు వేస్తున్నారు.

ఈ మొత్తాన్ని దర్గా అభివృద్ధికి వెచ్చిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.



పిసిసి ఉపాధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది గుర్నాథంను సత్కరిస్తున్న దృశ్యం

# పిసిసి ఉపాధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది గురునాథం నియామకం

పిసిసీ ఉపాధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది, బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు వివి గురునాథంను నియమిస్తూ ఎఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆ నియామకపు ఉత్తర్వులు ఆయనకు అందాయి.రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సూరాబత్తుల మల్లేశ్వరరావు,సీనియర్ న్యాయ వాదులు పడవల ఏడుకొండలు, రాజశేఖర్, గుంటూరు న్యాయవాది విజయానంద్,సురేష్ తదితరులు ఆయనను సత్కరించారు.

# వరద బాధితులకు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పరామర్శ

**కుప్పం,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** విజయవాడ నగరం పరిధిలో ఉన్న 30వ డివిజన్ బుడమేరు వాగు, కోడూరు వారి వీధిలో వరద ముంపు ప్రాంతాల్లో మంగళవారం తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. ఈసందర్భంగా నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి జరిగిన వరద నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో తక్షణం పారిశుధ్య పనులు చేపట్టాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ఇళ్ల వద్ద ఉన్న మురుగునీరు తక్షణం తొలగించాలన్నారు. అలాగే అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేయాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన ప్రజలకు ఆయన ధైర్యం చెప్పారు. సిఎం చంద్రబాబునాయుడు తప్పకుండా బాధిత కుటుంబాలను ఆదుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న నిత్యావసరాల రేషన్ కిట్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బాధిత ప్రజలకు ప్రభుత్వం తరపున యుద్ధప్రాతిపదికన నిత్యావసరాలు అందించాలని, అలాగే వరద నష్టపరిహారం సైతం బాధితులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాల్లో వరదల కారణంగా పేరుకుపోయిన బురద మట్టిని తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను సూచించారు.




పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

# వరద బాధితులకు విరాళాలు

## సిఎం చంద్రబాబుకు 1.50కోట్ల చెక్కు అందజేత

### - వరద బాధితులకై ఎపి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ విరాళం !!

**కుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** విజయవాడ నగరం పరిసర ప్రాంతాల్లో వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఎపిపిఇఎంఎ) ముందుకు వచ్చి తమ ధాతృత్వాన్ని చాటుకుంది. ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా రూ 1.50 కోట్ల రూపాయల చెక్కును ఎపి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ అధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు విద్యాసాగర్ అందజేశారు. భారీ విరాళాన్ని అందజేసిన అసోసియేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా భారీ వర్షాలకు విజయ వాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయని దీంతో తమవంతుగా బాధిత ప్రజలను ఆదుకునేందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు తమ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించినట్లు పేర్కొన్నారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సాయం అందించడంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే ముందున్నాయన్నారు.



సిఎం చంద్రబాబునాయుడుకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, విద్యాసాగర్ తదితరులు

## విద్యుత్ ఉద్యోగుల ఒకరోజు జీతం రూ.10,61,81,614 వరద బాధితులకు విరాళం

### - సిఎం సహాయ నిధికి విరాళ మొత్తం చెక్కును చంద్రబాబుకు అందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితులకు ఇంధనశాఖలోని అన్ని విభాగాలు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.ఎన్టీఆర్ కలెక్టరేట్లో మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల ఒకరోజు జీతం రూ.10,61,81,614 సీఎం సహాయ నిధికి అందజేత. గత పది రోజులుగా విజయవాడ నగరంలో వరదలవల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రిచంద్రబాబుఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ బాధితులకు అండగా నిలబడుతూ పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడారు. రాత్రింబవళ్ల అనే తేడా లేకుండా ముఖ్యమంత్రి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తూనే తమ సేవలు అందిస్తున్నారు. 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్దరణ చేయడం జరిగింది. విద్యుత్ ఉద్యోగులు ఒకరోజు జీతం 10 కోట్ల 21 లక్షల 18 వేల 694 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం మంచి పరిణామం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలకు గుర్తింపు వచ్చింది.

## ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి ఒక రోజు వేతనం విరాళంగా ఇచ్చిన ఐఎఎస్ అధికారులు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సీఎం వరద సహాయక నిధికి ఐఎఎస్ అధికారులు ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందజేసారు. విరాళానికి సంబంధించిన అధికృత అంగీకార పత్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ చేతుల మీదుగా విజయవాడ కలెక్టరు కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడికి అందజేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎఎస్ అధికారులు ఆర్‌పి సిసో డియా. బుడితి రాజ శేఖర్, సాయిప్రసాద్, మువ్వల తిరుమల కృష్ణ బాబు, విజయానంద్, వీరపాండ్యన్. జి.సృజన తదితరులు పాల్గొన్నారు.



వరద సహాయ నిధికి విరాళాన్ని అందిస్తున్న ఐఎఎస్ అధికారులు

## వరద బాధితులకు సర్వేపల్లి పారిశ్రామికవేత్తల రూ.3 కోట్ల విరాళం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వరద బాధితులను ఆదుకునేందుకు నెల్లూరు జిల్లా సర్వేపల్లి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. మాజీ మంత్రి సోమిరెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గం నుంచి రూ.3 కోట్ల విరాళం అందించారు. జెమినీ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్ సీఎం సమాయ నిధికి రూ.2 కోట్ల విరాళాన్ని అందించగా పామాయిల్ పారిశ్రామికవేత్తలు రూ.50 లక్షల చొప్పున విరాలం ఇచ్చారు. విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించారు.

## వరద బాధితులకు మెడికల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో మీడియాతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం అందించి మాట్లాడుతూ వయసును కూడా లెక్క చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం అహర్నిశలు శ్రమ పడుతున్నారు. నావంతుగా వరద బాధితుల కోసం రూ10 లక్షల విరాళం అందిస్తున్నాను. అలాగే ప్రతి ఒక్కరూ కూడా మీకు తోచింది సాయం చేయడంఇ. వరద బాధితుల కోసం ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోంది. ఇలాంటి సమయంలోనే మనందరం ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయం ఎవరి స్తోమతను బట్టి వరద బాధితుల కోసం సాయం చేసేందుకు లక్షలాదిగా తరలి వచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధికి సాయం అందించాలన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎక్సైజ్‌శాఖ రూ.1.14కోట్లు విరాళం అందజేత

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ వరదలు ముంచెత్తాయి. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు వరదలు వలన అపార నష్టం జరిగింది. అంచనా వేస్తుంటే నష్టం పెరిగిపోతూనే ఉంది. ఓ వైపు ప్రజల ఆస్తులు వాహనాలు పంటలు విద్యుత్ వ్యవస్థ రవాణా వ్యవస్థ మున్సిపల్ వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ ఇలా అనేక రకాలుగాభారీ నష్టాన్ని చవిచూడాల్సిన వచ్చింది.వారికి అండగా నిలుస్తూ దాతలు ముందుకు వస్తున్నారు. సినీ రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు సంఘాలు రాజకీయ పార్టీలు వ్యక్తులు సంస్థలు సపీఎం సహాయ నిధికి విరాళాలు ఇస్తున్నారు. ఇక ఈ రోజు కూడా సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు వస్తున్నాయి.ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జేఏసీ తమ వంతు సాయంగా వరద సాయం అందించారు. ఎక్సైజ్ ఉద్యోగులు మా శాఖ నుంచి రూ.2.70 కోట్ల మేర వరద బాధితులకు సాయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు అందించారు. మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో సీఎం చంద్రబాబును కలిశారు. రూ.1.14కోట్లుకుపైగా భారీగా వరద సహాయాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వరదల్లో విద్యుత్ ఉద్యోగులు కష్టపడి పని చేశారు. విద్యుత్ పునరుద్దరించడంలో విద్యుత్ ఉద్యోగులు అద్భుతంగా పని చేశారు. వరద బాధితులకు సేవలతో పాటు వరద సాయం కింద ఒక్క రోజు జీతాన్ని ఇచ్చారు. చంద్రబాబు పడుతున్న కష్టానికి ఊడతా భక్తిగా విద్యుత్ ఉద్యోగులూ చేయూనిచ్చారని పేర్కొన్నారు.




సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎక్సైజ్‌శాఖ పక్షాన భారీ విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# దసరా ఉత్సవాల నిర్వహణపై రెండురోజుల్లో ప్రణాళికలందించండి: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 10, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరగబోయే దసరా ఉత్సవల ఏర్పాట్లకు సంబంధించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు ఇతర ఉన్నతాధికారులతో ఈ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితంగా సౌకర్యవంతంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కొండపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన కార్యాచరణను రెండు రోజుల్లో పూర్తి చేసుకుని తనకు అందించమని అధికారులను ఆదేశించారు. శ్రీ అమ్మవారికి జరిగే దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. దుర్గమ్మ ఆలయంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు, దేవదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగాధికారులు, ఇతర అధికారులతో కలిసి నిర్మాణంలో వున్న రిటైనింగ్ వాల్‌ను పరిశీలించారు. ఇటీవల వరదల సమయంలో కొండరాళ్ళు విరిగిపడి కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను పరిశీలించారు. అనంతరం కొండపై ఓం టర్నింగ్ పాయింట్ వద్ద జరుతుగున్న రాక్‌ఫాల్ మిటీగేషన్ పనులను పరిశీలించారు. పవిత్ర కృష్ణమ్మకు పంచ హారతులు కార్యక్రమాన్ని పున: ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లుచేయాలని శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఆయన దుర్గాఘాట్ వద్ద పంచహారతులు జరగాల్సిన ప్రదేశాన్ని ఆలయ అధికారులు, వైదిక కమిటీ, పండితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పంచహారతులు ప్రారంభించడానికి వీలుంటుందన్నారు.



దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష చేస్తున్న మంత్రి ఆనం


రజతోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

# రామకృష్ణ మఠం సేవలు ఎనలేనివి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** యువత వ్యక్తిత్వ వికాసానికి శీల నిర్మాణానికి రామకృష్ణమఠం అందిస్తున్న సేవలు ఎనలేనివని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. మంగళవారం దోమలగూడలోని రామకృష్ణ మఠంలో అంతర్జాతీయ వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ రజతోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక, విజ్ఞానజ్యోతులు వెలిగించేందుకు రామకృష్ణ మఠం దశాబ్దాలుగా కృషి చేస్తోందని ప్రశంసించారు. నిరంతర అభ్యాసంతోనే పరిపూర్ణత సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. 1893 సెప్టెంబర్ 11న చికాగో విశ్వమత సభలో స్వామి వివేకానంద హిందూ ధర్మ గొప్పతనాన్ని చాటి చెప్పారని గుర్తు చేశారు. రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షులు స్వామి బోధమయానంద మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం సెప్టెంబర్ 11న హైదరాబాద్‌లో ప్రారంభించిన రామకృష్ణమఠంలో ఇప్పటి వరకు 20 లక్షల మందికి పైగా యువకులు వ్యక్తిత్వ వికాసం, శీల నిర్మాణం, యోగ, ధ్యానం, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్, మఠం జాతీయ ఉపాధ్యక్షులు స్వామి సుహితానంద, డెక్స్ టెంట్ గ్లోబల్ వ్యవస్థాపకులు శరద్ సాగర్, వి.వి.హెచ్. ఈ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల బారినపడి నగదు పోగొట్టుకున్నారు..

## ఇద్దరు బాధితులకు రూ. 1.09 కోట్ల అందజేత

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నగర సైబర్ క్రైం పోలీసులు ఇద్దరు సైబర్ బాధితులకు భారీ ఊరట కల్పించారు. వీరిద్దరు ఐటీవల సైబర్ నేరగాళ్ల బారిన పడి కోటిన్నర రూపాయలకు పైగా పోగొట్టుకున్నారు. దీనిపై ఇద్దరు బాధితులు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై విచారించిన పోలీసులు సైబర్ నేరగాళ్ల కాజేసిన నగదు నుంచి కోటీ తొమ్మిది లక్షల పది వేల రూపాయలను తిరిగి రాబట్టారు. ఇందులో మొదటి బాధితుడు కోటీ 22 లక్షల 26 వేల రూపాయలు పోగొట్టుకోగా అతనికి 80 లక్షల రూపాయలు దక్కాయి. రెండవ బాధితుడు 32 లక్షల పది వేల రూపాయలు పోగొట్టుకోగా అతనికి 29 లక్షల పది వేల రూపాయలు దక్కాయి. ఈ నగదును బాధితులకు సైబర్ క్రైం పోలీసులు అందజేశారు.



## జోయెటీస్ సామర్థ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** పశువైద్య రంగంలో ప్రపంచ దిగ్గజం జోయెటీస్ ప్రవేశంతో లైఫ్‌సైన్సెస్ రంగంలో హైదరాబాద్ కొత్త మైలురాయిని దాటిందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాయదుర్గంలో మంగళవారం జోయెటీస్ గ్లోబ్ సామర్థ్య కేంద్రాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. పశువులు, పెంపుడు జంతువుల ఔషదాలు, పోషకాల ఉత్పత్తిలో జోయెటీస్‌కు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉంది. ఆ సంస్థ ఇక్కడ 40వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సామర్థ్య కేంద్రాన్ని ఏర్పాటుచేసి బిజినెస్ ఆపరేషన్స్, డేటా మేనేజ్‌మెంట్ పరిశోధన, అభివృద్ధి లాంటి కార్యకలాపాలను నిర్వహిస్తుందని శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇటీవల తాము అమెరికా పర్యటన సమయంలో సిఎం రేవంత్‌రెడ్డి, తాను జోయెటీస్ యాజమాన్యంతో చర్చలు జరిపామని గుర్తు చేశారు. ఈ జిసిసి ద్వారా పెంపకదారులకు ఔషదాల సరఫరా, ఆరోగ్య నిర్వహణపై ఎప్పటికప్పుడు సూచనలు అందించి అవకాశం ఏర్పడుతుందన్నారు.


సాయుధ పోరాట యోధుల చిత్రాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న చాడ వెంకటరెడ్డి

# సాయుధ పోరాటంలో మట్టిమనుషులే ఉక్కు మనుషులయ్యారు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో మట్టి మనుషులే ఉక్కు మనుషులై పోరాడారని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కొనియాడారు. మంగళవారం రామ్‌కోఠిలోని సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రాలతో కూడిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దొరల దౌర్జన్యాలు, దురాచారాలు మితిమీరిన సమయంలో 1931లో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటాన్ని ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కాలంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కనుమరుగు చేసేందుకు కుట్ర చేశారని విమర్శించారు. పాఠ్య పుస్తకాలలో తెలంగాణ రైతాంగసాయుధ పోరాట చరిత్ర ఎక్కడా కనిపించదని, రావి నారాయణరెడ్డి పేరుతోని అంటే అప్పుడు ఆయనపేరును పొందు పరిచారని అన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ నిజాంజమీందార్లు, జాగీర్ దౌర్జన్యాలకు వ్యతి రేకంగా జరిగిన పోరాటంలో 4 లక్షలమంది అమరులయ్యారని గుర్తు చేశారు.

**నేటి నుంచి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, పోరాట కేంద్రాల్లో నేటి నుంచి ఈ నెల 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. ఈ మేరకు మంగళవారం హైదరా బాద్‌లోని మగ్దూమ్ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కార్యదర్శి వర్గం చేసిన తీర్మానాలను ఆయన మీడియాకు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు.

# అటవీ అమరవీరుల ప్రేరణతో వన్యప్రాణుల సంరక్షణకు ఉద్యమించాలి

## అడవుల నరికివేతను అడ్డుకునేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం

## అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** అడవుల సంరక్షణకై ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అటవీ సంపద పరిరక్షణకు, వన్య ప్రాణుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. దేశ రక్షణకు సరిహద్దుల్లో శత్రుమూకలతో పోరాడుతూ సైనికులు ప్రాణాలు అర్పిస్తుంటే అటవీ సంపద సంరక్షణకు ఉద్యోగులు ప్రాణాలు అర్పిస్తున్నారని పేర్కొన్నారు. జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అడవుల సంరక్షణకై ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మంత్రి కొండా సురేఖ అటవీ సంపద పరిరక్షణకు, వన్యప్రాణుల సంరక్షణకు అటవీ ఉద్యోగులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. మనిషి జీవితం అడవుల నుంచే ఆరంభమైంది, మానవ పరిణామ క్రమానికి అడవులు సాక్షీభూతంగా నిలిచాయన్నారు. మనిషి ఆదిమ మానవుడి నుంచి ఆధునిక మానవుడిగా రూపాంతరం చెందే క్రమంలో అడవులే ఆలవాలమయ్యాయని గుర్తు చేశారు. తల్లిగా చేరదీసిన అడవులతో మనిషికి ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడిందనీ, ఆ అనుబంధమే పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమించేలా వారిని ప్రోత్సహించిందని పేర్కొన్నారు. ప్రకృతి ప్రేమికులు అడవుల సంరక్షణకు తమ ప్రాణాలను అర్పించిన సంఘటనలు చరిత్రలో ఎన్నో నమోదయ్యాయనీ, అదే స్ఫూర్తితో నేటికీ ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ప్రకృతి ప్రేమికులు అటవీ సంపద రక్షణకు, అడవుల పునరుద్ధరణకు గొప్ప సంకల్పంతో పోరాడుతున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో విధి నిర్వహణలో భాగంగా 22 మంది అటవీ శాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమనీ, అడవుల సంరక్షణ కోసం వారు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ శాఖను బలోపేతం చేసే దిశగా అవసరమైన ఉద్యోగులు, సిబ్బంది నియామకంపై కసరత్తు చేస్తున్నదనీ, అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా, అడవుల నరికివేతను అడ్డుకునే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# తెలంగాణలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయం

## మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**వికారాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో అధికార పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో బీజేపీకీ సైతం అన్నే సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. వికారాబాద్ జిల్లా గురించి గతంలో ఉన్న నాయకులు అనేక మాటలు మాట్లాడారని, అభివృద్ధి మాత్రం చేయలేదని చంద్రశేఖర్‌రావుతోపాటు అన్న ఒక పార్టీతో తమ్ముడు ఒక పార్టీలో ఉన్న వ్యక్తులు ప్రాంతానికి అన్యాయం చేశారని మండిపడ్డారు. రఘునందన్ హైడ్రా గురించి మాట్లాడితే.. రేవంత్‌రెడ్డికి సపోర్ట్ చేస్తుండని, బీఆర్ఎస్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, తాను ఎవరికి వత్తాసు పలకనని దేశం కోసం ధర్మం కోసం మాట్లాడతానని అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీజేపీ గెలిస్తేనే ఈ దేశం క్షేమంగా ఉంటుందని, అందుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరు వెయ్యి మంది లక్ష్యంగా పెట్టుకుని సభ్యత్వం చేయించాలని తెలిపారు. అనంతరం అనంతగిరిలోని శ్రీ అనంతపద్మనాభ స్వామిని బీజేపీ నాయకులతో కలిసి ఆయన దర్శించుకున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

# గణేశుని మండపంలో సైబర్ నేరాలపై అవగాహన

## నిర్వాహకులపై టిజిఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రశంసలు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరూ సైబర్ మోసాల బారిన పడుతున్నారు. ఈ మోసాల నుంచి ఎలా బయట పడాలి అనే అంశాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన కలిగించేందుకు సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ యువ కిరణం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మండపం డెకరేషన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధిత వివరాలను ఫోటోల రూపంలో ప్రచురించారు.

టిజిఆర్టీసీ ఎండి సజ్జన్నార్ ఇందుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఈ విషయంపై ఆయన ట్వీట్ చేస్తూ సైబర్ నేరాలపై అవగాహన కలిగిస్తూ వినూత్న ఆలోచనతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం, భక్తి భావంతో పాటు సమాజ హితం ఎంతో ముఖ్యమని ఈ అసోసియేషన్ గుర్తించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. సైబర్ నేరాలు రోజురోజూకూ పేట్రేగి పోతున్నాయనీ, అమాయకులను మోసగాళ్లు మాయమాటలతో కోట్లల్లో కుచ్చు టోపి పెడుతున్నారన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా సజ్జన్నార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# తెలుగు 'జ్ఞానపీఠం' అధిరోహించిన విశ్వనాథ

## జయంతి సభలో కవిసమ్రాట్ విశ్వనాథ కవితావైభవాన్ని ఆవిష్కరించిన వక్తలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 10, ప్రభాత వార్త:** తెలుగునాట తొలి జ్ఞానపీఠ అవార్డుగ్రహీత కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అని వక్తలు కీర్తించారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జయంతి సందర్భంగా ప్రొఫెసర్ మాడ్గుల ప్రఫుల్ల రచించిన 'శ్రీమద్రామాయణ కల్ప వృక్షము-రసాను శీలనము' గ్రంథావిష్కరణ సభ మంగళవారం సాయంత్రం నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో దర్శనం సంపాదకులు మరుమాముల వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా మహామహోపాధ్యాయ ప్రాచార్య శలాక రఘునాథశర్మ, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వల్లూరి రామచంద్రమూర్తి హాజరై ఈ ఆధ్యాత్మిక గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము-రసానుశీలనము' సత్యాన్వేష గ్రంథం ఇది అన్నారు. నిర్గుణో పాసనతో గ్రంథ రచనను ప్రారంభించారన్నారు. ప్రతి ఒక్కరు గ్రంథాన్ని చదవాలన్నారు.

గౌరవ అతిథులుగా ఆధ్యాత్మికవేత్త, రచయిత డాక్టర్ అనంతలక్ష్మి, శృంగేరి ఆస్థాన పౌరాణికులు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్‌శాస్త్రి, శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలా నంద ప్రసాద్, విఖ్యాత పౌరాణికులు మల్లాది రామ నాథశాస్త్రి, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ మనవడు విశ్వనాథ సత్యనారాయణ, విశ్వనాథ రచనల పరిశోధకులు ఆచార్య ఎన్.వేణు విశ్వనాథ కవితా వైభవాన్ని వివరించారు. ప్రాచార్య పద్మావతమ్మ, శంకరమఠం ధర్మాధికారి కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రంథాన్ని మరుమాముల దత్తాత్రేయ శర్మ నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం శంకరమఠం మేనేజర్ మడకశిర శ్రీకం సత్యప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో ప్రొఫెసర్ మాడ్గుల ప్రఫుల్ల రచించిన 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము-రసానుశీలనము' గ్రంథాన్ని ఆవిష్కరించిన దృశ్యం. చిత్రంలో ఆచార్య శలాక రఘునాథశర్మ, ఎన్. అనంతలక్ష్మి, ఎం.వెంకటరమణశర్మ, ఆచార్య ఎస్.వేణు, ఎన్.అనంతకృష్ణ తదితరులు

# హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

## ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం: బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని, తీర్పును స్వాగతిస్తున్నామని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి వేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు నాలుగువారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించిందన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని గతంలో కోర్టులో పిటిషన్ వేశామన్నారు. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లను వెంటనే స్పీకర్ ముందు ఉంచాలని స్పీకర్ కార్యదర్శిని ఆదేశిస్తూ నాలుగు వారాల్లో తేల్చాలంటూ తీర్పునివ్వడం ప్రజాస్వామ్యంలో చారిత్రాత్మకమైందన్నారు. హైకోర్టు తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ తీర్పును స్వాగతించడం మంచి పరిణామం అన్నారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డికి, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే దృషికి తీసుకెళ్లి తీర్పును గౌరవించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి పిసిసి చీఫ్‌గా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలు పార్టీ మారితే వారి ఇళ్ల ముందుకు చావు డప్పు కొట్టమన్నారు. ఆయనే ఇప్పుడు ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో అనైతికంగా చేర్చుకుంటున్నారు. ఇది ఎవంత వరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఆర్ఆర్ కాంగ్రెస్ అనేలా ఉంది. ఏఐసిసి నిర్ణయానికి విరుద్ధంగా ఆర్ఆర్ కాంగ్రెస్ నడుచుకుంటున్నట్లుగా అన్నిపిస్తుందన్నారు. పిఏసి చైర్మన్ విషయంలో సంప్రదాయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుందన్నారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పద్దుల కమిటీ, ప్రభుత్వం ఖర్చు పెట్టే ప్రతి పైసా గురించి, తప్పుడు లెక్కల గురించి ప్రశ్నించే పిఏసి కమిటీ. ఎప్పుడు కూడా ప్రతిపక్షానికి ఇవ్వడం జరుగుతుందని, కానీ ఆ ఆనవాయితీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అన్నారు.

హైడ్రా ఆరంభ శూరత్వమే తాము ముందుగానే చెప్పామని, కావాలనే హైడ్రా కోరలను ముఖ్యమంత్రి పీకేశారన్నారు. కుటుంబ ప్రెషన్స్, ఓవైసికి భయపడి హైడ్రాపై సిఎం వెనక్కి తగ్గారు. హైడ్రా వెనుక వందల కోట్లు చేతులు మారాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దినదినగండంగా మారిందన్నారు.

# అక్రమ ఔషధాల తయారీపై డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అక్రమ ఔషధ తయారీపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో నిర్వహించిన దాడుల్లో ఎలాంటి అనుమతి లేకుండా తయారు చేస్తున్న రూ.65,000 విలువైన గ్లైకోరిల్ కాఫ్ సిరప్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు ఐడిఎ కూకట్‌పల్లిలో నిర్వహించిన దాడుల్లో ఎలాంటి అనుమతి లేకుండా గ్లైకోరిల్ కాఫ్ సిరప్‌ను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ డ్రగ్‌ను అధికారికంగా తయారు చేయడానికి డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి లైసెన్స్ పొందిన వారు మాత్రమే అర్హులు కాగా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు 100 మి.లీ.ల 635 గ్లైకోరిల్ కాఫ్ సిరప్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులు ప్రశాంత్ నగర్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ శ్రీబిందు, కూకట్‌పల్లి డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సహజ ఆధ్వర్యంలో జరిగాయి. కాగా అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ఔషధాలు తయారు చేసినా వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ వివి కమలాసన్ రెడ్డి హెచ్చరించారు.



# రక్తదానానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలి

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** యువత స్వచ్ఛందంగా బ్లడ్ డొనేషన్‌కు ముందుకు రావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో 180వ వరల్డ్ వైఎంసిఎ మూవ్‌మెంట్, 100వ ఇండియాస్ ఒలింపిక్ జర్నీని పురస్కరించుకుని వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఇంట ర్నేషనల్‌ల సంయుక్త ఆధ్వర్యంలో థలసీమియా, క్యాన్సర్, హెచ్ఐవి బాధితుల కోసం ఈనెల 14న నిర్వహించనున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో స్వచ్ఛందగా బ్లడ్ డొనేషన్ చేయడానికి యువత ముందుకు రావాలనీ, దీని ద్వారా థలసీమియా, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఎంతగానో మేలు చేసినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహణ కన్వీనర్ సుజీవ్, జవహర్ కెన్నడి, డా.నవీన్, డా.జాసన్, జేమ్స్, డేవిడ్ పాల్గొన్నారు.


షాద్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

# యూట్యూబ్, సోషల్ మీడియా లేకపోతే మీ గెలుపెక్కడిది?

## షాద్‌నగర్‌లో సిఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్య

**షాద్‌నగర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి యూట్యూబర్లు, సోషల్ మీడియా తీరుపై అసహనంతో మాట్లాడుతున్నారని, వాటిని అడ్డం పెట్టుకునే అధికారంలోకి వచ్చారన్న విషయం మరిచిపోరాదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం ఆయన జడ్చర్ల వెళ్తూ.. షాద్‌నగర్‌లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. యూట్యూబర్లపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రభుత్వ బండారాన్ని బయటపెడుతున్న సోషల్ మీడియా రంగాలను తట్టుకోలేక వాటిపై అక్కసుతో మాట్లాడడం భావ్యం కాదని హితవు పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ సహకార చైర్మన్ రాజా వరప్రసాద్, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఉంటున్న నైజీరియన్ పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :** దేశంలో అక్రమంగా వుంటూ అసాంఘీక కార్యకలాపాల కు పాల్పడుతున్న నైజీరియాకు చెందిన ఇకెజి ఇన్నోసెంట్ ఎం డుకా (56) అనే వ్యక్తిని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎండుకా 2009లో భారత్‌లోకి టూరిస్ట్ వీసాపై ముంబాయి వచ్చి కొంతకాలం స్రాప్ వ్యాపారం చేశాడు. అనంతరం 2014లో తమిళనాడుకు మకాం మార్చి టీ షర్ట్‌ల వ్యాపారం చేసి ఈ ఏడాద హైదరాబాద్‌కు వచ్చాడు. నగరం లోని పంజాగుట్టలో ఇతను అక్రమంగా వుంటున్న విషయాన్ని పోలీసులు తెలుసుకుని అరెస్టు చేశారు. ఇతని వద్ద వున్న పత్రాలను పరిశీలించి అన్నీ తప్పుడువని తేల్చారు. నిందితుడిని బలవంతంగా నైజీరియాకు ముంబాయి మీదుగా తరలించారు. దీనిపై ఢిల్లీలోని నైజీరియా దేశ రాయబార కార్యాలయానికి సమాచారం అందించారు. ఇ టువంటి వ్యక్తులు ఇంకా ఎవరైనా వుంటే పోలీసులకు సమాచారం అందించాలని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి సుధీంద్ర కోరారు.

# కెసిఆర్, కెటిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సకలజనుల రిపోర్టు బయటపెట్టాలి

## రూ.150 కోట్లు సిఎం రిలీజ్ చేస్తే రెండునెలలలో కులగణన పూర్తి: పిసిసి మాజీ అధ్యక్షుడు విహెచ్


మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సకల జనుల సర్వే రిపోర్టును కెటిఆర్, కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బయటపెట్టాలని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సకల జనుల రిపోర్టును చీఫ్ సెక్రటరీకి ఇవ్వాలని ఆయన కోరారు. విహెచ్ మాట్లాడుతూ కులగణన వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆయన సూచించారు. సిఎం రూ.150కోట్లు కేటాయించితే బిసి కులగణన రిపోర్టు రెండు నెలలలోవస్తుందని ఆయన వివరించారు. బిసి కులగణన కంప్లీట్ అయ్యాక సర్పంచ్ ఎన్నికలు వస్తే బడుగులకు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం సకల జనుల సర్వే చేసింది కానీ ఇప్పటివరకు అ రిపోర్టును బయటపెట్టలేదు. బిసి గణనకు ఆ రిపోర్టు ఇస్తే ఉపయోగపడుతుంది. బిసి కులగణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని విహెచ్ అన్నారు. మూడు నెలలో కులగణన రిపోర్టు ఇవ్వాలని కోర్టుకూడా చెప్పింది అని హన్మంతరావు గుర్తుచేశారు. బిసి కమీషన్ వచ్చింది 90శాతం ప్రజలకున్యాయంచేయాలనేది రాహుల్‌గాంధీ భావన అని విహెచ్ వివరించారు.కులగణ కోసమే దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ పాదయాత్ర చేశారని ఆయన అన్నారు.

# 'వెట్టైయాన్ -ది హంటర్' నుంచి లిరికల్ సాంగ్

మెరుపై వచ్చిండే..
మడత పెట్ట వచ్చిండే.. మనసు పెట్టి వచ్చిండే.. అంటూ పక్కా మాస్ బీట్‌తో అమ్మాయి పాడే పాట వింటూంటే అందరూ స్టెప్పులేయాలనిపిస్తోంది. ఇంతకీ అంతలా అందరినీ మడత పెట్టేలా వచ్చిందెవరో తెలుసుకోవాలంటే 'వెట్టైయాన్ - ది హంటర్' సినిమా చూసేయాల్సిందేనంటున్నారు మేకర్స్. సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'వెట్టైయాన్- ది హంటర్'. 'వెట్టైయాన్ - ది హంటర్' సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. టి.జె. జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్‌సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికతో రాబోతున్న నాలుగో సినిమా 'వెట్టైయాన్- ది హంటర్'. పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు ఫుట్ ట్యాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిందర్ నాలుగోసారి రజినీకాంత్ వేట్టైయాన్ సినిమాకు మ్యూజిక్ అందిస్తున్నారు. 'మనసిలాయో' అంటూ సాగే ఈ పాట వింటుంటే ఎనర్జిటిక్ బీట్‌తో సాగుతుంది. రజినీకాంత్, మంజు వారియర్ మధ్య వచ్చే పాట అని తెలుస్తుంది. అలాగే ఇందులో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ సైతం స్టెప్పులేస్తూ కనిపించటం విశేషం. సూపర్‌స్టార్ ఇమేజ్‌కు తగ్గట్టు ఆయన అభిమానులు సహా అందరినీ దృష్టిలో పెట్టుకుని అనిరుధ్ మరోసారి తనదైన పంథాలో బాణీలను అందించినట్లు 'మనసిలాయో' అనే పాటను వింటుంటే తెలుస్తోంది సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీనివాస్ మౌళి రాసిన పాటను నకేష్ అజీజ్, అరుణ్‌కౌండిన్య, దీప్తిసురేష్ పాడారు. ఆసక్తికరమైన మరో విషయమేమంటే ఈ పాట వెర్షన్‌కోసం లెజెండ్రీ ప్లే బ్లాక్ సిర్ మలేషియా వాసుదేవన్ వాయిస్‌ను ఏఐలో క్రియేట్ చేసి ఇందులో ఉపయోగించటం విశేషం. రజనీ కాంత్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమి తాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు.



# 'కుబేర' పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ - అవార్డ్- విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్ - వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్‌రోల్స్‌తో సహా రష్మికమందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ధనుష్, నాగార్జున కనిపించిన ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా యూనిట్ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ పోస్టర్ ధనుష్, నాగార్జున పోషించిన పాత్రల మధ్య ఉన్న డిఫరెన్సెస్ చూపిస్తుంది. ధనుష్ పాత్ర మ్యాసీ హెయిర్ గుబురు గడ్డంతో కనిపించగా, నాగార్జున లుక్ మోడరన్ అవుట్ ఫిట్స్‌లో స్టయిలీష్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ సినిమా థీం కోర్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ సినిమా నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో జిమ్ సర్భ్ కీలకపాత్ర పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి. అమిగోస్ క్రియేషన్స్ ప్రవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. కుబేర చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.




శ్రీలీల నయా లుక్

# 'మత్తువదలరా2' ఫన్, థ్రిల్ మూవీ

బ్లాక్‌బస్టర్ మత్తువదలరాకు సీక్వెల్ 'మత్తువదరా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ లీడ్ రోల్‌లో తన సైడ్‌కిక్‌గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీసింహ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**'మత్తువదలరా2'కు ఎలా ప్రీపరేషన్ జరిగింది?** చాలా బాగా జరిగింది. గెటప్పు, క్యారెక్టర్ స్టయిలింగ్ మారింది. 'హీ' టీం ఏజెంట్స్‌గా చూపించాం. ఫస్ట్ పార్ట్‌కన్నా యాక్షన్ సీన్స్ ఎక్కువగా వుంటాయి. **మత్తువదలరా2 ఆలోచన మొదటి నుంచి ఉందా?** రిలీజెయ్యాక హిట్ అయిన తర్వాత సీక్వెల్ చేద్దామని నాకు, చెర్రీకి వుండేది. డైరెక్టర్ రితిష్‌లాస్ట్ ఇయర్స్ స్క్రిప్ట్ రాయడం స్టార్ట్ చేశారు.
**పార్ట్ వన్ పెద్ద హిట్ అయ్యింది కదా .. రెండో పార్ట్ అంచనాలు విషయంలో ఒత్తిడి తీసుకున్నారా?** సినిమా హిట్ అయ్యిందని పార్ట్ 2 తీస్తే ఖచ్చితంగా ఒత్తిడి వుంటుంది. కానీ డైరెక్టర్ రితిష్‌కి ఈ కథ ఫస్ట్‌పార్ట్‌కి మ్యాచ్ అయ్యేలా ఆర్గానిక్‌గా వచ్చింది. అందుకే నేచురల్‌గా అంతా సెట్ అయ్యింది. ఈ క్రెడిట్ అంతా డైరెక్టర్‌దే.
**రిలీజ్ టైంకే సినిమా బయటికి వచ్చింది? అంతకు ముందు అంత సైలెంట్‌గా వుండటానికి కారణం?** ఇదొక కొత్త స్ట్రాటజీలా అనుకున్నాం. అనౌన్స్ చేస్తే బజ్ వస్తుంది. ఫస్ట్ పార్ట్ హిట్ కాబట్టి ఆడియన్స్ ఎక్స్‌యిట్ అవుతారు. అయితే సినిమా పూర్తయి విడుదలకి వచ్చేసరికి దానిపై బజ్ తగ్గొచ్చు. ఎక్స్‌యిట్మెంట్ పలచబడకముందే వేడివేడిగా వండి చేయాలనే ఉద్దేశంలో ఇలా చేశాం. ఇప్పుడున్న బజ్ చూస్తుంటే మా స్ట్రాటజీ వర్క్ అయిందనిపించింది.
**ప్రభాస్ ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏమిటి?**
చాలా ఎంజాయ్ చేశారు. టీజర్ ట్రైలర్ సాంగ్ చూసి చాలా ఎక్స్‌యిట్ అయ్యారు. ఆయనకు జెన్యూన్‌గా నచ్చితేనే అంతటైం స్పెండ్ చేస్తారు. **ఫారియాతో వర్క్ చేయడం గురించి?** పారియా ఫన్నీ క్యారెక్టర్స్‌కి బాగా సెట్ అవుతుంది. నేచురల్‌గా తనలో ఫన్ వుంటుంది. ఇందులో తన పాత్ర యాక్షన్ కూడా వుంది. ఈ క్యారెక్టర్‌కి ఫారియా యాప్ట్. ఈ సినిమాలో తను సాంగ్ రాయడంతోపాటు కొరియోగ్రాఫ్ చేసింది. అది ప్రమోషన్స్‌కి బాగా యూజ్ అయ్యింది. **ఇది మర్డర్ మిస్టరీనా .. డ్రగ్స్ బ్యాక్ డ్రాపా?** ఫస్ట్ పార్ట్‌లో మర్డర్ ఎవరు చేశారు అనే ట్రాక్‌తో పాటు డ్రగ్స్ టాక్ వుంటుంది కదా.. ఇందులో కూడా ఆ రెండిటితో పాటు ఇంకొన్ని లేయర్స్ యాడ్ అవుతాయి. **మ్యూజిక్‌లో ఎక్స్‌పర్మెంట్ చేస్తున్నారా?** ఫన్ పార్ట్ ఎంత హిట్ అయ్యిందో దాని బీజీఎంకి కూడా అంత మంచి పేరు వచ్చింది. సెకండ్ పార్ట్‌కి కూడా అలానే వస్తుందనే నమ్మకం వుంది.

# 'ఒఎంజి ప్రొడక్షన్స్' స్పెషల్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్‌కు పలు సూపర్ హిట్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ వీఎన్ ఆదిత్య కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏ యూ అండ్ ఐ సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా కీలక పాత్రలో నటిస్తున్నారు. కేథరీన్ ట్రెసా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు బర్త్‌డే విశెష్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో కేథరీన్ ట్రెసా అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలతో స్ట్రాంగ్ కంటెంట్‌తో ఈ సినిమాను దర్శకుడు వీఎన్ ఆదిత్య రూపొందిస్తు న్నారు. ఈ చిత్రంలో ఎంతో మంది దేశ, విదేశాల కొత్త నటీనటులకు అవకాశం కల్పిస్తున్నారు. అమెరికన్స్, స్పానిష్ పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్, తమిళ్, కన్నడ, తెలుగు ఆర్టిస్టులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించనున్నారు. ఈసినిమానుయూఎస్‌లోని డల్లాస్‌లో చిత్రీకరిస్తారు. త్వరలో ఈ థ్రిల్లర్ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు. నటీనటులు: కేథరీన్ ట్రెసా, తదితరులు. టెక్నికల్ టీమ్: బ్యానర్: ఓ.ఎం. జీ ప్రొడక్షన్స్, సమర్పణ: ఏయు అండ్ ఐ : పీఆర్‌ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్) నిర్మాత: డాక్టర్ మీనాక్షి అనిపిండి, రచన: పద్మావతి మల్లాది, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: డాక్టర్ వీఎన్ ఆదిత్య.




# 'క' మలయాళం థియేట్రికల్ రైట్స్ దుల్కర్ సల్మాన్ సొంతం

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ 'క' సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్, టీజర్‌తో పాటు వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. 'క' సినిమా గురించి వస్తున్న పాజిటివ్‌టాక్ ఇతర చిత్ర పరిశ్రమల దృష్టినీ ఆకర్షిస్తోంది. తాజాగా 'క' సినిమా మలయాళ థియేట్రికల్ రైట్స్‌ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రొడక్షన్ కంపెనీ వేఫరర్ ఫిలింస్ సొంతం చేసుకుంది. మలయాళంటలో 'క' సినిమాను వరల్డ్ వైడ్‌గా ఈ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేయనుంది. 'క' సినిమా ఫస్ట్‌లుక్, టీజర్ చూసిన దుల్కర్ సల్మాన్ ఇంప్రెస్ అయి మలయాళ వెర్షన్ తమ వెఫరర్ ఫిలింస్ సంస్థలో విడుదల చేసేందుకు ముందు కొచ్చారు. స్ట్రాంగ్ కంటెంట్‌తో 'క' సినిమా ఈ క్రేజ్‌ను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు రైట్స్‌ను నిర్మాత వంశీ నందిపాటి తీసుకున్నారు. ఇదే క్రమంలో త్వరలోనే తమిళ, కన్నడతో పాటు ఇతర భాషల బిజినెస్ క్లోజ్ కానుంది. 'క' సినిమాలో నయన్‌సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్‌సారిక, తన్వీరామ్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: శ్రీవరప్రసాద్, డీవోపీస్: విశ్వాస్‌డానియేల్, సతీష్‌రెడ్డి మాసం, మ్యూజిక్ - సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రితికేష్‌గోరక్: లైన్‌ప్రొడ్యూసర్: కేఎల్‌మదన్, సీయీవో - రహస్యగోరక్(కేఏ ప్రొడక్షన్స్) కాస్ట్యూమ్స్: అనూష పుంజ్ల, మేకప్ కొవ్వాడ రామకృష్ణ, ఫైట్స్: రియల్ సతీష్, రామ్‌కృష్ణన్, ఉయ్యాల శంకర్ కొరియోగ్రఫీ: పొలాకి విజయ్, వీఎఫ్ఎక్స్ ప్రొడ్యూసర్: ఎంఎస్ కుమార్, వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: ఫణి రాజా కస్తూరి.



# అందరికి నచ్చే మూవీ 'ఉత్సవం'

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన తెలుగు డ్రామా 'ఉత్సవం'. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలకపాత్రలు పోషిస్తున్నారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్‌తో ఈ సినిమా ఇప్పటికే పాజిటివ్ బజ్ క్రియేట్ చేసింది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ సినిమా ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. సెప్టెంబర్ 13న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ రెజీనా కసాండ్రా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.
**'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**
డైరెక్టర్ అర్జున్ సాయి ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్‌గా అనిపించింది. ఈ కథలో సోల్‌వుంది. నాటకం రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. ఇది నాకు చాలా నచ్చింది. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**
ఇందులో నేను కార్పొరేట్ ఎంప్లాయ్‌గా కనిపిస్తాను. తనకి లవ్‌మీద పెద్ద ఇంప్రెషన్ వుండదు. చాలా ఇండిపెండెంట్. నా క్యారెక్టర్ ఇండిపెండేట్ విమెన్ రిలేట్ చేసుకునేలా వుంటుంది. కథలో చాలా కీలకంగా వుంటుంది. ఈ క్యారెక్టర్ చేయడం చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. **మీరు చిన్నప్పుడు స్టేజ్ ప్లేస్ చేసేవారా?** నాకు చిన్నప్పటి నుంచి స్టేజ్ ప్లేస్ ఇష్టం. స్కూల్, కాలేజ్ డేస్‌లో ప్లేస్ చేశాను.
**దిలీప్ ప్రకాష్ గురించి?** దిలీప్‌హార్ట్‌వర్కింగ్ యాక్టర్. చాలా పాజిటివ్ సోల్. ఎప్పుడూ పాజిటివ్ మైండ్ సెట్‌తో వుంటారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. తనతో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. తనకి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటాను. **మైత్రీ మూవీ మేకర్స్ సినిమాని రిలీజ్ చేయడం ఎలా అనిపిస్తుంది?**
ఇది చాలా మంచి సినిమా. డైరెక్టర్ అర్జున్ సాయి తొలి సినిమాగా ఇలాంటి గొప్ప కథని చెప్పాలని అనుకున్నారు. దీనికి మైత్రీ మూవీ మేకర్స్ లాంటి పెద్ద సంస్థ సపోర్ట్ చేయడం వారు తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయడం చాలా ఆనందంగా వుంది.



# సెప్టెంబర్ 14న 'లైఫ్ స్టోరీస్'

అక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో వస్తున్న సినిమా లైఫ్ స్టోరీస్. జీవితంలోని చిన్న, రోజువారీ క్షణాల్ని మనసుకు హత్తుకునే విధంగా చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా తీసిన ఒక సంకలన చిత్రం. సెప్టెంబర్14న విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేమ, స్థితిస్థాపకత, అనుబంధం యొక్క చిన్న న చిన్న విషయాలను ప్రతిబింబించే వివిధ వయసుల వ్యక్తుల నుండి విభిన్న కథలను తీసుకుని తీసిన సినిమా. సాంప్రదాయక కథనాలలా కాకుండా, లైఫ్ స్టోరీస్ సింప్లిసిటీగా ఉండే సాధారణ విషయాలలో అందాన్ని కనుగొంటుంది, సాధారణ సంఘటనలు మన జీవితాలపై ఎలా తీవ్ర ప్రభావం చూపగలవో చూపిస్తుంది. యూనిమేటర్ నుంచి లైవ్ -యాక్షన్ ఫిల్మ్ మేకింగ్‌లో తన నైపుణ్యాన్ని చూపిస్తూ ఉజ్వల్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం దృశ్యమాన కథనాన్ని భావోద్వేగ లోతుతో మిళితం చేసింది. జీవితంలోని నిశ్శబ్దమైన ఇంకా ముఖ్యమైన అంశాలపై దాని ప్రత్యేక దృష్టితో లైఫ్‌స్టోరీస్ అన్ని వయసుల ప్రేక్షకుల జీవితాలకు దగ్గరగా తీసిన చిత్రం. ప్రతి ప్రేక్షకుడు సినిమాతో కనెక్ట్ అవుతారు.
నటీనటులు: సత్యకేతినీడి, షాలిని కొండేపూడి, దేవియాని శర్మ, ఎం. వివాన్‌జైన్, లక్ష్మిసుంకర, రాజు గొల్లపల్లి, హ్యారీ - గోల్డెన్ రిట్రీవర్, ప్రదీప్‌రాపర్తి, గజల్‌శర్మ, శరత్ సునర్ల, స్వర్ణడెబోరా, రాహుల్ తదితరులు.
రచన, దర్శకత్వం అండ్ నిర్మాత: ఉజ్వల్ కశ్యప్, బ్యానర్: అక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్లానెట్ గ్రీన్ స్టూడియోస్, నిర్మాత: ఎమ్ఎమ్ విజయజ్యోతి, సంగీత దర్శకుడు: విన్ను, పాటలు: రామ్‌ప్రసాద్, సుపర్ణవాంటైర్, బెంట్ ఆఫ్ మైండ్, సింజిత్ యర్రమిల్లి, బిజిఎం: విన్నూ, డిఓపి: ప్రణవ్ ఆనంద, ఎడిటర్: వినయ్, డిజిటల్ మీడియా: డిజిటల్ దుకాణం, పిఆర్‌ఓ: మధు విఆర్.



# ఎన్నో అవార్డులను గెలుచుకున్న రజత్ రజనీకాంత్

రజత్ రజనీకాంత్ లీడ్ యాక్టర్, రైటర్, డైరెక్టర్, ఎడిటర్‌గా చేస్తూ ఎన్నో ఇంటర్నేషనల్ ఫిలిం అవార్డులు అందుకుని తనకుంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. అందులో తనకు గుర్తింపు తెచ్చి పెట్టిన సినిమా సర్వైవర్. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, జియో సినిమా అందుబాటులో వున్న ఈ సినిమాకి మంచి స్పందన లభించింది. కేన్స్ వరల్డ్ ఫిలిం ఫెస్టివల్ అవార్డ్స్‌లో బెస్ట్ ట్రైలర్, బెస్ట్ యాక్షన్ ఫిలింకి అవార్డ్ అందుకున్న సినిమా సర్వైవర్. రజత్ రజనీకాంత్ ఎంచుకున్న కథ, యాక్షన్ ఎపిసోడ్స్, ఆర్టిస్టులు పెర్మార్మెన్స్ అన్నీ బాగున్నాయి. అదే విధంగా పర్ఫామెన్స్‌కి మూడు ఇంటర్నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్స్ అందుకున్నారు. సినిమా మీద ఫ్యాషన్‌తో 2018 నుంచి మూడు సినిమాలు చేశారు. చేసిన ప్రతి సినిమాకి అవార్డు అందుకుంటున్నారు. కానీ సర్వైవర్ సినిమా ద్వారా ఎక్కువ గుర్తింపు పొందారు. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ రజత్ పర్ఫామెన్స్ గురించి మాట్లాడుతున్నారు. కచ్చితంగా ముందు ముందు ఇంకా మంచి సినిమాలు చేస్తారని ఆశిస్తున్నారు.



# హార్మోన్లు సుమతులంగా ఉండాలంటే.. !

హార్మోన్ల అసమతౌల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. అతిగా బరువు పెరగడం, నిద్ర పట్టకపోవడం, బద్ధకంగా అనిపించడం, రుతు సంబంధిత సమస్యలు.. మొదలైనవన్నీ హార్మోన్ల అసమతౌల్యతకు కారణాలు కావచ్చు. అయితే శరీరంలో వివిధ రకాల హార్మోన్లన్నీ సవ్యంగా విడుదలైనప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం. మరి ఇందుకోసం నిపుణులు సూచించే



కొన్ని సలహాలేంటో తెలుసుకుందాం..

**ఏడెనిమిది గంటల నిద్ర..** నిద్రలేమితో కూడా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. కాబట్టి రోజుకి కనీసం 7-8 గంటలు నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే హార్మోన్లు సమతుల్యంగా ఉంటే శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. అంతేకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలూ దరిచేరవు.

**వ్యాయామం చేయాలి..** హార్మోన్ల అసమతుల్యత ఏర్పడినప్పుడు వాకింగ్, స్విమ్మింగ్.. లాంటి వ్యాయామాలు చేయాలి. ఇలా చేయడం వల్ల కొద్ది కాలంలోనే ఈ సమస్యను దూరం చేయవచ్చు ఎలాంటి వ్యాయామాలు చేయాలన్న విషయంలో నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి.

**ఆహారంలో విషయంలో..** హార్మోన్లను సమతుల్యంగా ఉంచుకోవడానికి.. మన తీసుకునే ఆహారంలో కార్బొహూడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు తగినంత మేర ఉండేలా చూసుకోవాలి. రోజు రెండుమూడు రకాల కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు.. ఎందుకంటే వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని సమన్వయ పరుస్తుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి యాపిల్, జామ పండ్లను ఎక్కువగా తినాలి.



**కొబ్బరినూనెతో..** హార్మోన్లపై కొబ్బరి నూనె ప్రభావం చాలానే ఉంటుంది. శరీరంలో వివిధ హార్మోన్ల ఉత్పత్తి కావడానికి కొబ్బరి నూనె కూడా ఉపయోగపడుతుంది. అంతేకాదు.. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

**వెజిటబుల్ ఆయిల్స్...** మన శరీరంలో కొవ్వుల పాత్ర చాలానే ఉంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, వివిధ కనాలు తిరిగి నిర్మితమవడానికి కొవ్వులు ఎంతో ఉపయోడపతాయి. ఈ క్రమంలో వెజిటబుల్ ఆయిల్స్‌లో పాలీశ్చాచురేటెడ్ కొవ్వులు అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి వంటకాల్లో ఈ



నూనెల్ని వాడటం మంచిది.

**కాఫీ..** అలవాటైందనో లే ఇష్టమనో కొందరు పదే పదే కాఫీ తాగుతుంటారు. కానీ కాఫీ ఎక్కువగా తాగకూడదు. ప్రత్యేకించి గర్భవతిగా ఉన్నప్పుడుకాఫీ తాగితే కొన్ని సందర్భాల్లో అది ఆరోగ్యం పైన దుష్ప్రభ్రావం చూపించే ప్రమాదమూ లేకపోలేదు.

**టాక్సిన్స్‌కి దూరంగా..** ఇంట్లో వివిధ వస్తువులను శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలు, క్రిమి సంహారక మందులు, ప్లాస్టిక్ మొదలైన వాటిలో విష పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు ఇలాంటి వాటిని ఉపయోగించకపోవడమే ఉత్తమం. □

# సవాళ్ల కేసుల దర్యాప్తులో కీలకపాత్ర ..



సంపత్‌మీనా,



సీమా పహుజా..

ప్రాణాలు రక్షించాల్సిన వైద్యురాలు.. అత్యంత పాశవికంగా బలైంది. నలుగురినీ కాపాడే వారికే రక్షణ లేదని తోటివైద్యుల ఆగ్రహం ఓవైపు. అత్యంత కిరాతకంగా చంపేస్తే.. ఆత్మహత్యగా చిత్రీకరించాలను కోవడం చూసి సామాన్య జనాలు చూపుతున్న కోపం మరోవైపు. ఎక్కడ నిందితులను కాపాడతారోనన్న భయంతో న్యాయం చేయాలంటూ నిరసనలు కొనసాగిస్తున్నారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం దీన్ని సుమోటోగా తీసుకుని కేసును సిబిఐకి అప్పగించింది. అలా దర్యాప్తు బాధ్యతలిప్పుడు ఇద్దరు మహిళల చేతుల్లోకి వెళ్లాయి. వాళ్లే **సంపత్‌మీనా, సీమా పహుజా..** ఇంతకీ వీళ్ల ప్రత్యేకతేంటి? 2017,, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 17 ఏళ్ల బాలిక కిడ్నిప్‌కి గురైంది. బాధితురాలిపై స్థానిక ఎమ్మెల్యే సహా మరికొందరు అత్యాచారం చేశారు. అదేమన్న ఆమె తండ్రిపై తప్పుడు కేసులు మోపి ఆయన మరణానికి కారణమయ్యారు. వారి కుటుంబాన్నీ ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. అయినా బాధితురాలు న్యాయపోరాటం చేసింది. ఈ కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్లాక ప్రధానే నిందితుడికి యావజీవశిక్ష పడింది. ఇంకొకటి హాథ్రాస్ ఘటన. 19 ఏళ్ల దళిత అమ్మాయిని ఉన్నత వరానగనికి చెంఇన నలుగురు సామూహిక అత్యాచారం చేశారు. త్రీవ గాయాలపాలైన ఆ అమ్మాయి రెండు వారాల తరవాత చనిపోయింది. కనీసం అయినవాళ్లని ఆఖరి చూపు కూడా చూసుకోనియకుండా ఆ అమ్మాయిని దహనం చేశారు. ఇదీ అప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇలాంటి ఎన్నో కేసుల్లో నిందితులను జైలుకు పంపడంలో కీలక పాత్ర పోషించారు సిబిఐ ఆఫీసర్లు సంపత్ మీనా, సీమా పహుజా!

**మానవ అక్రమ రవాణాను అడ్డుకుని...** సంపత్ మీనా.. సిబిఐ అడిషనల్ డైరెక్టర్, ఝార్ఖండ్ కేడర్‌కి చెందిన 1994 బ్యాచ్ ఐసిఎస్ ఆఫీసర్. మహిళల ఇబ్బందులు, మానవ హక్కులపై కృషి చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. తండ్రి, భరనత ఇద్దరూ ఐపిఎస్ ఆఫీసర్లే. డిప్యూటేషన్ మీద 2017లో సిబిఐలోని వచ్చిన మీనా.. గత ఏడాది ఆగస్టులో సిబిఐ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఢిల్లీలో 'ద బ్యూరో ఆఫ్ పోలీస్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్'లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు పిల్లల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. తప్పిపోయిన పిల్లలను కనిపెట్టి, వారికి పునరావాసం కలినపంచే ఆపరేషన్ ముస్కాన్‌ను ముందుకు తీసుకెళ్లడమే కాదు. ఝార్ఖండ్‌లో 700 మంది పిల్లలు తిరిగి తల్లిదండ్రులను చేరుకేనేలా చూశారు. రాంచీలో ఎస్ఎస్‌పిగా చేసిన తొలి మహిళా ఐపిఎస్, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆమె చూపిన




ధైర్యసాహసాలకు పురస్కారాలూ దక్కాయి. ఉన్నావ్ కేసులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర పతి పురస్కారాన్నీ అందుకున్నారు.

**సాంకేతికతతో చెక్ చెప్పేస్తూ...** 2017 హిమాచాల్‌ప్రదేశ్ 'గుడియా' కేసు గురించి విన్నవారెవరికైనా 'సీమా పహుజా' గుర్తొస్తారు. పదోతరగతి అమ్మాయి స్కూలుకి వెళ్లే దారిలో కనిపించకుండా పోయి, రెండ్రోజుల తరవాత శవమై దొరికింది. ఏమాత్రం ఆధారాల్లేని ఈ కేసుని విజయ వంతంగా ఛేధించారు సీమ. దీనికోసం అడ్వాన్స్‌డ్ డిఎన్ఎ టెక్నాలజీని వాడారు. హాథ్రాస్ హత్యాచార కేసులోనూ సైంటిఫిక్ టెక్నాలజీతోనే విజయం సాధించారీమె. జీనియస్ ఆఫీసర్‌గా సీమకి పేరు. సిబిఐలో ఎఎస్‌పిగా ఉన్న ఈమె 1993లో డిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా చేరి ప్రమోషన్లు అందు కున్నారు. డిఎస్‌పి అయ్యాక మాన అక్రమ రవాణా, హత్యలు, మైనర్ బాలికలపై జరిగే నేరాలను అడ్డు కున్నారు. నిజానికి కుటుంబ బాధనయతల రీత్యా సీమ పదవీ వివరణ చేయానుకున్నారు. అప్పటి సిబిఐ డైరెక్టర్ నచ్చజెప్పడంతో ఆగిపోయారు. ఎన్నో కేసుల దర్యాప్తులో కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ బోలెడు. పనిలో కచ్చితత్వం, ఎలాంటి ఒత్తిళ్లకూ తల్గొగకపోవడం వీరితత్వం. అందుకే అత్యుత్తమ అధికారిణులుగా పేరొందిన వీళ్లిద్దరినీ రంగంలోకి దింపారు. 25 మంది ఉన్న బృందాన్ని నడిపిస్తూ మీనా పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటే.. క్షేత్రస్థాయిలో దర్యాప్తును సీమ పూర్తి చేయనున్నారు. □

# ఇలా చేస్తే బూజు పట్టవు !

వర్షాకాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింటో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్.. వంటివి బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి.



◆. బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలవరకు ప్యాకెట్లలో పిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక.. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ జూజు పడతాయి కదా! కాబట్టి స్నాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది.



◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నితానయవసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్‌ని రెండు ఒకచోట నిల్వ చేయకుండా విడివిడిగా భద్రపరచడం వల్ల రుచి కోల్పోకుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.


✦. తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

✦. గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి.కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచి.. అందులో కొన్ని బీర్యాని అకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి.

□

# ఫేషియల్ కిప్పింగ్‌తో యవ్వనంగా !

వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడు తుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేసియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. బాడీ కప్పింగ్‌ను పోలి ఉన్నా. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు.





మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్? సౌందర్య పోషణలో దీని పాత్రేంటి? తెలుసుకుందాం..

**బాడీ కప్పింగ్..** చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలామంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్' కూడా ఇలాంటిదే! కానీ దీని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. చర్మానికి రక్తప్రసరణను పెంచి పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. బాడీ కాప్పింగ్‌లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్నప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ. ఫేషియల్ కప్పింగ్‌లో ఈ సమస్య ఉండకపోవచ్చంటున్నారు.

✦ కప్పింగ్‌లో మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్‌లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్‌తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్తమృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.



✦ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి.

✦ ఇప్పుడుచేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. కొన్ని ఫేస్ ఆయిల్/ సీరమ్‌ని కూడా వాడచ్చు. దీనివల్ల కప్ మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు.


✦. గడ్డం వల్ల నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్న కప్‌ని అమర్చుకోవాలి. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడా కప్‌ని కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారీగా కప్‌ను అమర్చుకొని తొలగించుకోవాలి.

✦. బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్‌ని కూడా ఉపయోగించచ్చు. ఇలా అవసరమైన ముఖ భాగాల్లో కప్పింగ్ చేసుకోవాలి.

✦. ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్లు కప్పింగ్ పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడి పొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/సీరమ్ రాసుకోని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీని వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసిస్తాయి. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది. ✦. ఆపై మీ బ్యూటీ రొటీన్‌ని యథావిధిగా కొనసాగించచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాల్ని చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్‌ని ఇంట్లోనే స్వయంగా చేసుకోవచ్చు. లేదంటే నిపుణులు ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడు సత్ఫలితాలు పొందవచ్చుంటు న్నారు. □

# చికెన్ డోనట్స్

సాయంత్రం వేళ చికెన్ డోనట్స్ తింటే బాగుంటుంది కదూ! ఇవి పార్టీ స్టార్టర్స్ కూడా. ఈ డోనట్స్‌ను సులభంగా తయారు చేసే విధానం..



**కావలసినవి :** చికెన్ కీమా-పావుకిలో, వెల్లుల్లి తరగు-చెంచా, బంగాళదుంప-ఒకటి ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, చొప్పన, క్యారెట్లు-2, చిల్లీ ఫ్లేక్స్, జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్ పౌడర్-పావు చెంచా చొప్పున, కారం-అర చెంచా, ఉప్పు-తగినంత, మైదా పిండి, బ్రెడ్ పౌడర్-2 టేబుల్ స్పూన్లు చొప్పున, గుడ్డు-ఒకటి, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ముందుగా బంగాళదుపంలు ఉడికించాలి. కారెట్లను తురమాలి. చికెన్, వెల్లుల్లి, బ్రెడ్ పొడి, ఉల్లిపాయ మక్కలు, క్యారెట్ తురుము,కారం, చిల్లీ ఫ్లేక్స్, ఉప్పు జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్‌పొడి, కొత్తిమీరలను బ్లెండర్ జార్‌లోకి తీసుకుని మెత్తని పేస్టుగా చేసుకోండి. ఒక ప్లేట్‌లో నూనె రాసి.. చికెన్ పేస్ట్‌ను వడల ఆకృతిలో చేసి.. 3 గంటలు ఫ్రీజర్‌లో ఉంచండి. ఒక గిన్నెలో గిలకొట్టిన గుడ్డు, మరో గిన్నెలో మైదాపిండిని సిద్ధంగా ఉంచండి. కడాయిలో నూనె వేడి చేయండి. ఫ్రీజ్ చేసిన చికెన్ డోనట్స్‌ను ఒక్కొక్కటిగా ముందు గుడ్డు సొనలో, తరువాత మైదాపిండిలో ముంచి.. ఆపై నూనెలో వేయిండి. మీడియం మంట మీద బంగారు రంగులోకి మారాక తీస్తే.. రుచికరమైన చికెన్ డోనట్స్ రెడీ వడ్డించి ప్రశంసలు

# వారికి సమాధానం చెప్పాల్సిందే..

తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు న్నానంటూ అడుగుతారు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే అంటున్నారు నిపుణులు. పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు,



అంతరిక్షం, ఆహారం, ఆటలువంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకుకెళ్లి వారి పుట్టక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్ల దాటిని ఆడప్లిలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లాలరని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి. □

# ప్రకృతే గురువు

ఆధ్యాత్మికం

హిమాలయమంత ఉన్నతమైంది, గంగా జలంలా పవిత్రమైంది హిందూ ధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జనించినందువల్లే ఇంతటి శక్తి కలిగుతుంది.

అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా,ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తోడపుట్టినవాళ్లు కలహించుకో కూడదని పేర్కొంది అధర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణికోటీ ఐక్యమత్యంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంవన సూక్తం. సంవన అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం 'సర్వేజనాః సుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. పకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది.



తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాత కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్మాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి.

# సేవలో మహిళలు ముందు !



విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు సేవ చేయడానికి ముందుండేది ఆడవాళ్లే. సామాజిక కార్యకర్తలుగా, హెల్త్‌కేర్ వర్కర్లుగా పనిచేసే వాళ్లలో 70 శాతం మంది మహిళలూ, అమ్మాయిలేనట. అయితే, 50 శాతం మహిళలకు కృషికి తగ్గ గుర్తింపు, ఫలితం అందడం లేదట. ఏది ఏమైనా.. అమ్మ ప్రేమను కుటుంబానికే కాదు, సమాజానికి అందించడంలోనూ మనకు మనమే సాటి! □



# హైదరాబాద్ ఆతిథ్యంలో ప్రొ కబడ్డీ ఆరంభం

**అక్టోబరు 18 నుండి నవంబరు 9 వరకూ తొలి దశ**

**ఫస్ట్ మ్యాచ్ బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ ఢీ**

**లీగ్‌లోని 12 టీముల్లో తెలంగాణ, ఆంధ్ర ప్లేయర్లు నిల్**

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, సీజన్ 11కు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆరంభ దశ మ్యాచ్‌లకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 18వ తేదీ నుండి ఈ ప్రొ కబడ్డీ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరగనున్న తొలి పోరులో బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ జట్టు తలపడనుంది. అదే రోజు జరగనున్న రెండో మ్యాచ్‌లో యు ముంబాతో దబంగ్ ఢిల్లీ పోటీ పడుతుంది. ఈ విధంగా రోజుకు రెండు మ్యాచ్‌లు చొప్పున ప్రతీ రోజూ రాత్రి ఒక జట్టు 8 గంటలకు, మరో జట్టు 9 గంటలకు జరగనున్నాయి. ఇందుకుగాను మూడు వేదికల్లో ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని నిర్ణయించగా, అక్టోబరు 18వ తేదీ నుండి నవంబరు 9వ తేదీ వరకూ హైదరాబాద్‌తో తొలి దశ పోటీలు జరగనున్నాయి. ఆ తర్వాత నవంబరు 10వ తేదీ నుండి డిసెంబరు 1వ తేదీ వరకూ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. అనంతరం డిసెంబరు 3వ తేదీ నుండి 24వ తేదీ వరకు పుణేలో లీగ్ సాగనుంది. ఇక ప్లే ఆఫ్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను తర్వాత ప్రకటించనున్నారు. ఈ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్, బెంగళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ కేసీ, యు ముంబా, తమిళ్ తలైవాస్, పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్, బెంగాల్ వారియర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, గుజరాత్ జెయింట్స్, యూపీ యోదాస్, పట్నా పైరేట్స్ జట్లు పాల్గొంటున్నాయి. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన కబడ్డీ ప్లేయర్లకు ఇందులో నిరాశే ఎదురైంది. ఒక్క ఆటగాడిని కూడా వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. ఈ రెండు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగు టైటాన్స్ ఫ్రాంచైజీ కూడా ఇక్కడ నుండి ఒక్క ప్లేయర్‌ను తీసుకోకపోవడం గమనార్హం. చివరకు జమ్మూ కశ్మీర్ నుండి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపిక అవ్వగా, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ నుండి ఒక్కొక్కరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రొ కబడ్డీ టోర్నీలో హర్యానా రాష్ట్రానికి చెందిన ఆటగాళ్లదే పూర్తి ఆధిపత్యం నడుస్తోంది. ఆ రాష్ట్రం నుండి అత్యధికంగా 106 మంది ఆటగాళ్లు ఈ ప్రొ కబడ్డీ టోర్నీలో భాగమయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్ర నుండి 39 మంది, తమిళనాడు నుండి 22 మంది, ఉత్తరప్రదేశ్ నుండి 21 మంది కబడ్డీ ప్లేయర్లు ఈ ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనబోతున్నారు.

## రెండో రోజూ అఫ్ఘాన్, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో తొలిసారిగా టెస్టు మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైన అఫ్ఘనిస్తాన్ జట్టుకు వరుసగా అడ్డంకులు తప్పడం లేదు. రెండో రోజు మంగళవారం ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ మళ్లీ రద్దయింది. దీంతో ఇరు జట్ల ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో స్టేడియం నుండి నిష్క్రమించారు. భారత్‌లోని నోయిడా వేదికగా సోమవారం ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా అసలు టాస్ పడ లేదు. దీంతో రెండో రోజు మంగళవారం మరో అర్ధగంట అదనంగా మ్యాచ్‌కు కేటాయిస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. అయితే నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో సరైన వసతి లేని కారణంగా ఈ రోజు కూడా ఒక్క బంతి కూడా పడకుండా మ్యాచ్ రద్దయింది. కాగా స్వదేశంలో మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేని కారణంగా అఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తటస్థ వేదికను ఎంచుకుంటోంది. ఈ క్రమంలో తొలిసారిగా కివీస్‌తో టెస్టు ఆడేందుకు భారత్‌లోని గ్రేటర్ నోయిడా మైదానాన్ని ఎంచుకుంది. ఇందుకు సంబంధించిన భారత్ క్రికెట్ నియంత్రణ మండలి నుండి కూడా ఆమోదం రావడంతో ఇరు జట్లు నాలుగు రోజుల క్రితమే నోయిడా చేరుకున్నాయి. అయినా వర్షంతో పాటు, స్టేడియంలో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో ఎండ కాస్తేనే తప్ప గ్రౌండ్ ఆరే పరిస్థితి లేదు. దీంతో రెండు రోజులుగా నోయిడాలో వర్షం లేకపోయినా, వాతావరణం మాత్రం పొడిగా లేదు. అయినప్పటికీ సూపర్ ఫ్యాన్లతో ఆరబెట్టేందుకు సిబ్బంది ప్రయత్నించినా గ్రౌండ్ చక్కబడ లేదు. ఫలితంగా రెండో రోజు కూడా ఆట రద్దు చేయాల్సి వచ్చింది.

## ఆసీస్‌తో నేటి తొలి టి20కై ఇంగ్లండ్ జట్టు రెడీ

**ఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో ఇంగ్లండ్ తలపడనుంది. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగుతున్న తొలి మ్యాచ్ కోసం తుది జట్టును మంగళవారం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ మ్యాచ్‌లో ముగ్గురు ఇంగ్లండ్ ఆటగాళ్లు జేకబ్ బేథెల్, ఓవర్టన్, జోర్డన్ కాక్స్ టీ20లో అరంగేట్రం చేయనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ జోస్ బట్లర్ గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం కావడంతో ఫిలస సాల్ట్ ఇంగ్లండ్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. సౌతాంప్టన్ వేదికగా బుధవారం ఈ మ్యాచ్ జరగనుంది. భారత్ కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక ఆసిస్‌తో తొలి టీ20 కోసం ఇంగ్లండ్ జట్టులో ఫిల్ సాల్ట్ (కెప్టెన్), విల్ జాక్స్, జోర్డన్ కాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్, జేకబ్ బెథెల్, సామ్ కర్రన్, జేమీ ఓవర్టన్, జోఫ్రా అర్చర్, అదిల్ రషీద్, సాకిబ్ మహమూద్, రీస్ టాప్లే ఉన్నారు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు వెళ్లేదెవరు?

### టీమిండియా బరిలో 7 టి20, 10 టెస్ట్

**ఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఏ టీమ్‌లు చేరుకుంటాయనేది ఆసక్తికరంగా మారింది. అగస్టు 7న శ్రీలంకతో చివరి మ్యాచ్ ఆడిన భారత్ జట్టు ఇప్పుడు మళ్లీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైంది. వచ్చే ఆరు నెలల్లో టీమిండియా 7 టీ20లు ఆడనుంది. కానీ మధ్యలో 10 టెస్టు మ్యాచ్‌లు కూడా ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ కావడంతో ఈ మ్యాచ్‌లే టీమిండియాకు నిర్ణయాత్మకం కానున్నాయి. ఈ మ ఊడు సిరీస్‌ల ద్వారా టీమిండయా వరల్డ్ టెస్ట్ ఛాంపియణ్‌షిప్ ఫైనల్ ఫైట్ కూడా ఖరారు కానుంది. బంగ్లాదేశ్‌లో 2 మ్యాచ్‌లు, న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌లు క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడటం ఖాయం. దీని ప్రకారం ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో ప్రారంభం



కానున్న సిరీస్ ద్వారా భారత్ జట్టు తిరిగి టెస్టు క్రికెట్‌లోకి రానుంది. ముఖ్యంగా ఈ నెల 19 నుండి జనవరి 7 వరకూ 3 టెస్టుల సిరీస్‌లు ఆడనుంది. ఈ టెస్టు సిరీస్‌లో భారత్ జట్టు మొత్తం 10 మ్యాచ్‌లు ఆడనుంది. ఇక్కడ బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్టు టీమిండియాకు ప్రత్యర్థులుగా కనిపించడం విశేషం. ఈ సిరీస్‌లు భారత్‌కు చాలా కీలకం. ఈ మూడు సిరీస్‌ల ద్వారా టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరే అవకాశం తప్పనిసరి. బాంగ్లాదేశ్‌తో 2 మ్యాచ్‌లు, న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌లు క్లీన్ స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడటం ఖరారవుతుంది. ఇక బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో జరిగే సిరీస్‌లో టీమిండియా కొన్ని మ్యాచ్‌లు ఓడిపోతే ఆస్ట్రేలియాతో జరిగే 5 మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్ నిర్ణయాత్మకమవుతుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పర్యటకు ముందే బంగ్లాదేశ్, కివీస్‌లతో జరిగే సిరీస్‌లను చేజిక్కించుకుని తద్వారా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది.



## జీరో స్కోరుకే ఆరుగురు ఔట్

### మంగోలియాపై 13 బంతుల్లో మలేసియా గెలుపు

**ఢిల్లీ:** కొద్ది రోజుల క్రింత కేవలం 17 పరుగులకే ఆలౌట్ అయి టీ20 క్రికెట్‌లో రెండో అత్యల్ప స్కోరుకు ఇన్నింగ్స్ ముగించినమంగోలియా జట్టు, ఇప్పుడు మరో ఘోర పరాజయాన్ని చవి చూసింది. మలేషియాతో జరిగిన మ్యాచ్‌తో మంగోలియా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యంత చెత్త జట్టుగా గుర్తింపు తెచ్చుకుంది. జట్టులోని ఆరుగురు బ్యాట్స్‌మెన్లు ఒక్క పరుగు కూడా చేయకుండా జీరో స్కోరుతో ఔట్ కాగా, ఒక్కరే 8 పరుగులు చేయడం మినహా, మిగిలిన వారు 4 పరుగుల కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోవడం, ఒక బ్యాట్స్‌మెన్ మాత్రమే ఏకైక బౌండరీ కొట్టడం ఈ మ్యాచ్‌కు హైలెట్స్‌గా నిలిచింది. మలేషియాలోని యూకేఎం ఓవల్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్ మ్యాచ్‌లో మంగో లియన్ జట్టు మరోసారి పేలవ ప్రదర్శన చేసి 31 పరుగులకే ఆలౌట్ అయింది. అయితే ఈ లక్ష్యాన్ని ఛేదించిన మలేషియా జట్టు కేవలం 13 బంతుల్లోనే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మంగోలియా అతికష్టం మీద 16.1 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ జట్టులోని ఆరుగురు బ్యాట్స్‌మెన్లు అసలు ఖాతా తెరవ లేక సున్నాకే పెవిలియన్ చేరారు. ఓపెనర్ మోహన్ వివేకానందన్ 26బంతుల్లో 8పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలివడం విశేషం. అతనుతప్ప మరే ఇతర బ్యాట్స్‌మెన్లు 4 పరుగుల కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోయారు. ఇక ఈ మ్యాచ్‌లో ఒకే ఒక్క మంగోలియన్ బ్యాట్స్‌మన్ మాత్రమే ఏకైక బౌండరీని కొట్టాడు. ఎంఖ్‌బాత్ బత్‌ఖుగ్ 5 బంతుల్లో ఒక బౌండరీతో 4 పరుగులు చేశాడు. మలేషియా తరపున విరణ్ దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 4 ఓవర్లలో కేవలం 5 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. వీరితో పాటు రిజ్వాన్ హైదర్, పవన్‌దీప్ సింగ్, విజయ్ ఉన్ని, మహ్మద్ అమీర్, సయ్యద్ అజీజ్ ఒక్కో వికెట్ తీశారు. ఇక మంగోలియా ఇచ్చిన 31 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన మలేషయా కెప్టెన్ సయ్యద్ అజీజ్ అత్యుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 11 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 281.82 స్ట్రైక్ రేట్ వద్ద అజేయంగా 31 పరుగులు చేశాడు. కాకపోతే జుబైద్ 3 పరుగుల సహకారం అందించాడు. ఈ ఓటమితో మంగోలియా టీ20 ప్రపంచకప్ అర్హత కల కూడా గల్లంతైంది. కాగా మంగోలియా ఇప్పటికే కువైట్, హాంకాంగ్, మయన్మార్, సింగపూర్, మాల్దీవుల చేతిలో ఘోర పరాజయం పాలైంది.

# ఆ కంపెనీతో రూ.కోట్లు సంపాదించిన సెబి చీఫ్

**కాంగ్రెస్ మరో ఆరోపణ**

**ముంబై, సెప్టెంబరు 10:** హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత నుంచి రెగ్యులేటరీ సంస్థ సెబి చీఫ్ మాధవి పురీ బుచ్‌ను మరిన్ని వివాదాలు చుట్టుముడుతున్నాయి. తాజాగా ఆమెపై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. సెబి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ ఆమె ఉద్దేశపూర్వకంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఆరోపించింది. తన సొంత కంపెనీ నుంచి రూ.కోట్లు గడించారని పేర్కొంది. సెబీలో చేరిన తర్వాత తన సొంత అడ్వైజరీ కంపెనీ అగోరా ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు మాధవి చెప్పారు. కానీ ఆ సంస్థ సర్వీసులు కొనసాగడమే కాకుండా, 2016-2024 మధ్యరూ.2.95 కోట్ల మేర ఆదాయం గడించింది. ఈ కంపెనీకి మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, పిడిలైట్, ఐసిఐసిఐ, విసు లీజింగ్ అండ్ ఫైనాన్స్, సెర్‌కార్ప్ వంటివి క్లయింట్‌లుగా ఉన్నాయి. ఒక్క మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ నుంచే ఆ కంపెనీకి రూ.2.59 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది సెబి నిబంధనలను ఉల్లంఘించడమే అని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ నుంచి మాధవి భర్త దావల్ రూ.4.78 కోట్ల మేర ఆదాయం పొందారని కాంగ్రెస్ తెలిపింది. మాధవి సెబి బోర్డులో పూర్తిస్థాయి సభ్యురాలుగా ఉన్న సమయంలోనే ఆమె భర్త ఈ ఆదాయాన్ని అందుకున్నారు అని ఆరోపించింది. కాగా ఇటీవల కూడా ఆమెపై కాంగ్రెస్ ఆరోపణలు చేసిన విషయం విదితమే. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న



ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించింది. మాధవి 2017లో సెబీలో చేరారు. 2022లో ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే 2019 నుంచి ఈ కంపెనీని తన భర్తే నిర్వహిస్తున్నారని మాధవి గతంలో తెలిపారు. అగోరాలోని తన వాటాలన్నింటిని 2022లో తన భర్తకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ అందులో ఆమెకు వాటాలున్నట్లు కొన్నికథనాలు చెబుతున్నాయి.

## 'ఇవి' సబ్సిడీపై కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఎలక్ట్రిక్ వాహనాలకు అందించే సబ్సిడీలకు తాను వ్యతిరేకం కాదని కేంద్ర రోడు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రానున్న రెండేళ్లలో ఈవీ ధర పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఉంటుందన్నారు. భారత ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ 64వ వార్షిక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో మంత్రి ఈవీలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఈవీలకు ప్రభుత్వం అందించే రాయితీ అవసరం లేదని తెలిపినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. అవి కాస్తా వైరల్‌గా మారడంతో మంత్రి దీనిపై తాజాగా స్పష్టతనిచ్చారు. 'ఈవీలకు సంబంధించి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలకు నేను వ్యతిరేకం కాదు. దీనికి భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా నన్ను బాధ్యత వహించాలని, ఈవీలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరితే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఈవీలు ప్రారంభమైనప్పుడు ఒక కిలోవాట్ అవర్ సామర్థ్యం కలిగిన లిథియం అయాన్ బ్యాటరీ ధర 150 డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం దాని ధర 108-110 డాలర్లుగా ఉంది. ఇది రానున్న



రోజుల్లో రూ.8,300కు తగ్గుతుందని విశ్వసిస్తున్నాను. ఉత్పత్తి ఖర్చులు తగ్గినందున సబ్సిడీ లేకుండా కూడా కంపెనీలు వాటి ఖర్చులను నిర్వహించవచ్చని అంచనా వేశాను అని తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఈవీ ధర పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఉంటుంది. కంపెనీల నిర్వహణ ఖర్చులు తగ్గుతున్నాయి. భవిష్యత్తులో సబ్సిడీల అవసరం ఉండకపోవచ్చు. ఒకవేళ ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారీ పరిశ్రమల శాఖ ఈ విభాగానికి మరింత రాయితీలు అవసరమని భావిస్తే, నేను దాన్ని వ్యతిరేకించను అని స్పష్టం చేశారు.

## మారుతి నుంచి కొత్త 'ఇవి' కారు


**ముంబై, సెప్టెంబర్ 10:** ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతి సుజుకి త్వరలో 500 కి.మీ. పరిధితో కొత్త ఇవి కారును విడుదలచేయడానికి సిద్ధంగా ఉందని సంస్థ ఎంఇ, సిఇఒ హిసాషి టేకుచి సెప్టెంబరు 10న తెలిపారు. ఇండస్ట్రీ బాడీ సియామ్ 64వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 60 కిలోవాట్-అవర్ బ్యాటరీతో నడిచే కొత్త ఈవీని లాంచ్ చేయబోతున్నాం. ఎగుమతులను పెంచడానికి మరిన్ని ఉత్పత్తులను తీసుకొస్తున్నాం. మా ఉత్పత్తులు, సేవలు, పరిష్కారాలు కస్టమర్ విశ్వాసాన్ని పెంచే విధంగా ఉంటాయని అన్నారు. ఈవీ వాహనాలపై పెద్ద ఎత్తున దృష్టి పెట్టాం. వీటిని యూరప్, జపాన్ మార్కెట్లకు ఎగుమతి చేస్తామని ఆయన అన్నారు. దేశీయ మార్కెట్లో కర్బన



ఉద్గారాలను తగ్గించడానికి తమ కార్లలో అన్ని రకాల సాంకేతికతలను వినియోగించుకోవాలని చూస్తున్నాం. ఈవీలు, హైబ్రిడ్ కార్లు కాకుండా, జీవ ఇంధనాలు, హైడ్రోజన్ వంటి మోడళ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు కలిగి ఉన్నామని సిఇఒ తెలిపారు. అలాగే ఎగుమతులను 2023 నాటికి పెంచుకోవాలని యోచిస్తున్నట్లు టేకుచి చెప్పారు. ప్రపంచంలో చాలా దేశాలు జీవ ఇంధనాల శక్తిని ఉపయోగిస్తున్నప్పటికీ, భారత్ వేగంగా జీవ ఇంధనాలలో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా మారగలదని, మిగతా దేశాలు భారత్ నుంచి నేర్చుకోవం ప్రారంభించగలవని ఆయన అన్నారు. ప్రత్యేకత దృష్ట్యా అభివృద్ధిచెందిన దేశంగా ఎదగగలదని చెప్పారు.

## భారత్‌లో ట్యాబ్లెట్ పిసిల జోరు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ట్యాబ్లెట్ పిసిల అమ్మకాలు భారత్‌లో జోరుగా సాగుతున్నాయి. 2024 ఏప్రిల్-జూన్‌లో దేశవ్యాప్తంగా 18.4 లక్షల యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. గతేడాది 2023 ఏప్రిల్-జూన్‌తో పోలిస్తే ఈ యేడాది జూన్ త్రైమాసికంలో అమ్మకాలు రెండింతలకుపైగా పెరిగి 129 శాతం వృద్ధి నమోదు చేయడం విశేషం. మార్కెట్ రీసెర్చ్ కంపెనీ ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ ప్రకారం రెండవ త్రైమాసికంలో ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం పెద్ద ఎత్తున ట్యాబ్లెట్ పిసిలను కొనుగోలు చేయడం, అలాగే గతేడాది ఏప్రిల్-జూన్‌లో అమ్మకాలు తక్కువగా ఉండడం 2024 జూన్ త్రైమాసికంలో అధిక వృద్ధి రేటుకు కారణం అయింది. 2023 ఏప్రిల్-జూన్‌లో 8లక్షల ట్యాబ్లెట్ పిసిలు అమ్ముడయ్యాయి. ట్యాబ్లెట్ పిసిల విపణిలో జూన్‌త్రైమాసికంలో 48.7 శాతం వాటాతో శామ్‌సంగ్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కమర్షియల్ సెగ్మెంట్‌లో 54.1, కంజ్యూమర్ విభాగంలో 38శాతం వాటాను శాంసంగ్ సాధించింది. ఈ కంపెనీ విక్రయాలు ఏకంగా మూడింతలై 9,01,000 యూనిట్లకు చేరుకున్నాయి. ఏసర్ 23.6 శాతం,



ఆపిల్ 9.5, లెనోవో 6.9, షావోమి 4.7శాతం వాటాతో ఆ తర్వాతి స్థానాల్లో పోటీపడుతున్నాయి. ఏసర్ అమ్మకాలు 27 వేల నుంచి 4,37,000 యూనిట్లకు పెరిగాయి. ఆపిల్ 12.3 శాతం వృద్ధితో 1,76,000 యూనిట్ల సేల్స్ సాధించింది. లెనోవో విక్రయాలు 2.8శాతం క్షీణించగా, షావోమి 85.8 శాతం దూసుకెళ్లింది. స్లేట్ ట్యాబ్లెట్ విభాగం గతేడాదితో పోలిస్తే 178.1శాతం పెరిగింది. డిటాచేబుల్ ట్యాబ్లెట్స్ సెగ్మెంట్ 23.6శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది.

# వాణిజ్యం

## ఆపిల్ ఫోన్ల అమ్మకాలను పెంచనున్న ఐఫోన్ 16

**వాషింగ్టన్, సెప్టెంబర్ 10:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ తాజాగా ఐఫోన్ 16 సిరీస్‌ను విడుదల చేసిన విషయం విదితమే. ఈ మోడల్ భారత్‌లో ఆపిల్ ఫోన్ల అమ్మకాలకు భారీ ఊతం కల్పిస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. 2024 చివరి నాటికి సుమారు 1.3 కోట్ల ఐఫోన్‌లను విక్రయించడానికి కపంఎనీకి వీలు కల్పిస్తుందని, దీంతో ఆపిల్ వాల్యూమ్‌పరంగా 8శాతం మార్కెట్ వాటాను పొందగలదని విశ్లేషకులు అంచనా వేశారు. ముఖ్యంగా రాబోయే పండుగ సీజన్‌కు ముందు ఫోన్ లాంచ్ కావడం వల్ల ప్రీమియం స్మార్ట్‌ఫోన్ సెగ్మెంట్‌లో అమ్మకాలపరంగా ఐఫోన్ 16తో పాటు ఇతర ఆపిల్ ఉత్పత్తులు కూడా రికార్డు స్థాయిలో విక్రయాలను నమోదు చేస్తాయని అంచనా. ఇండస్ట్రీ ఇంటెలిజెన్స్ గ్రూప్ సైబర్ మీడియా రీసెర్చ్ హెడ్ ప్రభు రామ్ మాట్లాడుతూ, ఈ కొత్త మోడల్ భారత్‌లో ఆపిల్ వృద్ధి వేగాన్ని మరింత వేగవంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఎక్కువ మంది కొనుగోలుదారులు పాత మోడల్‌ను విడిచి పెట్టి తాజా ఐఫోన్ మోడల్‌లకు ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. భారతదేశంలో లాంచ్ చేసిన త్రైమాసికం కాలంలో ఐఫోన్ 15తో పోలిస్తే ఐఫోన్ 16 సిరీస్ సంవత్సరానికి 30శాతం పెరుగుతుందని విశ్లేషణ పేర్కొంది. కంపెనీ 2024లో దాదాపు 12.5-13మిలియన్ల ఐఫోన్లను రవాణా చేస్తుందని అంచనా వేస్తున్నాము. అవి భారత్‌లో వాల్యూమ్‌పరంగా దాదాపు 8 శాతం కంటే ఎక్కువ మార్కెట్ వాటాను చేరుకోవడానికి సిద్ధంగాఉన్నాయని విశ్లేషకుల వెల్లడి. రాబోయే నెలల్లో పండుగల కోసం ఐఫోన్ 14,





15, మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్‌లు వంటి ఉత్పత్తులపై ధర తగ్గుదలతోపాటు, పలుఆఫర్లు కూడా లభించనుండగా వినియోగదారుల నుంచి వీటి కొనుగోళ్లకు డిమాండ్ పెరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని కూడా తెలిపింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల నేపథ్యంలో దేశీయ సూచీలు రాణించాయి. అమెరికా మార్కెట్లు కోలుకోవడంతో ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ట్రేడయ్యాయి. దీనికి విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు తోడవ్వడంతో మన సూచీలు రాణించాయి. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కు ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,768.72 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నా, తర్వాత లాభాల్లోనే కొనసాగిందిద. ఇంట్రాడేలో 82,196.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ, చివరికి 361.75 పాయింట్ల లాభంతో 81,921.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 104.70 పాయింట్లు పెరిగి 25,041.10 వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.